RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 18.03.2025 | సంపుటి : 11 సంచిక : 246 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

బీసీ రిజర్వేషన్ బిల్లుకు శాసనసభ ఆమోదం

- 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు కేంద్రంపై ఒత్తిడి తెద్దాం
- అందరం కలిసికట్టుగా ప్రధాని మోదీ వద్దకు వెళ్దాం

అసెంబ్లీలో బీసీ, ఎస్సీ రిజర్వేషన్లపై చర్చ సందర్భంగా అన్ని పార్టీలకు పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



బీసీ, ఎస్సీ రిజర్వేషన్లపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తీసుకొచ్చిన బిల్లుకు ఆమోదం లభించింది. అంతకుముందు తెలంగాణ శాసనసభలో కీలక బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు దేవాదాయ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చింది.ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ రిజర్వేషన్ల బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. దేవాదాయ చట్టసవరణ

మిగతా 2లో..

అఖిలపక్షంతో కలిసి వస్తా

కలిసేందుకు అనుమతివ్వండి

ప్రధాని మోదీకి ముఖ్యమంతి రేవంత్ రెడ్డి లేఖ 2లో

మోదీ వ్యాఖ్యలు స్వాగతిస్తున్నాం

పరస్పర సహకారం ఇరుదేశాల విజయానికి దోహదపడుతుంది:చైనా

బీజింగ్(జనంసాక్షి): భారత్-చైనాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని కోరుకుంటున్నట్లు ప్రధాని మోదీ చెప్పడంపై అగ్రరాజ్యం చైనా స్పందించింది. మోదీ సానుకూల వ్యాఖ్యలు అభినందనీయమని, పరస్పర సహకారం ఇరుదేశాల విజయానికి దోహదపడుతుందని పేర్కొంది.

మిగతా 9లో..

గ్రీన్‌కార్డ్ హోల్డర్లకు వేధింపులు

ఎయిర్‌పోర్టులో నిర్బంధిస్తున్న యూఎస్ అధికారులు

వాషింగ్టన్(జనంసాక్షి): డోనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పగ్గాలు చేపట్టాక అమెరికాలో ఉన్న వలసదారుల కు చుక్కలు చూపిస్తున్నారు.అమెరికా ఫస్ట్ అన్న నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. ఆ దిశగా వేగంగా అడుగులేస్తున్నారు. అక్రమ వలసదారులను యుద్ధప్రాతిపదికన

మిగతా 2లో..

తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు

బిల్లును ఆమోదించిన తెలంగాణ శాసనసభ

చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు పొట్టి శ్రీరాములు పేరు

కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ సూచన

హైదరాబాద్(జనంసాక్షి): తెలుగువర్సిటీ పేరు ఇక సురవరం ప్రతాపరెడ్డి వర్సిటీగా మారనుంది. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ అనంతరం బిల్లును సభ ఆమోదించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ

మిగతా 2లో..

రాజీవ్ యువవికాసానికి సర్కారు శ్రీకారం

పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగులకు సబ్సిడీ రుణాలు

లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేవంత్

హైదరాబాద్(జనంసాక్షి): 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు పార్టీ నేతలతో కలిసి ఈ పథకాన్ని సీఎం ప్రారంభించారు.సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని సీఎం అన్నారు.

మిగతా 2లో..

ఒకేసారి 5లక్షల మందికి 'రాజీవ్ యువ వికాసం' వర్తింపు

స్వయం ఉపాధిపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

వార్త 2లో

తెలంగాణలో పాలన అదుపుతప్పింది

మాపై నిందలు మోపినప్పుడు మేం కూడా ఎన్నో బాధలు పడ్డాం : కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): గతంలో రేవంత్‌రెడ్డి తన పట్ల చేసిన వ్యాఖ్యలపై మా కుటుంబాలు ఎంతగానో బాధపడ్డాయని, మాకు కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని మరిచి ఎన్నోసార్లు ఇష్టారీతిన విషయాన్ని మాజీమంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైందని ఘాటువ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా పలు కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి అప్రూవర్‌గా మారి.. తన పాలన అట్టర్ ఫ్లాప్ అని తానే చెప్పారన్నారు. 71 వేల కోట్లు రెవెన్యూ తీసుకురాలేమని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. 2014లో రేవంత్ లాంటి మూర్ఖుడు సీఎం అయి ఉంటే.. తెలంగాణ వెనక్కి

మిగతా 2లో..

డీలిమిటేషన్‌పై అఖిలపక్షం

బీఆర్ఎస్,బీజేపీ డుమ్మా

- హాజరైన కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఎంఐఎం పార్టీల ప్రతినిధులు
- ఈ అంశంపై సమావేశాలు ఇంకా కొనసాగుతాయి : జానారెడ్డి
- తమిళనాడు భేటీలో రాష్ట్ర ప్రతినిధుల బృందం పాల్గొంటుందని వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి): డీలిమిటేషన్‌పై తెలంగాణ ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. అసెంబ్లీ కమిటీ హాలులో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పలు పార్టీలకు చెందిన నేతలు హాజరయ్యారు.కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఎంఐఎం ప్రతినిధులు హాజరుకాగా.. భాజపా, భారాస ప్రతినిధులు హాజరుకాలేదు.కాగా సమావేశం అనంతరం కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి

మిగతా 2లో..

దేశీయ మీడియా అంటే మోదీకి భయం

అందుకే విదేశీ పాడ్‌కాస్ట్‌లో పాల్గొంటున్నారు • కాంగ్రెస్ విమర్శలు

న్యూఢిల్లీ(జనంసాక్షి): అమెరికాకు చెందిన కృత్రిమ మేధ (ఏఐ) పరిశోధకుడు లెక్స్ ఫ్రిడ్‌మాన్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోదీ పాల్గొన్న సంగతి తెలిసిందే. ఇందులో ప్రజాస్వామ్యం నుంచి పాకిస్థాన్‌తో వైరం వరకు పలు అంశాలపై ప్రధాని ప్రస్తావించారు. అయితే, ఈ ఎపిసోడ్‌పై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. విదేశీ పాడ్‌కాస్ట్‌లో ప్రధాని సౌకర్యంగా కూర్చొని ఉండి ఉంటారని వ్యాఖ్యానించింది. "దేశంలో మీడియాను ఎదుర్కోవడానికి భయపడే ఆయన (మోదీని ఉద్దేశిస్తూ) రైట్ వింగ్ పర్యావరణ వ్యవస్థ

మిగతా 2లో..

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్..

పలువురు సెలబ్రిటీలపై కేసులు నమోదు

హైదరాబాద్(జనంసాక్షి): బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా ఆ యాప్?లను ప్రమోట్ చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్లతో పాటు పలువురు టీవీ నటులపై కేసులు నమోదయ్యాయి. ఇమ్రాన్‌ఖాన్, హర్షసాయి, టేస్టీ తేజ, కిరణ్ గౌడ్, విష్ణుప్రియ, శ్యామల, రీతూ చౌదరి, సుప్రీత, అజయ్, సన్నీ యాదవ్, సుధీర్, సందీప్‌లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిపై బీఎన్ఎస్-318(4)

మిగతా 2లో..

ప్రజల బాధలు పట్టని కేంద్రం

ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దేశంలో పెట్రో ధరలను తగ్గించడం లేదు

మండిపడ్డ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే

న్యూఢిల్లీ(జనంసాక్షి): కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై మరోసారి విరుచుకుపడ్డారు. ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ.. దాని ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముడి చమురు ధరలు 42 నెలల కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయని పలు మీడియా సంస్థలు వెల్లడించిన నివేదికలను ఉటంకించారు. భాజపా ప్రభుత్వం ఇంకెన్నాళ్లు ప్రజల నుంచి వసూళ్లకు పాల్పడుతూ, వారిని దోచుకుంటుందని ప్రశ్నించారు."ముడి చమురు ధరలు నిరంతరం తగ్గుతూనే ఉన్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గట్లేదు. మే 2014 నుంచి సుమారు 34 శాతం తగ్గాయి. పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం రూ.36 లక్షల కోట్ల పన్ను వసూలు చేసింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఇంకా ఈ దోపిడీ ఎంతకాలం కొనసాగుతుంది" అని ఖర్గే సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం త్వరలో అమల్లోకి తేనున్న లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై మాట్లాడుతూ.. కేంద్రం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తోందని అన్నారు. దేశ వనరులు,

మిగతా 2లో..

అమెరికాలో రోడ్డు ప్రమాదంలో

ముగ్గురు తెలంగాణ వాసుల దుర్మరణం

న్యూయార్క్,మార్చి17(జనంసాక్షి): అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అమెరికాలోని ఫ్లోరిడాలో సోమవారం జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు తెలంగాణ వాసులు అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతులు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని టేకులపల్లి వాసులుగా తెలుస్తోంది. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. మృతులు ప్రగతి రెడ్డి (35) ఆమె కుమారుడు హార్వీన్ (6), అత్త సునీత (56) అని సమాచారం.

మిగతా 2లో..

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపులో కీలకపరిణామం

పుతిన్‌తో నేరుగా చర్చలకు సిద్ధమైన ట్రంప్ • ధ్రువీకరించిన క్రెమ్లిన్

న్యూయార్క్(జనంసాక్షి): రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు కోసం అగ్రరాజ్యం పలు ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధినేత పుతిన్‌తో చర్చలు జరపడానికి సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని తాజాగా ఆ దేశ అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ధ్రువీకరించింది. ఇరుదేశాల అధ్యక్షులు మంగళవారం ఫోన్‌లో చర్చలు జరపనున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. అయితే వారు ఏ అంశంపై మాట్లాడుకోనున్నారనే విషయాన్ని మాత్రం తెలుపలేదు.మంగళవారం తాను పుతిన్‌తో చర్చలు జరపనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఇందులో తాము భూమి, పవర్ ప్లాంట్ల గురించి కూడా చర్చించుకోనున్నట్లు తెలిపారు. కొన్ని ఆస్తులను రష్యా-ఉక్రెయిన్ మధ్య విడదీయడంపై ఇప్పటికే ఆయనతో మాట్లాడానని అన్నారు. ఈ వారంలోనే అమెరికా-రష్యా నేతలు చర్చలు జరుపుతారని శ్వేతసౌధం ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ ప్రకటన తర్వాత ఈ పరిణామాలు చోటు చేసుకొన్నాయి.

మిగతా 2లో..

రణరంగంగా ఎర్ర సముద్రం

తారాస్థాయికి చేరిన అమెరికా, హూతీ ఘర్షణలు..!

న్యూయార్క్(జనంసాక్షి): దాదాపు ఏడాదిన్నరగా హూతీ రెబల్స్ వద్ద బందీగా ఉన్న ఇజ్రాయెల్ నౌక ది గెలాక్సీ లీడర్‌పై అమెరికా విరుచుకుపడింది. ఈ నౌకలోని కమాండ్ పోస్టు అమెరికా దాడిలో ధ్వంసమైందని సబా న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. అమెరికా నిర్వహించిన

మిగతా 2లో..

ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేదిలేదు

ఏ ప్రాంతంలో దాడి జరిగినా మా వైఖరి ఒక్కటే:ప్రధాని మోదీ

క్రైస్ట్‌చర్చ్(జనంసాక్షి): ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని ప్రధాని నరేంద్రమోదీ తేల్చిచెప్పారు. 2019లో క్రైస్ట్‌చర్చ్ నగరంపై జరిగిన దాడి అయినా.. 2008లో ముంబయిపై దాడి అయినా తమవైఖరి ఒకటే అని స్పష్టంచేశారు. ఉగ్రవాదులు, వేర్పాటువాదులకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో సహకారాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. మనదేశంలో పర్యటిస్తోన్న న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌తో భేటీ అనంతరం మోదీ ఈ విధంగా స్పందించారు. న్యూజిలాండ్‌లో కొన్ని శక్తులు భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న విషయాన్ని ఆ దేశ ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఇక భేటీలో భాగంగా వాణిజ్యం, రక్షణ, విద్య, వ్యవసాయం వంటి రంగాలపై వారి మధ్య చర్చలు జరిగాయి. రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య సహకారాన్ని

మిగతా 2లో..



నేడు భూమిపైకి సునితా విలియమ్స్

అమెరికా కాలమానం ప్రకారం సాయంత్రం 5.57 గంటలకు ల్యాండింగ్

షెడ్యూల్ ప్రకటించిన నాసా

వాషింగ్టన్(జనంసాక్షి): దాదాపు 9 నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ ఎట్టకేలకు భూమిని చేరుకోనున్నారు. మరికొన్ని గంటల్లో వారి తిరుగుపయనం మొదలవ్వనుంది. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం 5.57 గంటలకు వారు భూమ్మీద ల్యాండ్ అవనున్నారు. ఈ మేరకు

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
18.03.2025

అఖిలపక్షంతో కలిసి వస్తా

కలిసేందుకు అనుమతివ్వండి.. మోదీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ

హైదరాబాద్(జనంసాక్షి): కాంగ్రెస్, బీఆరెస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ నాయకులతో ప్రధానిని కలిసేందుకు అపాయింట్ మెంట్ కోరుతూ ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు 42శాతానికి పెంచాలని రెండు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ ఈ నేపథ్యంలో బిల్లులకు కేంద్రం మద్దతు కోరేందుకు అపాయింట్ మెంట్ ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు

ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదు

అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఓవైసీ ఆగ్రహం

హైదరాబాద్(జనంసాక్షి):ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. సభలో మాట్లాడుదామంటే మైక్ ఇవ్వరు.. అధికార పక్షం ఇలా చేయడం మంచిది కాదు. శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ఇది గాంధీ భవన్ కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు.

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు టీటీడీ అనుమతి

తిరుమల(జనంసాక్షి):తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనం కల్పించేందుకు అనుమతించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) వెల్లడించింది.ఈ మేరకు తితిదే ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటనలో పేర్కొంది. తెలంగాణ నేతల సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఆది, సోమవారం (సోమ, మంగళవారం దర్శనాలకు) మాత్రమే లేఖలు స్వీకరిస్తామని తెలిపింది. బుధవారం, గురువారం రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలకు (ఏ రోజుకు ఆ రోజే) లేఖలు అనుమతిస్తామని స్పష్టం చేసింది. నిర్దేశిత రోజుల్లో ప్రజాప్రతినిధులకు సంబంధించి ఒక లేఖ మాత్రమే (ఆరుగురు భక్తులకు మించకుండా) స్వీకరిస్తామని వెల్లడించింది. ఈ విధానం మార్చి 24 నుంచి అమలు చేయనున్నట్లు తితిదే వెల్లడించింది.ఇప్పటివరకు సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనానికి గాను ఆదివారం ఏపీ ప్రజాప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలు స్వీకరిస్తున్నారు. .

గ్రీన్‌కార్డ్ హోల్డర్లకు వేధింపులు

తరిమేసిన ట్రంప్ ఇప్పుడు సీనియర్ గ్రీన్ కార్డ్ హోల్డర్స్ పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. అమెరికన్ ఇమ్మిగ్రేషన్ అధికారులు గ్రీన్ కార్డు హోల్డర్స్ పై గట్టి నిఘా పెట్టారు. ముఖ్యంగా ఇండియన్స్ పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గ్రీన్ కార్డులను అయిర్ పోర్టులో సబ్మిట్ చేసి వెళ్లాలంటూ ఆంక్షలు విధిస్తున్నట్లు సమాచారం. ఎయిర్ పోర్టులో గ్రీన్ కార్డులు సబ్మిట్ చేయకపోతే రాత్రంతా ఎయిర్ పోర్టులోనే నిర్బంధిస్తున్నట్లు సమాచారం అయితే.. గ్రీన్ కార్డు హోల్డర్స్ ని నిర్బందించే అధికారం ఎయిర్‌పోర్టు అధికారులకు లేదని.. ఈ అంశంపై కోర్టుకెళ్లే హక్కు గ్రీన్ కార్డు హోల్డర్స్ కి ఉందని.. ఇండియన్ ఎంబసీ అధికారులు అంటున్నారు..

ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

కొనసాగించే దిశగా ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి. అలాగే పరస్పర ప్రయోజనకరమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు ప్రారంభించాలని నిర్ణయించుకున్నాయి. ఈ అగ్రిమెంట్‌తో ఇరుదేశాలకు ఉపయోగపడే రీతిలో వాణిజ్య సామర్థ్యం పెరుగుతుందని, పాడిపరిశ్రమ, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా వంటి రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం లభిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశాయి. తాము అభివృద్ధివాదాన్ని కోరుకుం టున్నామని, విస్తరణవాదాన్ని కాదని ఇరు దేశాలు వెల్లడించాయి.

ప్రజల బాధలు పట్టని కేంద్రం

పాలనలో అన్ని రాష్ట్రాలకు సమన్యాయం ఉండాలని పేర్కొన్నారు. ''జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేయడం వల్ల దక్షిణాదిలో ఎమ్మెల్యే సీట్ల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. కానీ ఉత్తరాదిలో వాటి సంఖ్య పెరుగుతుంది. దీని వల్ల దేశంలో సమన్యాయం లేకుండా పోతుంది. కాబట్టి అటువంటివి జరగకుండా సామాజిక సమానత్వం కోసం అందరు కలిసికట్టుగా పోరాడాలి'' అని ఖర్గే పిలుపునిచ్చారు.

అమెరికాలో రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తెలంగాణ వాసుల మృతి

ప్రగతి రెడ్డి భర్త రోహిత్ రెడ్డి .. చిన్న కుమారుడు స్వల్పంగా గాయపడినట్లు సమాచారం ..ఈ సంఘటనతో టేకులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాద సమయంలో కారును ప్రగతి రెడ్డి భర్త రోహిత్ రెడ్డి నడుపుతున్నట్లు బంధువులు తెలిపారు .కారు, ట్రక్కును ఢీకొండడంతో ప్రమాదం జరిగినట్లు తెలిసింది. రోహిత్ రెడ్డి దంపతులు గత 15 సంవత్సరాలనుండి అమెరికాలో నివాసం ఉంటున్నారని బంధువులు తెలిపారు.ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించటంతో వారి కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

రాజీవ్ యువవికాసానికి సర్కారు శ్రీకారం

తొలి ఏడాదిలోనే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రంలో 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. త్వరలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.''దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇప్పటివరకూ కులగణన జరగలేదు. సమాజానికి ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్ గాంధీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టాం. ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోంది. దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణపై కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాం. అబద్ధాల పునాదుల మీద మేము ప్రభుత్వాన్ని నడపలేం. గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది. దుబారా ఖర్చులను తగ్గించుకుంటూ అప్పులు చెల్లిస్తున్నాం. ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగింది. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైంది. ధరల పెరుగుదలను నియంత్రించడంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉంది.నాకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్టా? అధికారులను తొలగించి, బదిలీలు చేస్తేనే పాలనపై పట్టు సాధించినట్లు అవుతుందా?ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని మా ఎమ్మెల్యేలకు.. అసలైన అర్హులకు పథకాలు తప్పకుండా వర్తింపజేయాలని అధికారులకు చెబుతున్నాను. అన్నింటినీ సవ్యంగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లడమే నా విధానం. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగించడమే మా లక్ష్యం'' అని సీఎం అన్నారు.

'రాజీవ్ యువ వికాసం' .. ఎవరి కోసం.. ఎందుకు?

'రాజీవ్ యువ వికాసం' పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది. యువ వికాసానికి ఇవాళ్టి నుంచి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6 నుంచి మే 30 వరకు లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల కేటాయింపు ప్రక్రియ ఉంటుంది.కేటగిరి-1 కింద రూ.లక్ష వరకు రుణం.. 80 శాతం రాయితీ కేటగిరీ-2 కింద రూ.2 లక్షల వరకు సాయం.. 70 శాతం రాయితీ కేటగిరీ-3 కింద రూ.3 లక్షల వరకు సాయం.. 60 శాతం రాయితీ ఇవ్వనుంది.

బీసీ రిజర్వేషన్ బిల్లుకు శాసనసభ ఆమోదం

బిల్లును మంత్రి కొండా సురేఖ శాసనసభ ముందుకు తీసుకొచ్చారు. వీటితో పాటు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆ తర్వాత వీటిపై పలువురు సభ్యులు మాట్లా డారు. అనంతరం ఈ బిల్లులు సభ ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటించారు. కాగా రిజర్వేషన్ల సాధనాకు తాను నాయకత్వం వహిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలిసి కట్టుగా అందరం ప్రధాని మోదీ వద్దకు వెళ్దామని ఆయన అన్ని పార్టీలకు పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో బిసి, ఎస్సీ రిజర్వేషన్లపై చర్చ సందర్భంగా సిఎం మాట్లాడారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో తాము రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ సైతం తీసుకుంటామన్నారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం కలిసి రావాలని కోరుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రిజర్వేషన్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు ఆమోదం కోసం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించి.. ఈ బిల్లు పెట్టామని పేర్కొన్నారు. అలాగే రాజకీయంగానూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకతీతంగా ఐక్యంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 1979లోనే ఈ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ వేశారని గుర్తు చేశారు. మండల్ కమిషన్‌తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ శాసనభలో కీలక బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు- దేవాదాయ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చింది. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు భారాస సంపూర్ణ మద్దతు ఇస్తుందని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఫలాలు అందినప్పుడే బీసీలు సంతోషిస్తారని అన్నారు. ఈ అంశంపై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానానికి, పార్లమెంట్‌లో పోరాటానికి భారాస కలిసి వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ ఓటేస్తామని చెప్పారు. బిల్లుపై రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో బిల్లుపై రాహుల్ గాంధీ పార్లమెంట్‌లోఒత్తిడి తీసుకురావాలని హరీశ్‌రావు కోరారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ రిజర్వేషన్ల బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. దేవాదాయ చట్టసవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ శాసనసభ ముందుకు తీసుకొచ్చారు. వీటితో పాటు- తెలుగు యూనివర్సిటీ-కి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆ తర్వాత వీటిపై పలువురు సభ్యులు మాట్లాడారు. అనంతరం ఈ బిల్లులు సభ ఆమోదం పొందినట్లు- స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.

ఒకేసారి 5లక్షల మందికి 'రాజీవ్ యువ వికాసం' వర్తింపు: భట్టి

హైదరాబాద్(జనంసాక్షి):

'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులను ఎంపీడీవో కార్యాయాలయంలో అధికారులకు ఇవ్వాలని సూచించారు. అన్ని పరిశీలించి జూన్ 2న మంజూరు పత్రాలు ఇస్తామని తెలిపారు. ఒకేసారి దాదాపు 5లక్షల మంది యువతకు ఈ పథకం వర్తింపజేస్తామన్నారు. ''ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే స్వయం ఉపాధి కల్పించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. యువ వికాసం పథకాన్ని ఉపయోగించుకొని యువత ఉపాధి కల్పించుకోవాలి. ఉద్యోగాలు లభించక గ్రామీణ యువత ఇబ్బందులు ఎదుర్కొంటోంది. యువ వికాసం పథకాన్ని గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలి. ఏడాది వ్యవధిలోనే గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు కూడా ఇచ్చాం. రాష్ట్రంలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వాలని ధర్నాలు జరిగే రోజులొచ్చాయి. యువతకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కల్పనతో పాటు స్వయం ఉపాధిపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది'' అని భట్టి అన్నారు.

డీలిమిటేషన్‌పై అఖిలపక్షం బీఆర్ఎస్, బీజేపీ డుమ్మా

మాట్లాడారు. ''డీలిమిటేషన్‌పై ఇలాంటి సమావేశాలు ఇంకా కొనసాగుతాయి. తమిళనాడు నిర్వహించే భేటీకి రాష్ట్ర ప్రతినిధుల బృందం వెళ్తుంది. అన్ని పార్టీల నుంచి ఒక్కొక్కరు సమావేశానికి వెళ్తారు. కొన్ని పార్టీల గైర్హాజరు తాత్కాలికమే.. భవిష్యత్‌లో అందరూ వస్తారు''అని తెలిపారు.

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్..

పలువురు సెలబ్రిటీలపై కేసులు

3,3(ఏ), 4టీఎస్‌జీఏ, 66డీఐటీఏ-2008 సెక్షన్ల కింద కేసు నమోదయ్యాయి. ఆన్‌లైన్‌బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ఇటీవల కాలంలో కొంత మంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్లు ప్రచారం చేస్తున్నారు. వాటివల్ల అమాయక యువత తప్పుదోవ పట్టి డబ్బులను నష్టపోతున్నారు. ఇలాంటి వాటివల్ల సమాజానికి జరిగేనష్టం ఎక్కువగా ఉంటుందని గుర్తించారు ఆర్టీసీ ఎండీ సజ్జనార్. బెట్టింగ్‌యాప్ ప్రచారాలతో యువతను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ నెల 21న సజ్జనార్‌తో సహా కొంతమంది సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాజాగా బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్‌చేస్తున్న వారిపై పోలీసులు కేసు నమోదు చేయడం విశేషం. యువతను తప్పుతోవ పట్టించే విధంగా బెట్టింగ్ యాప్‌లను సామాజిక మాధ్యమాల్లో ప్రమోట్ చేస్తున్నాడనే కారణంతో యూట్యూబర్ సన్నీయాదవ్‌పై పోలీసులు కొద్ది రోజుల క్రితం కేసు నమోదు చేశారు.

దేశీయ మీడియా అంటే మోదీకి భయం

ఏర్పాటుచేసిన పాడ్‌కాస్ట్‌లో సౌకర్యంగా కూర్చొని ఉంటారు. జవాబుదారీతనంతో వ్యవహరించాల్సిన సంస్థలను విమర్శకులపై ప్రతీకారానికి వినియోగిస్తున్న వ్యక్తి 'విమర్శ ప్రజాస్వామ్యానికి ఆత్మ' అని చెప్పడం విడ్డూరంగా ఉంది. ఆయన మాయమాటలకు హద్దే లేకుండా పోయింది'' అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ 'ఎక్స్'లో విమర్శించారు. ఫ్రిడ్‌మాన్ పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోదీ దాదాపు మూడు గంటల పాటు మాట్లాడారు. ''విమర్శ అనేది ప్రజాస్వామ్యానికి ఆత్మ వంటిది. నేను విమర్శలను స్వాగతిస్తా. కాని, అవి మరింత పదునుగా ఉండాలి. నా శక్తి పేరులో లేదు. 140 కోట్ల మంది భారతీయుల మద్దతు, దేశ సంస్కృతి, వారసత్వంలోనే ఉంది. దేశమే ప్రధానమని ఆరెస్సెస్ బోధిస్తుంది. మానవ సేవే మాధవ సేవ. ఆ గొప్ప సంస్థ నుంచి ఎన్నో విలువలు నేర్చుకున్నా. వేదాలు, స్వామి వివేకానందుడు చెప్పిన మాటలనే సంఘ్ సభ్యులకు నేర్పిస్తుంటారు'' అని మోదీ వ్యాఖ్యానించారు.

నేడు భూమిపైకి సునితా విలియమ్స్

నాసా తాజా అప్‌డేట్‌ను ప్రకటించింది.సునీత, విల్మోర్‌ను తీసుకొచ్చేందుకు రోదసిలోకి వెళ్లిన స్పేస్‌ఎక్స్ వ్యోమనౌక క్రూ డ్రాగన్ ఆదివారం విజయవంతంగా భూ కక్ష్యలోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానమైన సంగతి తెలిసిందే. 'క్రూ-10 మిషన్'లో వెళ్లిన నలుగురు వ్యోమగాములు ఒక్కొక్కరిగా అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించారు. దీంతో సునీత రాకకు మార్గం సుగమమైంది. ఈ మేరకు రిటర్న్ షెడ్యూల్‌ను నాసా తాజా ప్రకటనలో వెల్లడించింది.

తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు

సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప రెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుపై యూనివర్సిటీలు, సంస్థలు ఉంటే పరిపాలనా పరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దాన్ని పరిష్కరించేందుకే రాష్ట్రంలోని యూని వర్సిటీలు, సంస్థలకు తెలంగాణకు సంబంధించిన పేర్లు పెడుతున్నామని చెప్పారు. శాసనసభలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్, తెలుగు వర్సిటీ పేరు మార్పు తదితర బిల్లులు ప్రవేశపెట్టిన నేపథ్యంలో సీఎం మాట్లాడారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు. ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామన్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ పక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్ ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరును పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నామని చెప్పారు. ఎపీలో ఆ పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో పేర్లు మార్చుకున్నామన్నారు. ఒకే పేరుతో రెండు యూనివర్సిటీలు ఉంటే పరిపాలనలో గందరగోళం ఉంటుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలకు, సంస్థలకు తెలంగాణ పేర్లు పెట్టుకుంటున్నామని వెల్లడించారు. అంతే కానీ వ్యక్తులను అగౌరవపరిచేందుకు కాదని స్పష్టత ఇచ్చారు. విశాల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు కులాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకుంటే అది తప్పని అన్నారు. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో ఉన్న స్టేడియం పేరు తొలగించి ప్రధాని మోదీ పేరు పెట్టారన్నారు. తాము అలాంటి తప్పిదాలు చేయలేదని.. చేయమని స్పష్టం చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందామన్నారు. చిత్తశుద్ధి ఉంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావాలని అన్నారు. బల్కంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు రోశయ్య పేరు పెట్టుకుందామన్నారు. రోశయ్య సేవలను కీర్తించుకునేలా అక్కడ వారి విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామని సీఎం రేవంత్ రెడ్డి

పేర్కొన్నారు.'తెలంగాణ సమాజానికి సురవరం ఎంతో సేవ చేశారు. గోల్కొండ పత్రికను సురవరం నడిపారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదు.దివంగత మాజీ సీఎం రోశయ్య, ఆర్యవైశ్య సమాజం పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం, నమ్మకం, విశ్వాసం ఉంది. కులం, మతం పేరుతో రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకోవడం సరికాదు. బల్కంపేట్‌లో నేచర్ క్యూర్ ఆస్పత్రికి రోశయ్య పేరు పెడతాం. ఆయన సుదీర్ఘ అనుభవం గల నేత. గవర్నర్‌గా, సీఎంగా ఎన్నో సేవలందించారు. నేచర్‌క్యూర్ ఆస్పత్రి సమీపంలో రోశయ్య విగ్రహం నెలకొల్పి అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తాం' అని సీఎం ప్రకటించారు. పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ పేరు మార్పు బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు యూనివర్సిటీగా పేరు మార్చారు. విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ భౌగోళిక ప్రాంతంలో ఉన్నవి ఆంధ్రకు, తెలంగాణలో ఉన్నవి తెలంగాణకు కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా పేర్లు మార్చుకోవడం జరుగుతోందని చెప్పారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆంధ్రకు వెళ్లిందని, తెలంగాణ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకోవడం జరిగిందని అన్నారు. దీనికి అర్థం ఎన్టీఆర్ పై గౌరవం లేనట్లు కాదని గుర్తు చేశారు. అదే కోణంలో తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకోవడం సముచితం అని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెలుగు యూనివర్సిటీకి ఆంధ్రాలో అదే పేరు కొనసాగుతోంది. కానీ తెలంగాణలో కొత్త నామకరణం చేయడం జరిగిందని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి సేవలను గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని, తెలంగాణకు అసలు భాషనే లేదు అన్న సందర్భంలో గోల్కొండ పత్రిక ప్రారంభించి కవులను ఏకతాటిపైకి తెచ్చి నడిపించారని గుర్తు చేశారు.

తెలంగాణలో పాలన అదుపుతప్పింది

పోతుందన్న సమైఖ్యాంధ్రనేతల మాటలు నిజం అయ్యేవన్నారు. 'కుటుంబ

కొండగట్టులో ఏటా తాగునీటి ఎద్దడి

- వేసవిలో మరింత తీవ్రం కానున్న సమస్య

జగిత్యాల, మార్చి17 (జనంసాక్షి) : కొండపైన తాగునీటి సమస్య అత్యంత తీవ్రంగా ఉంది. యేటా హనుమాన్ జయంత్యుత్సవాలకు ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించాల్సిన పరిస్థితి ఉంది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కోనేరులో స్నానాలు చేద్దామంటే మురికి నీరు ఉండటంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రెండవ కోనేరును నిర్మించినా నీరు లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. శాశ్వత పరిష్కారం కోసం సంతల లొద్ది నుంచి నీటిని కొండపైకి తరలించాలని ప్రతిపాదనలు ఉన్నా నిధుల లేమితో వెనుకడుగు వేస్తున్నారు. ఎండాకాలంలోనైతే భక్తులు కొండపై కాలు పెట్టడానికి కూడా వీలు లేకుండాపోతుంది. ఆలయం చుట్టూ షెడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. మూత్రశాలలు, స్నానాల గదులు లేకపోవడంతో ఆరుబయటే మల విసర్జనతో పాటు స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఎండాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రం అవుతోంది. కొండగట్టు అంజన్న దేవాలయంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఇక్కడికి వస్తున్న భక్తులు ఆరోపిస్తున్నారు. యేటా భక్తులు పెరుగుతున్నా సౌకర్యాలు మెరుగుపడటం లేదు. యేటా లక్షలాది మంది భక్తులతో కిటకిటలాడే ఆలయం వద్ద భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు లేకపోవడంతో పాటు బస చేసేందుకు కనీస సౌకర్యాలు లేవు. దీక్షాపరులు నానా అగచాట్లు పడుతుంటారు. భక్తుల సౌకర్యార్థం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆలయ అధికారులు ప్రతిపాదనలు పంపినా బుట్ట దాఖలయ్యాయి. కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానంలో మాస్టర్ ప్లాన్ కాగితాలకే పరిమితమైంది. కొండపై వెలసిన ఆంజనేయ స్వామి దేవస్థానానికి దాదాపు 500 ఏళ్ల చరిత్ర ఉంది. నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారు. యేటా ఇక్కడ చైత్ర పౌర్ణమి రోజున చిన్న హనుమాన్ జయంతి, పూర్వాభాద్ర నక్షత్ర, వైశాఖ బహుళ దశమి రోజున పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఈ రెండు జయంతిలకు కొండగట్టుకు దాదాపు 6 లక్షల మంది దీక్షాపరులు వచ్చి స్వామివారిని దర్శించుకుని మాల విరమణ చేస్తారు. చిన్న హనుమాన్ జయంతి ఐదు రోజుల పాటు జరుగుతుండగా, 3.50 లక్షల మంది దీక్షాపరులు కొండపైకి వస్తుంటారు. పెద్ద హనుమాన్ జయంతి మూడు రోజుల పాటు జరుగుతుండగా, 2.50 లక్షల మందికి పైగానే భక్తులు వస్తుంటారు. దీనికి తోడు ప్రతి మంగళవారం, శనివారం భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. శ్రావణ మాసంలో భక్తుల తాకిడి చెప్పనలవి కాదు. ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని నాయకులు పేర్కొని ఆరేళ్లు అవుతున్నా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. యేటా ఈ ఆలయానికి రూ.20 కోట్ల మేరకు ఆదాయం వస్తుందని అంచనా. ఆదాయం కూడా భారీగానే వస్తున్నా సర్కారు మాత్రం అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం లేదు. రూ.100 కోట్లతో కొండపైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు గతంలో ప్రతిపాదనలు కూడా తయారు చేశారు. కొండపైన ప్రధాన సమస్య వసతి గృహాలు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు రాత్రి పూట బస చేసేందుకు ఎలాంటి సౌకర్యాలు లేవు. కొండగట్టుపైకి మరో ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులు ప్రతిపాదనలు కూడా తయారు చేశారు. అధికారులు, నాయకులు హడావిడి చేసి ఆరేడు మాసాలవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదు. దీంతో కొండగట్టు అంటేనే భక్తులు భయపడాల్సిన పరిస్థితి వస్తుంది.

కాంగ్రెస్ మేనిఫెస్టో చిత్తుకాగితం

- శాసన మండలి సాక్షిగా బయటపడ్డ కాంగ్రెస్ బండారం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కన్నెర్ర
- మిర్చికి 25 వేల మద్ధతు ధర ప్రకటించాలి: ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, మార్చి 17 (జనంసాక్షి) : మహిళలకు మోసం చేశామని స్వయంగా ప్రభుత్వం అంగీకరించడం సిగ్గుచేటని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. మహిళా వ్యతిరేక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని స్పష్టం చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి అసెంబ్లీలో దురుసుగా మాట్లాడడమే కాకుండా ఈ రోజు స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయబోమని చెప్పకనే చెప్పారని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ తన మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కళ్యాణమస్తు పథకం పేరిట పెండ్లి సందర్భంగా ఆడపిల్లలకు రూ. లక్షతో పాటు తులం బంగారం ఎప్పటి నుంచి ఇస్తారని, ఇప్పటి వరకు జరిగిన వివాహాలకు కూడా ఇస్తారా లేదా అని సోమవారం శాసన మండలిలో ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానమిస్తూ... ఆ పథకాన్ని అమలు చేసే ఆలోచన లేదని తెలిపారు. దాంతో ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసన మండలి మీడియా పాయింట్ వద్ద విలేకరులతో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ మెనిఫెస్టో చిత్తుకాగితమని తేలిపోయిందని, ప్రజలను, ముఖ్యంగా మహిళలను మోసం చేయడానికే ఇబ్బడి ముబ్బడిగా కాంగ్రెస్ పార్టీ హామీలిచ్చిందని విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీత తో సమానం అని పదే పదే అంటున్నారని, కానీ అవన్నీ అబద్దాలేనని శాసన మండలి సాక్షిగా బయటపడిందని తెలిపారు. మరోవైపు, మిర్చి పంటకు రూ. 25 వేలు కనీస మద్ధతు ధర ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. మిర్చి ధరలు పడిపోయి రైతులు ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడానికి నిరసనగా సహచర బీఆర్ఎస్ ఎమ్మెల్సీలతో కలిసి ఎమ్మెల్సీ కవిత శాసన మండలి ఆవరణలో ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎండు మిర్చి దండలను మెడకు వేసుకొని ఎమ్మెల్సీలు విన్నూత రీతిలో నిరసన తెలియజేశారు.

గ్రూప్స్ పేపర్లను రీయెవాల్యూషన్ చేయాలి

గ్రూప్స్ పరీక్షల పేపర్లను రీయెవాల్యూషన్ చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. అభ్యర్థులు అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారని, వాటిని ప్రభుత్వం, పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని సూచించారు. సోమవారం నాడు శాసన మండలిలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... గ్రూప్స్ పరీక్షలు రాసిన విద్యార్థులు పలు అనుమానాలు లేవనెత్తుతూ తెలంగాణ విద్యార్థుల జేఏసీ విద్యార్థులు తనకు పిటిషన్ అందించారని తెలిపారు. గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను వెల్లడించకపోవడం నోటిఫికేషన్ నిబంధనలకు విరుద్ధమని ఎత్తిచూపారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు వేర్వేరు హాల్ టికెట్ నెంబర్లు కేటాయించడం వల్ల కూడా విద్యార్థులు అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు.

ఇంటికే భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలు

- టీజీఆర్టీసీ ద్వారా హోం డెలివరీ

హైదరాబాద్, మార్చి 17 (జనంసాక్షి) : శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాలను కోరుకున్న భక్తుల ఇళ్లకు చేర్చాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఎప్పటిలాగానే ఈ సారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను హోం డెలివరీ చేసే పవిత్ర కార్యానికి సంస్థ శ్రీకారం చుట్టింది. తలంబ్రాలు కావాల్సిన భక్తులు టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాలతో పాటు సంస్థ వెబ్‌సైట్ **tgsrtclogistics.co.in**లో రూ.151 చెల్లించి.. వివరాలను నమోదు చేసుకోవాలి. శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు సంస్థ హోం డెలివరీ చేస్తుంది. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో సోమవారం భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ఆవిష్కరించి.. తలంబ్రాల బుకింగ్‌ను ప్రారంభించారు. భద్రాద్రిలో ఏప్రిల్ 6న అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలని టీజీఎస్ఆర్టీసీ కోరుతోందని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని లాజిస్టిక్స్ కౌంటర్లతో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా భక్తుల వద్ద నేరుగా ఆర్డర్లను స్వీకరిస్తారని తెలిపారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నంబర్లైన 040-69440069, 040-69440000ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ వి.రవిందర్, ఈడీ మునిశేఖర్, సీటీఎం(కమర్షియల్) శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం మధ్య గేటు వద్ద అండర్ పాస్‌కు రైల్వే మంత్రి హామీ

- ఎంపీ రవిచంద్ర వినతికి సానుకూల స్పందన

న్యూఢిల్లీ /ఖమ్మం, మార్చి 17 (జనంసాక్షి) : ఖమ్మం నగరంలోని రైల్వే మధ్య గేటు సమస్యకు శాశ్వత పరిష్కారానికి హామీ లభించింది. ఈ మేరకు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోమవారం పార్లమెంటులో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసారు. మధ్య గేటు ప్రాధాన్యత, వ్యాపార, వాణిజ్య సంబంధాలు, రెండు పట్టణ ప్రాంతాల కలయిక తదితర అంశాలపై ఆయన రైల్వే మంత్రికి సోదాహరణంగా వివరించారు. ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తి కి సానుకూలంగా స్పందించిన మంత్రి మధ్య గేటు వద్ద అండర్ పాస్ నిర్మాణం పై సాధ్యాసాధ్యలను పరిశీలించాలని రైల్వే ఉన్నతాధికారులకు సూచించారు. ఖమ్మం మధ్య గేటు సమస్య పై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు రైల్వే శాఖ పై రాజ్యసభలో జరిగిన చర్చలో ఎంపీ రవిచంద్ర మధ్య గేటు సమస్యను ప్రముఖంగా ప్రస్తావించారు. కమాన్ బజార్, గాంధీ చౌక్ ప్రాంతాల మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలకు ప్రధాన మార్గమైన ఈ గేటు గడిచిన నాలుగు నెలలుగా మూసి ఉంచడం వల్ల వ్యాపార లావాదేవీలు స్థంబించి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మూడో ప్లాట్ ఫాం విస్తరణ పనులు వేగం పెంచి. తక్షణమే మధ్య గేటు ను వినియోగంలోకి తేవాలని కోరారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా అక్కడ ఆర్వోబీ లేదా అండర్ బ్రిడ్జి నిర్మాణంపై దృష్టి సారించాలని ఎంపీ రవిచంద్ర పార్లమెంట్ లో రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఉస్మానియా వర్సిటీకి సురవరం పేరు పెట్టాలి

- బీజేఎల్పీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్, మార్చి17 (జనంసాక్షి) : నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్పును బీజేపీ సభ్యులు వ్యతిరేకించారు. కావాలంటే ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టుకోవాలి అని అధికార కాంగ్రెస్ పక్షానికి సూచించారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును ప్రముఖ కవి, ఉద్యమకారుడు సురవరం ప్రతాప్ రెడ్డిగా మారుస్తూ అసెంబ్లీలో మంత్రి దామోదర రాజనర్సింహ బిల్లు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీకి పేరు మార్చి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకోండి.. కానీ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీకి పేరు మార్చకండి అని సూచించారు. అనంతరం బీజేపీ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు అవివేకమైన చర్య. పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి పరిమితమైన నేత కాదు. దళితుల కోసం పోరాటం చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టాలి. సీఎం చెప్పినట్లు ఏపీలో పొట్టి శ్రీరాములు వర్సిటీ లేదు. పొట్టి శ్రీరాములు పేరుతో దేశంలో ఎక్కడా వర్సిటీ లేదు అని ఎమ్మెల్యే సూర్యనారాయణ పేర్కొన్నారు.

అన్ని కేడర్లలో తగిన నియామకాలు చేపట్టాలి

- తాత్కాలిక ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి
- యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ డిమాండ్
- 23 నుంచి 2 రోజులపాటు నిరంతర సమ్మె

హైదరాబాద్, మార్చి 7 (జనంసాక్షి) : అన్ని కేడర్లలో తగిన నియామకాలు చేపట్టాలని, తాత్కాలిక ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ డిమాండ్ చేశాయి. యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ డిమాండ్లు, సమస్యలపై మార్చి 23 అర్ధరాత్రి నుండి 25 మార్చి, 2025 అర్ధరాత్రి వరకు 2 రోజుల (48 గంటల) నిరంతర సమ్మెకు పిలుపునిచ్చాయి. బ్యాంకింగ్ పరిశ్రమలో వారానికి 5 రోజుల పనిని అమలు చేయాలని, ఇటీవల డీఎఫ్ఎస్, ప్రభుత్వం తక్షణ ఉపసంహరణ, ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగించే పనితీరును సమీక్షించాలని, పీఎల్ఐపై ఆదేశాలు, ఉద్యోగులు, అధికారుల మధ్య విభజన, వివక్షను సృష్టించడం, 8వ జాయింట్ నోట్‌ను ఉల్లంఘించడం పీఎస్‌బీ స్వయంప్రతిపత్తిని అణగదొక్కడం వంటివి జరుగుతున్నాయని తెలిపాయి. వికృత బ్యాంకింగ్ ప్రజల ద్వారా జరిగే దాడిని, దుర్వినియోగాలకు వ్యతిరేకంగా బ్యాంక్ అధికారులు/ సిబ్బంది భద్రతను కాపాడాలని సూచించాయి. పీఎస్‌బీల్లో వర్క్‌మెన్‌జాఫీసర్ డైరెక్టర్ల పోస్టులను భర్తీ చేయాలని, ఐబీఏతో పెండింగ్‌లో ఉన్న అవశేష సమస్యలకు పరిష్కారం చూపాలని, ఆదాయపు పన్ను మినహాయింపుతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు స్కీమ్ తరహాలో పరిమితిని రూ. 25 లక్షలకు పెంచడానికి గ్రాట్యుటీ చట్టాన్ని సవరించాలని, ఉద్యోగులు, అధికారులకు రాయితీ నిబంధనలపై ఇచ్చే సిబ్బంది సంక్షేమ ప్రయోజనాలపై ఆదాయపు పన్నును రికవరీ చేయొద్దని, యాజమాన్యాలు కూడా అదే భరించాలని డిమాండ్ చేశాయి. ప్రభుత్వం ద్వారా ఐడీబీఐ బ్యాంక్‌లో కనీసం 51% ఈక్విటీ క్యాపిటల్‌ను నిర్వహించాని, ఉద్యోగులు, అధికారుల సేవా పరిస్థితులను ప్రభావితం చేసే మరియు ద్వైపాక్షికతను బలహీనపరిచే విధానపరమైన విషయాలపై డీఎఫ్ఎస్ ద్వారా పీఎస్‌బీల సూక్ష్మ నిర్వహణను ఆపాలని సూచించాయి.బ్యాంకుల్లో ఔట్ సోర్సింగ్ పర్మినెంట్ ఉద్యోగాలను ఆపాలని, బ్యాంకింగ్ పరిశ్రమలో అన్యాయమైన కార్మిక పద్ధతులను ఆపాలని కోరాయి. బ్యాంకుల్లో తగిన రిక్రూట్‌మెంట్ అవసరమని, బ్యాంకులు ఖాతాదారులకు, సాధారణ బ్యాంకింగ్ ప్రజలకు సేవ చేయడానికి తగిన సిబ్బందిని అందించాలని, దశాబ్ద కాలంగా, బ్యాంకులు బ్యాంకులలో తగిన సిబ్బందిని నియమించడం లేదని గుర్తించామని తెలిపాయి. అందువల్ల బ్రాంచ్‌లలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, ఉద్యోగులు సంతృప్తికరమైన కస్టమర్ సేవలను అందించలేకపోతున్నారని, ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రభుత్వం అన్ని పథకాలను అమలు చేస్తున్నాయని, పీఎస్‌బీలు వినియోగదారులకు సేవ చేయడానికి తగినంత సిబ్బందిని అందించడం లేదని తెలిపాయి. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్, నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ నేషనల్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్, ఇండియన్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్, బ్యాంక్ వర్కర్స్ జాతీయ సంస్థ, బ్యాంకు అధికారుల జాతీయ సంస్థ ఈ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

బ్లూఫౌండేషన్ హోంలో మహిళా దినోత్సవం

హైదరాబాద్, మార్చి 17 (జనంసాక్షి) : లాలపేట లో బ్లూ ఫౌండేషన్ హోం లో చైతన్య మహిళా సంఘం సిటీ కమిటీ ఆధ్వర్యంలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకురాలు గిరిజ అంతర్జాతీయ మహిళా దినం గురించి వివరించారు. జయ సావిత్రి బాయ్ పూలే గురించి మాట్లాడారు. శ్రీదేవి సావిత్రి బాయ్ పూలే పాట పాడారు. జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం పెట్టుకో వాలని, ఆ లక్ష్యం కోరకే కష్టపడి చదవా లని చెప్పారు. విజయ మాట్లాడుతూ మేమంతా మళ్ళీ వస్తామని పాటలు ఇంట్రెస్ట్ ఉన్న వాళ్లకు నేర్పిస్తామని, ఏ సమస్య వచ్చినా సంఘం మీకంత అండగా ఉంటుందని చెప్పారు. సవిత మాట్లాడుతూ అందరూ మంచి ప్రవర్తనతో ఉండాలని, భవిష్యత్తులో బాగా చదువుకొని ఉద్యోగాలు చేయాలని తెలిపారు.

గుట్కా దందాతో అక్రమ సంపాదన

- దాడులు చేస్తున్నా దారికిరాని వ్యవహారం

నిజామాబాద్, మార్చి17 (జనంసాక్షి) : ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఈ గుట్క వ్యాపారాన్ని కొందరు రాజకీయ నేతల అండతో గుట్టుగా సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో గుట్కా వ్యాపారాన్ని నేతల అండదండలతో జరిగేదని, అయితే పోలీసు శాఖ సీరియస్‌గా ఉండడం వల్ల గుట్కా వ్యాపారంపై దాడులు చేసింది. ఈ దాడుల్లో లక్షల రూపాయల గుట్కాను స్వాధీనం చే సుకుని పలువురిపై కేసులు నమోదు చేశారు. జిల్లాలో గుట్కాను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకుని గుట్కా వ్యాపారంపై నిఘా పెట్టి ఖచ్చితమైన సమాచారంతో దాడులు నిర్వహించింది. లక్షల రూపాయల విలువ గల గుట్కాను పోలీసులు స్వాధీనం చేసుకుని దానిని రవాణ చేస్తున్న వారిని అదుపులోకి చేసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. దీంతో గతంలో ఈ వ్యాపారం చేసిన వారు మానివేయడంతో దీనిని తిరిగి మరి కొందరు వ్యక్తులు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఇతర రాష్ట్రాల్లో తయారవుతున్న వివిధ రకాల గుట్కాను అక్రమ మార్గాన రవాణ చేస్తున్నారని సమాచారం. పోలీసుల కళ్లుకప్పి కొందరు అక్రమార్కులు ఈ వ్యాపారాలను సాగిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. రహస్య ప్రదేశాల్లో నిలువ చేసి చిల్లర వర్తకులకు పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై నిఘా పెట్టిన టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఇ టీవల భారీ ఎ త్తున గుట్కా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. కొంతకాలంగా కొందరు వ్యక్తులను ముందు పెట్టి ఓ నేత వెనుక ఉండి చక్రం తిప్పుతూ ఈ వ్యాపారం జరిపిస్తున్నట్లు సమాచారం. ఈ వ్యాపారం చేస్తున్న వారిపై ఫిర్యాదు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో ఈ వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు సమాచారం. అయితే గుట్కాను రవాణ చేసిన సమయంలో పట్టుపడ్డ వారు మాత్రం అసలు సూత్రధారుల పేర్లను బయట పెట్టడడం లేదని తెలుస్తోంది.

నోటీసులిచ్చి లావాదేవీలు నడుపుతున్నారు

- హైడ్రా కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన ఆరోపణలు

హైదరాబాద్, మార్చి 17 (జనంసాక్షి) : హైడ్రా నోటీసులు ఇచ్చి లావాదేవీలు నడుపు తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫోన్ లిఫ్ట్ చేయడు.. ఆయన దగ్గర నుండి ఎలాంటి రెస్పాన్స్ ఉండదని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేకే స్పందించకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. మ్యాన్ హట్టన్ ప్రాజెక్టుపై మరోసారి సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తా అని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. ఖాజాగూడలోని కొత్తకుంటలో వంశీరాం బిల్డర్లు నిర్మాణాల విషయంలో ఇటీవల హైడ్రా తీరుపై ఎమ్మెల్యే అనిరుధ్ విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా హైడ్రాపై మరోసారి ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
18 ఫిబ్రవరి 2025
తెలంగాణ

కాలం చెల్లిన వలస చట్టాలకు...

ట్రంప్ వక్రభాష్యం

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్, కొన్ని వందల ఏళ్ల నాటి చట్టాన్ని ఉపయోగించి వలసదారులను చట్టపరమైన విచారణ లేకుండా గెంటివేయాలని ప్రయత్నించారు. దాని కోసం ప్రభుత్వం ఈ చర్యకు సమర్థనగా, ట్రెన్ డి అరాగ్వా అనే వెనిజులా గ్యాంగ్ అమెరికాను "దండయాత్ర" చేస్తోందని పేర్కొంది. అయితే, అమెరికా కోర్టు ఈ 'డిపోర్టేషన్ ప్లాన్ 'నిర్ణయాన్ని "చెల్లదు" అంటూ న్యాయమూర్తి నిలిపి వేశారు. ఎందుకంటే? ఇది "చట్టపరంగా అనుమానాస్పదమని" పేర్కొన్నారు. మానవ హక్కులను ఉల్లంఘించే అవకాశం ఉందని న్యాయమూర్తి పేర్కొన్నారు.

ట్రంప్ ఉపయోగించిన అలియన్ ఎనిమీస్ యాక్ట్ (1798) అనే చట్టం. అమెరికా యుద్ధ పరిస్థితుల్లో విదేశీయులపై కఠిన చర్యలు తీసుకునేందుకు రూపొందించబడింది. ఈ చట్టం అమెరికా అధ్యక్షుడికి విదేశీయులను వెంటనే నిర్బంధించేందుకు లేదా గెంటివేయడానికి అధికారం ఇస్తుంది. ఇది గతంలో కేవలం మూడుసార్లు మాత్రమే ఉపయోగించబడిందిఅందులో ముఖ్యంగా మొదటి ప్రపంచ యుద్ధం, అలాగే రెండో ప్రపంచ యుద్ధ సమయంలో, జర్మనీ, ఇటలీ, జపాన్ దేశస్తులను నిర్బంధించేందుకు ఈ చట్టాన్ని అమలు చేసింది. ఇప్పుడు,ఇంత కాలానికి ట్రంప్ ఈ చట్టానికి ఉన్న బూజు దులిపి, "గ్యాంగ్ సభ్యులను తక్షణమే అమెరికా నుంచి బయటికి పంపేందుకు" ఉపయోగిస్తున్నట్లు ప్రకటించారు.

అమెరికా జిల్లా కోర్టు న్యాయమూర్తి జేమ్స్ ఈ. బోయాస్‌బెర్గ్ ఈ డిపోర్టేషన్ చర్యలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని తీర్పు ఇచ్చారు. ట్రంప్ ప్రభుత్వం ఇప్పటికే ఎల్ సాల్వడార్, హోండురాస్ దేశాలకు వలసదారులను పంపించివేస్తుండగా, కోర్టు వాటిని నిలిపివేసింది. ఎల్ సాల్వడార్ ప్రభుత్వం ట్రంప్ నిర్ధారించిన 300 మందిని స్వీకరించేందుకు అంగీకరించినట్లు తెలుస్తోంది. కానీ న్యాయమూర్తి, వీరిని వెంటనే పంపించడం చట్ట విరుద్ధమని, ప్రభుత్వం వీరిని అమెరికాలోనే నిర్బంధంలో ఉంచుకోవచ్చని అన్నారు.

ట్రంప్ ప్రభుత్వం గతంలోనూ కఠిన వలస చట్టాలు, సరిహద్దుల్లో గోడ నిర్మాణం, నిర్బంధ ఆశ్రయం నియమాలను మరింత కఠినతరం చేయడం వంటి చర్యలు తీసుకుంది.ట్రంప్ ప్రభుత్వం వలసదారులను ఎం ఎస్ - 13, ట్రెన్ డి అరాగ్వా వంటి గ్యాంగ్‌లతో అనుసంధానిస్తూ, దేశ భద్రత కోణంలో ఈ సమస్యను తిరగ తోడుతుంది. అయితే, అమెరికా పౌర హక్కుల సంఘాలు, చట్ట నిపుణులు, వలసదారుల హక్కుల సంఘాలు దీనికి వ్యతిరేకంగా నిలబడి, ఇది అక్రమమైన చర్య అని కోర్టులో తమ వాదనలను వినిపించారు.

కొంతమంది న్యాయ నిపుణులు, యుద్ధ సమయంలో మాత్రమే అమలులో ఉండాల్సిన చట్టాన్ని సాధారణ పరిస్థితుల్లో కూడా ప్రయోగించడం చాలా ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. అధ్యక్షుడికి "దండయాత్ర" పేరుతో చట్టాన్ని వక్రీకరించే అధికారం ఉంటే, భవిష్యత్తులో ఇది మరింత దుర్వినియోగానికి దారితీయొచ్చునని. అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్ (ఏసీఎల్ యూ), డెమోక్రసీ ఫార్వర్డ్ అనే సంస్థలు ఈ చట్టాన్ని వలసదారులపై ప్రయోగించడం సంపూర్ణంగా అక్రమం అని కోర్టులో వ్యాజ్యం వేశారు. ఈ చట్టాన్ని వలసదారులపై ప్రయోగించడం వల్ల, ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటాయని, అమాయక ప్రజలు ఇబ్బందులు పడతారని వారు పేర్కొన్నారు.

ఈ కేసు అమెరికాలో వలస పాలసీలపై పెరుగుతున్న చర్చను ప్రతిబింబిస్తోంది. ట్రంప్ మద్దతుదారులు, అతని కఠిన వలస విధానాలు దేశ భద్రతకు అవసరమని భావిస్తున్నారు. మరోవైపు, చట్ట నిపుణులు, మానవ హక్కుల సంఘాలు, కోర్టులు, ఈ చర్యలు ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకమని వాదిస్తున్నారు.

ఈ కేసు తీర్పు భవిష్యత్తులో అమెరికా అధ్యక్షుడి అధికారాలు, పౌరుల హక్కులు, వలసదారుల చట్టపరమైన రక్షణలపై సుదీర్ఘ ప్రభావం చూపే అవకాశం ఉంది. ట్రంప్ ప్రభుత్వం కోర్టు తీర్పును సవాలు చేసే అవకాశముంది. అయితే, ఇది అమెరికా చట్టవ్యవస్థ, మానవ హక్కులు, వలస విధానాల భవిష్యత్తు ఎలా ఉంటాయో నిర్ణయించే కీలక ఘట్టం అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

ఏది విముక్తి

త్యాగాల పునాది పైన, అమరుల రక్త తర్పణతో ఎగిరింది ఎర్రజెండా!
ఎర్ర జెండా పార్టీలలో వచ్చిన చీలికలను, ముఖ్యంగా సిపిఐ నుంచి సిపిఎం, సిపిఎం నుంచి సిపిఐ ఎంఎల్ ఏర్పాటుపై విముక్తి నవలలో విస్తృతంగా చర్చించింది.
ప్రముఖ కథా రచయిత అల్లం రాజయ్య రాసిన విముక్తి ని నవల అన్నారు. కానీ దీన్ని సిద్ధాంత పత్రం అని కూడా అనవచ్చు. భారత దేశంలో కమ్యూని స్టు పార్టీకి నూరేళ్లు నిండాయి. సాయుధ పోరాటం ద్వారా రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చిన ఎంఎల్ పార్టీకి కూడా 58 ఏళ్లు నిండాయి. కమ్యూనిస్టుగా ఎలా జీవించాలి, విప్లవ కారులుగా ఎలాంటి పోరాటాలు చేపట్టారో, ఎదురైన కష్టాలు, నిర్బంధం ఇందులో పేర్కొన్నారు.



గ్రామీణ నేపథ్యం నుంచి ప్రారంభమైన విముక్తి నవల, భారత దేశ విప్లవోద్యమంలోని అనేక చారిత్రక సంఘటనలను చర్చిస్తూ సాగింది. తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ప్రాంతంలోని కరుడుగట్టిన భూస్వామ్య విధానం ఎలా పేద ప్రజలను, కింది కులాలను పీడించి వారి శ్రమను, భూములను దోచుకున్నదో వివరించారు. రెక్కలే ఆస్తులుగా బ్రతికే పేదలు పాలేర్లుగా సమయాన్ని మర్చిపోయి దొరలు, పెత్తందారుల వద్ద పనిచేయటం, నిద్ర, ఆకలి ఎరగకుండా సేవ చేయడం మాత్రమే తెలిసినవారు. ఇంత చేసినా వారు ఇచ్చే జీతం అత్యంత తక్కువైం ది. ఎండాకాలంలో వ్యవసాయ పనులు లేక, కూలి దొరకక మాల, మాదిగ గూడేలు ఆకలితో నకనకలాడిపోయేవి. అక్కడ ఆకలి చావులు సర్వసాధారణమే!

మగాళ్లకు ఒంటిపై చొక్కా తెలియదు. అతుకులు లేని చీర,జాకెట్ ధరించని స్త్రీలు బహు అరుదుగా కనిపిస్తారు. షావుకారులు, రెడ్లు, పేదల జీవనంపై చర్చిస్తారు. మాదిగ రాజ ఎల్లవ్వ మాటలు, తెలివి, ఆకలితో చావు, ఆమె చావును జీర్ణించుకోని దొరకొడుకు ఆది. ఆమె ఆఖరి కోరికను నిజం చేయాలని ఆది తండ్లాట మనసును కలిచివేస్తుంది.

స్త్రీలు పని-పాట, త్యాగం-పోరాటం ఎందులోనూ తక్కువ కారం నిరూపించిన సంఘటనలను పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్ ఉత్తర ప్రాంతం లోని 1946 నాటి తెభాగ కౌల్దారి రైతు సాయుధ పోరాటం, 1948 నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నక్సల్బెరి సాయుధ పోరాటం, శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటాలను రచయిత వివరంగా పాఠకులకు తెలియపరిచారు

పోలీసులు,జమీందారులు, భూస్వాములు, పరిశ్రమలయజమానులతో జరిగిన ముఖాముఖి పోరాటాలు. చంటి పిల్లలను వీపున కట్టుకుని, చేతిలో విల్లంబులు ధరించి పోరాడిన మహిళా దళాలు, ముఖ్యంగా గిరిజన స్త్రీలు ఏడుస్తున్న నెలల బిడ్డలకు చనుబాలు తాగిస్తూనే పోరాటంలో నిలిచిన తీరు, అమరత్వం పొందిన తీరు పాఠకులకు కన్నీళ్లు తెప్పిస్తాయి.

పీపుల్స్ వార్ నాయకుడిగా నిలిచిన కొండపల్లి సీతారామయ్య మొదట సిపిఐలో పనిచేస్తూ, అంచలంచెలుగా ఎదిగి, కృష్ణా జిల్లా కార్యదర్శి స్థాయిలో నియమించబడ్డాడు. ఆయన వ్యక్తిగత ప్రవర్తన కారణంగా 10 ఏళ్లు పార్టీ నుంచి సస్పెన్షన్కు గురయ్యారు.అక్కడి నుండి కుటుంబంతో సహా వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలో నివసించారు. వరంగల్ లో కవి పోరాటయోధుడు కేజీ సత్యమూర్తితో కలసి చేసిన పోరాటాలు, ఆలోచనలు వివరించారు.

తెభాగ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలు కొనసాగించకపోవడం, ప్రపంచ యుద్ధ కాలంలో భారత్ లో నెలకొని ఉన్న రాజకీయ పరిస్థితులను తగురీతిలో అంచనా వేయకపోవడం,
ప్రజలను విప్లవ కార్యాచరణ వైపు నడిపించకపోవడం, పార్లమెంటరీ పంథాలో నాయకులు కూరుకుపోవడం,
అధికార రాజకీయాల వైపు ఎలా పరిగెత్తింది సుదీర్ఘంగా వివరించారు.

రివిజనిజం,నయా రివిజనిజం, విప్లవకర సిద్ధాంతం పేరిట కమ్యూనిస్టు పార్టీల చీలికను చెప్పారు. సిపిఎం సిలిగురి జిల్లా కార్యదర్శిగా బాధ్యత నిర్వహిస్తున్న చారు మజుందార్ మావో ఆలోచన వెలుగులో ప్రవేశపెట్టిన ఆరు డాక్యుమెంట్లను 26 మంది జిల్లా కమిటీ లోని 19 మంది ఆమోదించారు. భూస్వాములకు భూమిపై హక్కు లేకుండా చేసి పేదలందరికీ సమానంగా పంచాలని, గ్రామాల విముక్తి, ప్రజా సైన్యం నిర్మాణం, శ్రామిక వర్గ పోరాటాల పేరిట సాయుధ పోరాటానికి సమరశంఖాన్ని పూరించడాన్ని వివరించారు.

పాలకుల రాజకీయ చతురత, ప్రసాద్ జ్యోతే గ్రామంలో పోలీసుల ఏకపక్ష కాల్పులలో, ఇద్దరు చిన్నారులు, ఎనిమిది మంది మహిళలు, ఒక పురుషుడి మరణం వసంత మేఘ గర్జనలో మొదటి అత్యంత విషాద ఘటనగా చూడవచ్చు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా తీసుకొని బెంగాల్లో తేయాకు తోట యజమానులు, శ్రీకాకుళంలో భూస్వాములు పోరాడే వారిపై గుండాలు, పోలీసులు ఎలా దాడి చేశారు ఇందులో వివరిస్తారు. భూస్వాములకు, పారిశ్రామిక యజమానులకే అధికార పార్టీలు అండగా ఉంటాయని రుజువు పరిచే సంఘటనలు తెలిపారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం, స్టాలిన్ తర్వాత రష్యా సామ్రాజ్యవాదానికి దిగిందని, చైనా మాత్రమే మావోనేతృత్వంలో నిజమైన కమ్యూనిస్టు దేశంగా నిలబడిందని ఇందులో పేర్కొన్నారు. భారతదేశంలోని పోరాడే శక్తులు కాను సన్యాల్ నేతృత్వంలో రహస్యంగా చైనాకు ఎలా వెళ్ళింది? ఎలా శిక్షణ పొందింది? ఇందులో వివరించాడు.

అబద్ధం ఆడి ఎరగరు...మాటకు కట్టుబడి నిజాయితీగా నిలిచే ఆదివాసులు, పేదలు లివిముక్తిలిలో కనబడతారు.
భూమి, అడవితో ఆదివాసులకు విడదీయరాని బంధం ఉండే సోదరులు.
శ్రమతో పాట పుట్టిందని, పాట కత్తికంటే పదునైన ఆయుధమని శ్రామిక వర్గ నేతృత్వాల నిరంతర వర్గపోరాటాలతోనే ప్రజలకు **విముక్తి** జరుగుతుందని మహాకవి శ్రీశ్రీ మహాప్రస్థానంలోని మరో ప్రపంచం పిలిచింది కవితతో ముగిస్తాడు.

మాదాసి రామమూర్తి
సీనియర్ జర్నలిస్ట్,విశ్లేషకులు

సమసమాజ స్థాపనకు కావాల్సింది చట్టమా.? తుపాకీ గొట్టమా.?

సమసమాజానికి కావాల్సింది చట్టమా తుపాకీ గొట్టమా..? అంటే ప్రస్తుత కాలంలో తుపాకీ గొట్టానికి తుప్పు పట్టిందని చెప్పుకోవచ్చు.కేవలం తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం దక్కుతుంది అనే మూర్ఖపు ఆలోచనతో కొందరు చట్టానికి విరుద్ధంగా అడవిబాట పట్టి కాలం చెల్లిన సిద్ధాంతలతో మేము గిరిజనుల కోసమే పోరాటం ఎత్తామని చేపుతున్నారు.వీరిలో వచ్చిన ఆలోచనో లేక వేరే వారి ప్రేరేపనో గాని మొత్తానికి వారు పక్కదారి పట్టి అడవి వైపు ప్రయాణమై అడవి నుంచే పోరాటాలు కొనసాగిస్తునారు.వీరు తీసుకునే కఠినమైన నిర్ణయాల వళ్ళ ప్రాణ నష్టాలు ఎన్నో జరుగుతున్నాయి.

అసలు వీరి పోరాటంతో జరిగేది ఏంటి

అజ్ఞాతంలో ఉంటున్న మావోయిస్ట్‌ల వల్ల గిరిజనుల అభివృది ఆగిపోతుందే తప్ప కొనసాగడం లేదు.అనేది ప్రస్తుతం మనకు కనపడుతుంది. కుటుంబాలకు, భార్య పిల్లలకు దూరంగా ఉంటూ అడవిని నమ్ముకొని అంధకారంలో జీవిస్తూ జీవితాలను అర్థంతరంగా నాశనం చేసుకుంటున్నారు.ప్రజల శ్రేయస్సు కోసమని తుపాకీ పట్టిన మావోయిస్టులు అదే తుపాకీ గొట్టానికి బలి అయిపోవడం మనం చూస్తూనే ఉన్నాం.సమాజాన్ని బాగు చేయాలి, అన్యాయాన్ని ఎదిరించాలి అనే ఆలోచనతో అడవి లోకి వెళ్లిన వారు నిండు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.వారి కుటుంబాలను సైతం వదిలేసి అంధకారంలో కీ వెళ్లి కన్నవారిని,కట్టుకున్న వారిని అంధకారంలో నెట్టేస్తున్నారు.వీరి పోరాటం దేశానికో,రాష్ట్రానికో,గ్రామానికో ఉపయోగంగా ఉంటుందనే వీరి నమ్మకం కనీసం వారి కుటుంబాలకు సైతం ఉపయోగం లేకుండా పోతుంది.

కాలం చెల్లిన సిద్ధాంతాలతో ఏం వస్తుంది

సమాజంలొ మార్పు కోసమని, పేద ప్రజల పట్ల పోరాటామని దోపిడీ దొరలకు వ్యతిరేకమని వారు నమ్మే తుపాకీ గొట్టానికే బలి అవుతున్నారు.అడవిలొ ఉంటున్న గిరిజనులను అణచి వేస్తూ వారిని దోపిడీ చేస్తున్న కారణంగానే అడవిలో ఉంటూ వారికి అండగా ఉంటున్నాం అనుకుంటూ పొరపాటు చేస్తున్నారు.సాంకేతిక పరంగా దుసుకుపోతున్న ఈ ఆధునిక రోజుల్లో తుపాకీ పట్టి అడవిలో ఉండటమే సరైన నిర్ణయం అనుకోవడం పొరపాటే అవుతుంది తప్ప పోరాటం ఎలా అవుతుంది..?మావో జడంగ్ సిద్ధాంతాన్ని అనుసరించి తుపాకీ పట్టి అడవి బాట పట్టడం వల్ల హింసనే జరుగుతుంది తప్ప సిద్ధాంతలకు తగిన న్యాయం జరగడం లేదు.

దీనికి ఫలితంగా అనేక నష్టాలు వాటిల్లుతాయ్

ఓ వైపు హింసను ప్రేరేపించడం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంశం చేయడం,మరో వైపు పోలీసులు మావోయిస్టులు మెరుపు దాడులు చేయడం ద్వారా ప్రాణ నష్టం తప్ప ప్రయోజనం ఏమిటి అనే విషయం ఆలోచించాల్సిన అంశం.మన భారతీయ జీవన విధానంలో హింసకు తావు లేదు అలా అని శత్రువులతొ పోరాడాల్సి వచ్చినప్పుడు ధైర్య సాహసాలతొ పోరాడి గెలిచిన చరిత్ర మనది.ప్రజల కోసం పోరాటం చేయాలన్న నక్షలిజం మంచిదే కానీ ఆ లక్ష్యం చేరుకోవడం కోసం వారు ఎంచుకున్న మార్గమే మంచిది కాదు.ఈ దేశంలో రైతులు, కార్మిక ప్రజలు తుపాకీ లేకుండా పోరాటం చేసి గెలిచిన సంఘటనలు ఎన్నో ఉన్నాయ్. కానీ ఈ విధమైన వీరి పోరాటాల వలన గిరిజనుల అభివృద్ధి కీ వారే అడ్డుకట్ట వేసినట్టు అవుతుంది.ప్రస్తుత కాలంలో అభివృద్ధి జరగాలంటే చట్టపరంగా ఎదురకోవడం వలన ఎంతో మందికి న్యాయం చేసిన వారిగా నిలుస్తారు.ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాలకు, రాజ్యాంగానికి వ్యతిరేకంగా అజ్ఞాత పోరాటాలు మంచివి కావు అనేది ప్రస్తుత మాట.

మాటల ముచ్చట్లు

కొందరి మాటలు
చినుకులై రాలుతాయి
అమృతమై పారుతాయి
తేనెచుక్కలై చిందుతాయి

కొందరి మాటలు
పువ్వుల్లా పూస్తాయి
పొంకాలు చూపుతాయి
పరిమళాలు చల్లుతాయి

కొందరి మాటలు
ఇంపుగా ఉంటాయి
సొంపుగా వినిపిస్తాయి
కమ్మగా తోస్తాయి

కొందరి మాటలు
సామెతలవుతాయి
హితములవుతాయి
ఉదాహరణలవుతాయి

కొందరి మాటలు
ఆటపట్టిస్తాయి
పాటపాడిస్తాయి
నాట్యంచేయిస్తాయి

కొందరి మాటలు
తూటాలు ప్రేలుస్తాయి
మంటలు పుట్టిస్తాయి
ద్వేషాన్ని రగిలిస్తాయి

కొందరి మాటలు
వ్యర్థమనిపిస్తాయిజి
అర్థంలేదనిపిస్తాయి
స్వార్థాన్నితెలుపుతాయి

కొందరి మాటలు
తక్కువగుంటాయి
ఎక్కువభావాన్నితెలుపుతాయి
నోర్లలోనానుతాయి

కొందరి మాటలు
తియ్యగుంటాయి
తెలివిగుంటాయి
తలల్లోనిలుస్తాయి

కొందరి మాటలు
గుర్తుపెట్టుకుంటాము
ప్రయోగిస్తుంటాము
ప్రచారంచేస్తుంటాము

కాటావేసి మాటలు
సమయానుకూలంగా వాడాలి
సంశయానికి తావులేకుండా
చూడాలి
సూటిగా శ్లేషలేకుండా
ప్రయోగించాలి

మాటలు మంచివైతే
నోరుకు విలువస్తుంది
ఊరు బాగుంటుంది
పేరు వస్తుంది

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం

సావిత్రి బాయి పూలే
ఆరని ఒక అక్షర దీపం..?

ఆమె
ఒక అక్షరదీపం...
ఆమె
ఒక జ్ఞాన జ్యోతి...
ఆమె ఒక వెలిగే వెన్నెల...
ఆమె
ఒక చల్లని చదువులతల్లి..!

ఆమె...
బడిబాటలో ఒక బాటసారి...
ఆమె ఒక తొలి
మహిళా ఉపాధ్యాయురాలు...
ఆమె ఒక సాక్షాత్తు సరస్వతి మాత..!

ఆమె
జ్ఞాన సముద్రంలో
పుణ్యస్నానాలు చేసిన పుణ్యమూర్తి..!
విజ్ఞాన జ్యోతిని చేపట్టి
విజయశంఖారావం పూరించిన వీరనారి..!

సనాతన వైదిక ధర్మాలను
కఠినమైన కట్టుబాట్లను మూటకట్టి
విద్యాగంగలో విసిరిన ఉద్యమకారిణి..!

నాటి సమాజంలోని
మూఢాచారాలను అంధవిశ్వాసాలను
మట్టుపెట్టిన మహిళా మణిదీపం...!

అగ్రవర్ణ ఆధిపత్యాన్ని
వర్ణవ్యవస్థను ఎదిరించి
తిరుగుబాటు బావుటా ఎగురవేసిన
మనువాదుల మంత్ర తంత్రాలను
ఎదిరించి సింహంలా పోరాడిన ధీరవనిత!

ఎన్ని ఎదురు దెబ్బలు తగిలినా...
ఎన్ని అడ్డంకులు అవాంతరాలొచ్చినా...
మొక్కవోని ధైర్యంతో దీక్షతో
భర్త...సంఘ సంస్కర్త...
మహాత్మ జ్యోతిరావు పూలే
సహకారంతో ఎదురీదిన...
ఎదురు తిరిగిన...సాహసి...
ఉక్కు మహిళ సావిత్రి బాయి పూలే...!

నాడు స్త్రీ జనోద్ధరణ కోసం...
సంఘంలోని అసమానతలపై
అలుపెరుగని పోరాటంచేసి
వర్గాలకు అభ్యున్నతికోసం
అణగారిన అణచి వేయబడిన
బడుగు బలహీన నిమ్నజాతి వర్గాల
వాడవాడల్లో విద్యాసంస్థలు స్థాపించి..!

విజ్ఞానపు విత్తనాలను వెదజల్లి
వారి చీకటిజీవితాల్లో వెన్నెలవెలుగుల్ని
నింపిన ఆరని అక్షర దీపం...
చల్లనితల్లి సావిత్రి బాయి పూలే...
ఆమె త్యాగాలు మరువక వారి
ఆశయ సాధనకు కృషి చేయడమే..మనం
ఆమెకర్పించే ఘనమైన నిజమైన నివాళి..!

రచన: కవి రత్న
సహస్ర కవి భూషణ్
పోలయ్య కవి కూకట్లపల్లి,
అత్తాపూర్ హైదరాబాద్

ట్రంప్ వలలో భారత్ మార్కెట్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వలలో భారత మార్కెట్ పడిపోయిందా? అనే పరిస్థితి దాపురించింది. రెండవసారి అమెరికా అధ్యక్షుడు అయిన డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ మార్కెట్లో మొత్తంగా తన ఆధిపత్యాన్ని కొనసాగించాలి, అనే పట్టుదలతో ఉన్నారు. అమెరికాలో ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నా సామాగ్రి వస్తువులపై ఇప్పటికే టారిఫ్ పెంచిన పరిస్థితి అలాగే అమెరికా నుంచి ఎగుమతి చేస్తున్న వాటిపై ఎగుమతికి సంబంధించి కూడా టారిఫ్ తానే నిర్ణయించే పరిస్థితి ఏర్పడింది. అంటే మన దేశంలో వచ్చే లాభాలు కూడా ఆయనకే చెందే విధంగా ఆయన దేశానికే లాభం జరిగే విధంగా ట్రంప్ మాట్లాడుతున్నారు. భారతదేశంతో కూడా ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్నట్లు చెబుతున్నారు.

ట్రంపు దుర్బుద్ధి పెరుగుతోంది.

డోనాల్డ్ ట్రంప్ దుర్బుద్ధి పెరుగుతోంది. ఇప్పటికే అమెరికాకు సంబంధించి టెస్లా లాంటి కార్లపై కూడా మనదేశంలో లాభాలు అధికంగా సాధించాలని భావిస్తున్నారు మరోవైపు టెస్లా కంపెనీ యజమాని అయిన ఎలాంటి మాస్క్ కు చెందిన స్టార్ లింక్ సాఫ్ట్వేర్ ని కూడా ఇక్కడి ఇండియాకు చెందిన మిట్టల్, అంబానీలకు చెందిన ఎయిర్టెల్ జియో నెట్వర్క్ లతో ఒప్పందం చేసుకున్నాడు. ఇప్పుడు ఈ ముగ్గురు కుబేరులు ఇండియాలో శాటిలైట్ ద్వారా స్టార్ లింకును మన దేశంలో ప్రవేశపెట్టనున్నారు. మొత్తానికి ఇందులోనూ ట్రంప్ మాట చెల్లుబాటు అయినట్లు చాలా స్పష్టంగా కనబడుతున్నది నిజానికి ఇప్పుడున్న నెట్వర్క్ తో మనకి ఏమి ఇబ్బంది లేదు దీనివల్ల చౌకగా మనకు ఇంటర్నెట్ తదితర సౌకర్యాలు లభిస్తున్నాయి అయితే స్టార్ లింక్ అయితే వెరీ కాస్ట్లీ అనేది జగమెరిగిన సత్యం మరి ఈ విషయంలో ఏం చేస్తారో చూడాలి మొత్తానికి వ్యాపార రంగంలోనూ మన దేశంలో తన ముద్రను వేసుకోవాలని ట్రంప్ భావిస్తున్నారు ఇప్పటికే అమెజాన్ ,టెస్లా, బ్లాక్ స్టోన్ లాంటి పదిహేను కంపెనీలు మన దేశంలో వివిధ రంగాల్లో ఎప్పుడూ ప్రవేశించాయి. చిన్నచిన్న వ్యాపారులు వీరి కారణంగా దారుణంగా దెబ్బ తిన్నారు. కరోనా సందర్భంగా పడ్డ బాధల నుంచి ఇంకా వారు బయటపడలేదు మరోవైపు వ్యాపార రంగంలోనూ విదేశీ మల్టీ నేషనల్ మొత్తంగా మన వద్ద ఉద్యోగాలు ఇస్తామని రకరకాల మాటలు చెప్పి చౌకగా వస్తువులను అందించి మభ్యపెట్టి ఇప్పుడు ఆధిపత్యమే సాధించాలని భావిస్తున్నాయి. ఈ కామర్స్ వల్ల దారుణమైన పరిస్థితులు భవిష్యత్తులో ఉంటాయని గతంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెజాన్ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో పాల్గొని స్పష్టం చేయడం జరిగింది వారు చెప్పినంతగా ఉద్యోగాలు ఏమి కల్పించలేదని కూడా ఆయన పేర్కొన్నారు. ఇది గత సంవత్సరం ఆగస్టులో ఆయన పేర్కొనడం జరిగింది.

22 కోట్ల ఉద్యోగాలు ఏవి? మోడీజీ.

భారతదేశంలో ఉపాధి అవకాశాలు కల్పించడంలో గత 11 ఏళ్లలో బిజెపి ఎన్డిఏ ప్రభుత్వం వైఫల్యం చెందింది సంవత్సరానికి రెండు కోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోనికి వచ్చిన బిజెపి కనీసం ఈ 11 సంవత్సరాల లో ఇవ్వాల్సిన 22 కోట్ల ఉద్యోగాలలో కనీసం,కోటి ఉద్యోగాలను కూడా ఇవ్వలేదు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాటలకు చేతలకు చాలా తేడా కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికా వలలో పడిపోయి ఈస్ట్ ఇండియా పరిస్థితి ఎక్కడ తీసుకుని వస్తారు. అని ప్రతి ఒక్కరూ ఆందోళన చెందుతున్నారు. వ్యాపార వాణిజ్య సంస్థలు అన్నిటినీ తన గుప్పిట్లో పెట్టుకుని ప్రపంచ దేశాల మీద ఆధిపత్యం చెలాయించడమే అమెరికా అధ్యక్షుడు ట్రంపు ఉద్దేశంగా చాలా స్పష్టంగా కనిపిస్తున్నది.

మీడియం, స్మాల్ వ్యాపారులు అవుట్

స్మాల్ అండ్ మీడియం వ్యాపారం దాదాపు జిఎస్టి, ఇతర పన్నులు, నోట్ల రద్దు, సందర్భంగా నే సగానికి పైగా భారత దేశంలో దెబ్బతినడం జరిగింది వారు కోల్కొనే పరిస్థితి కూడా లేదు. ఉద్యోగాలు లేవు. ఉన్న ప్రైవేటు చిన్నాచితక ఉద్యోగాల లో వేతనాలు చాలా తక్కువ, కనీసం 20, వేల రూపాయలు జీతం కూడా లేదు. పదివేలకు కూడా బీటెక్ చేసిన వారు ఉద్యోగం చేసే పరిస్థితి మన దేశంలో ఉంది. ఆర్బిఐ రిపోర్టు ప్రకారం తమ హయాంలో మూడేళ్లలో ఎనిమిది కోట్ల ఉద్యోగాలు కల్పించామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెబుతారు. అసలు ఉద్యోగాలు ఎక్కడ భర్తీ చేశారు. ఎప్పుడెప్పుడు చేశారు. ఏ ఏ ఖాళీలను భర్తీ చేశారు. లెక్కలేదు అంతా గాలి మాటలు ఆర్బిఐ రిపోర్టు ఇవ్వడం ఏంటి? అన్ని ఉద్యోగాలు కల్పించామని ప్రధానమంత్రి గాలికి చెప్పడం ఏమిటి? మరో దిక్కు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అసలు అమెజాన్ ఉద్యోగాలు ఏమి ఇవ్వలేదు. ఈ కామర్స్ వల్ల భారీ నష్టం జరిగింది, అని పేర్కొంటారు. ఎవరు చెప్పింది నిజం.

70 మంది దాకా ఆత్మహత్యలు చేసుకున్నారు.

గుజరాత్‌లో డైమండ్ వ్యాపారం దారుణంగా దెబ్బతిన్నది. 70 మంది వరకు అక్కడ ఉద్యోగాలు కోల్పోయి ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి ఉన్నది. క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ పేరిట దేశంలోని వ్యాపారాన్ని దెబ్బతీసి విదేశీ వ్యాపారానికి చోటు కల్పించే పరిస్థితిని భారత ప్రభుత్వం కల్పించింది. తనిఖీల, క్వాలిటీల పేరిట మన వ్యాపారుల మీద ఒత్తిడి, వారికి లోపాయికారీ వెసులు బాటు. దీనిని ఏమంటారు. మన వేలితో మన కంటిని పొడవడం అంటే ఇదే మరి. అమెరికా కోసం ఇండియన్ మార్కెట్ ఓపెన్ చేయాలి.

వజ్ర వ్యాపారం కుదేలు.

ఇది ప్రస్తుతం మన పాలకుల పరిస్థితి 2023 డిసెంబర్లో పెద్ద ఎత్తున డైమండ్ వ్యాపారానికి సంబంధించిన కాంప్లెక్స్ ను గుజరాత్ లో ప్రారంభించడం జరిగింది. ప్రధానమంత్రి ఎంతో ఆర్భాటంగా ఈ ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఇక్కడ 4200 ఆఫీసులు ఉండేవి. ఇప్పుడు కేవలం 150 మాత్రమే మిగిలాయి.మిగతాయాన్ని మూతపడ్డాయి 3 లక్షల మంది కార్మికులు వజ్ర వ్యాపారంలో పనిచేస్తుండే వారు! లక్షన్నర డైమండ్ కట్టర్స్ ఉండేవారు ఇందులో లక్షకు పైగా ఉద్యోగాలు కోల్పోయారు. కట్టర్స్ పరిస్థితి మరి దారుణంగా ఉంది. లాభాల సంగతి పక్కన పెడితే బతుకుతెరువు లేక ఇతర చిన్న చిన్న పనులు చేసుకుంటూ ప్రధానమంత్రి గతంలో చెప్పినట్టు పకోడాలను అమ్ముకు

తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి రైతులకు నీరు అందేనా..?

- ఎండిన పంటను చూసి ఏడుస్తున్న రైతన్న
- లక్షల్లో అప్పులు చేసి పంటేస్తే ఎండిపోయిన వరి

తెలంగాణ తెచ్చుకున్నదే నీళ్ల, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం కోసం ఈ నాలుగింటిలో అత్యంత ప్రధానమైంది నీళ్లు ఆ నీళ్లకు సంబంధించి పెద్ద ఎత్తున వాడుకోవడానికి అవకాశం ఉన్న నది గోదావరి. ఈ గోదావరి నది నుంచి వృథాగా సముద్రంలో కలుస్తున్న నీటిని దశాబ్దాలుగా కరువు ప్రాంతాలుగా ఉన్న జనగామ పరిసర ప్రాంతాలకు నీళ్లు తీసుకొని వచ్చి ఇక్కడ కరువు కాటకాలు లేకుండా చేయాలని ఒక సంకల్పంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాన్నాల లక్ష్మయ్య నీటిపారుదల శాఖామంత్రిగా, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేర్యాల ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తలపెట్టిన జలయజ్ఞంలో అతి ముఖ్యమైన ప్రాజెక్టు దేవాదుల ఎత్తిపోతల పథకం.

చేర్యాల, మార్చి 17 (జనంసాక్షి) : దేవాదుల ప్రాజెక్టుతో ఈ ప్రాంతానికి నీళ్లు తీసుకుని రావాలని దశాబ్దకాలం పాటు అనేకమంది రాజకీయ నాయకులు పోరాటం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం ఆనాటి ముఖ్యమంత్రులను కలిశారు. పెద్ద ఎత్తున దరఖాస్తులు ఇచ్చారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కు 1984-85లో దరఖాస్తులు ఇచ్చారు. చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా దాదాపు 6 లక్షల ఎకరాలకు సాగు నీళ్లు అందించే ప్రాజెక్టు. వరంగల్, నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో కరువుకాటకాలతో అల్లాడిపోయే ప్రజానీకానికి నీళ్లు ఇచ్చే గొప్ప ప్రాజెక్ట్ ఇది. దీనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి కట్టడం కూడా పూర్తిచేసింది. అందులో భాగంగా 5 లిఫ్ట్ పాయింట్లు పెట్టడంతో పాటు అదనంగా 6 రిజర్వాయర్లను నిర్మించారు. అందులో భాగంగానే పది చిన్నచిన్న పాత చెరువులైన భీమ్ లింగాపూర్, రామప్ప, సాలివాగు, నగరం, పులిగుర్తి, ధర్మసాగర్ చెరువులు నీటి సామర్థ్యం పెంచడంతో పాటు గండి రామారం, బొమ్మకూర్, తపాస్ పల్లి, జల్లగూడెం, చెట్టకోడూర్, అశ్వరావు పల్లి, ఘన్ పూర్ వంటి కొత్త ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేశారు. గోదావరి, కృష్ణా బేసిన్ లను వేరు చేసేలా సముద్రమట్టానికి 630 మీటర్ల అత్యంత ఎత్తయిన ప్రదేశంలో తపాస్ పల్లి వద్ద రిజర్వాయర్ నిర్మించారు. రిజర్వాయర్లలో నీరు లేకపోవడమా..? అధికారుల ముందు చూపు లేకపోవడమా..? రాజకీయ కారణాలే కారణమా అర్థం కాని పరిస్థితి.

తపాస్‌పల్లి రిజర్వాయర్ వివరాలు..

దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా కొమురవెల్లి మండలం తపాస్ పల్లి వద్ద 0.33 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ ను నిర్మించారు. దీని ఆయకట్టు 82 వేల ఎకరాలు ఈ రిజర్వాయర్ ఎడమ కాల్వ ద్వారా చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, కొండపాక మండలాల్లో 35 వేలు, కుడి కాల్వ ద్వారా కొమురవెల్లి, చేర్యాల, బచన్నపేట మండలాల్లోని 48 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. రెండు ప్రధాన కాల్వల నుంచి 12 డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ ద్వారా సాగునీటిని విడుదల చేస్తారు.

ప్రధాన సమస్య..

జనగామ జిల్లా బొమ్మకూరు రిజర్వాయర్ నుండి తపాస్‌పల్లి రిజర్వాయర్ కి నీటిని భారీ మోటర్ ఎత్తిపోయల్సి ఉన్న ప్రస్తుతం అక్కడ నీరు డెడ్ స్టోరేజ్ కి చేరడంతో నీటిని తరలించే పరిస్థితి లేదు. కొన్ని రోజుల క్రితం తపాస్ పల్లి రిజర్వాయర్ లోకి నీటిని రెండు రోజులపాటు నీటిని ఇతర ప్రాంతాలకు తరలించడంతో చేర్యాల సబ్ డివిజన్ పరిధిలోని గ్రామాలకు సాగునీరు లేని పరిస్థితి ఏర్పడింది.

పూర్తికాని కాల్వ, టన్నెల్ పనులు..

గత బీఆర్ఎస్ హయాంలో 330 కోట్లకు మల్లన్న సాగర్ నుండి కొండపాక, కొమురవెల్లి మండలాలలో దాదాపు కిలోమీటర్ల మేర కెనాన్, టన్నల్ ద్వారా గోదావరి జలాలను తరలించడానికి ప్రణాళికలు రూపొందించింది. ఈ పనులకు సంబంధించి కొంతమేర పనులు, భూసేకరణ, పరిహారం సమస్యలు తేలకపోవడంతో రెండు సంవత్సరాలుగా పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న విధంగా ఉన్నాయి. ఈ పనులు పూర్తయి ఉంటే మల్లన్న సాగర్ నుండి తపాస్ పల్లి రిజర్వాయర్ కు నీళ్లు వచ్చే అవకాశం ఉండేది.

నీటి ఎద్దడికి మరో కారణం

గత సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గం వద్ద కాలువ దార నీటిని విడుదల చేసి తన నియోజకవర్గానికి దాదాపు 40 రోజులపాటు నీటిని తరలించారు. 40 రోజులపాటు బొమ్మకూరు రిజర్వాయర్ నుండి వచ్చిన నీరు తపాస్ పల్లి రిజర్వాయర్లో నీటి నిలువ ఉండి ఉంటే నీటి ఎద్దడి పరిస్థితి వచ్చేది కాదు.

నీటి ఎద్దడిపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సమీక్ష

చేర్యాల ప్రాంతంలోని రైతులు పడుతున్న ఇబ్బందులను ఈ ప్రాంత నాయకులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లడంతో ఎంపీ తపాస్ పల్లి రిజర్వాయర్ దగ్గరికి వచ్చి సందర్శించి అధికారులతో మాట్లాడి తక్షణమే రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి అధికారులకు సూచించారు. దూల్మిట్ట మండలంలో రైతుల పడుతున్న ఇబ్బందులను మాజీ జడ్పిటిసి గిరికొండల్ రెడ్డి ఎంపీ దృష్టికి తీసుకెళ్లడంతో రంగనాయక సాగర్ కాల్వ డి 10 కాలువ నుండి తాత్కాలికంగా పైపులైను వేసి సాగునీటిని తపాస్‌పల్లి రిజర్వాయర్ డి3 కెనాల్‌లోకి మళ్లించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వివరించారు. వెంటనే స్పందించిన మంత్రి అధికారులకు నీటిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు పనులు చేస్తున్న సమయంలో నంగునూరు మండల రాజకీయ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు రాజకీయ నాయకులను, రైతులను పని జరుగుతున్న స్థలానికి పంపించి అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీనితో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడేలా చేశారు. డి3 కెనాల్ లోకి మీరు వస్తే కమలాయపల్లి తో పాటు దానంపల్లి, అర్జున్ పట్ల, ఆకునూరు, లింగాపురం గ్రామాలలో దాదాపు 6 ఎకరాల నీరు అందే అవకాశం ఉండి రైతులకు కొంతవరకు ఉపశమనం పొందేవారు.పరిస్థితులు రోజు రోజుకు దిగజారుతుండడంతో తపాస్ పల్లి రిజర్వాయర్ సమీపంలోని రైతులు డెడ్ స్టోరేజీ నీళ్లను పైప్ లైన్లు వేసుకుని తోడుకుంటూ వరి పంటను రక్షించుకునే ప్రయత్నాలు చేస్తుంటే,మరికొందరు రైతులు నీళ్ల ట్యాంకర్లతో పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. సీజన్ ప్రారంభానికి ముందే తపాస్ పల్లి రిజర్వాయర్ లో నీళ్లు నిల్వ చేసి అవసరమైన సయయంలో విడుదల చేస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షల్లో అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి వేసిన వరి కండ్ల ముందే ఎండిపోతుంటే మనసు చంపుకొని ఎండిన పంటను పశువులకు మేతగా మారుస్తున్నారు. కండ్లముందే ఎదిగిన కొడుకు చేజారిపోయినట్టు చేతికొచ్చే పంట ఎండిపోతుంటే ఏమీ చేయని పరిస్థితిలో రైతులు దుఃఖిస్తున్నారు.

సాగునీరు అందించి మమ్మల్ని ఆదుకోండి

అప్పులు తీసుకొచ్చి లక్షల్లో పెట్టుబడులు పెట్టి వరిపంట వేస్తే సమయానికి నీళ్లు అందక పంటలు ఎండిపోతే ప్రాణం పోయినట్లు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు, అధికారులు రైతుల కోసం ఆలోచిస్తే కరువు కాటకాలు వచ్చేవి కావు ప్రభుత్వం అధికార యంత్రాంగం స్పందించి తక్షణమే సాగునీరు అందించి మిగిలిన పంటైన చేతికి వచ్చేటట్లు చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులు నంగి కనకయ్య, పొడల హరికృష్ణపటేల్

త్వరలో నీటిని విడుదల చేస్తాం

జనంసాక్షి వివరణ కోరగా త్వరలోనే నీటిని విడుదల చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని తెలిపారు.

ఆంజనేయులు, దేవాదుల డీఈ చేర్యాల

వరి పొలాలను సందర్శించిన ఏఈఓ శివకుమార్

కోహెడ, మార్చి 17 (జనం సాక్షి) : మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ పలు పంట పొలాలను పరిశీలించారు. అనంతరం ఏ ఈ ఓ మాట్లాడుతూ వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా గమనించి దీనివల్ల వరి లో తెల్లకంకులు వస్తున్నాయని చెప్పారు. కాండం తొలుచు పురుగు నివారణకు రైతులు క్లోరాంథానిలిప్రోల్ 10%ం లాందాకక్లోతేరిన్ 5% 100 మీలి/ఎకరానికి లేదా ఐసోసైక్లోసిరం 120మీలి/ఎకరానికి లేదా టెట్రానిలీప్రోల్ 100మీలి/ఎకరానికి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

కూలీలకు కనీస వసతులు కల్పించండి

- కార్యదర్శులను ఆదేశించిన ఎంపీడీవో కృష్ణయ్య

ఉర్కొండ, మార్చి 17 (జనం సాక్షి) : మండలంలోని గుడిగానిపల్లి గ్రామంలో రైతు పొలంలో జరుగుచున్న అభివృద్ధి పనులను మండల ఎంపీడీవో కృష్ణయ్య పరిశీలించారు. కూలీలకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలం దృశ్య కనీస వసతులైన నీడ కొరకు షేడ్ నెట్, త్రాగుటకు మంచినీళ్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ సమకూర్చుటకు గ్రామ పంచాయతీ కార్యదర్శికి సూచించడం జరిగింది. తదుపరి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలు ప్రధానోపాధ్యాయులు గారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. తదుపరి గుడిగానిపల్లి, మాదారం, రాచాలపల్లి గ్రామ నర్సరీలను సందర్శించడం జరిగింది. నర్సరీ నిర్వహణను క్రమపద్ధతిలో చేపట్టుటకు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్‌కు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్శనలో లక్ష్మణ్(ఎంపీఓ), నర్సింహా (ఏపీఓ), రోజా (టి. ఏ.), రాంచంద్రయ్య, కృష్ణయ్య పంచాయతీ కార్యదర్శులు, వెంకటయ్య, బాలరాజ్ ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొనడం జరిగింది.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 17 (జనం సాక్షి) : ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 9 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతు చట్ట ప్రకారం పరిశీలించ వలసిందిగా సిఐ, ఎస్సైలకు సూచించారు.ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానేపరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. ఏలాంటి ఆవేశాలకు లోనుకారదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఒకవేళ ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారం ఫిర్యాదుదారులకు ఫోన్ ద్వారా తెలియజే యాలని ఎస్పీ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వ ర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నా లజీ పెరుగుతున్నందున సైబ ర్ నేరాలు కూడా పెరుగుతు న్నాయనీ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమ యంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచా రం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 17 (జనం సాక్షి) : ప్రజా వాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్య క్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 30 ఫిర్యాదులు అందాయి.జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు కు విన్నవిస్తూ అర్జీలు సమర్పిం చారు.కాగా, అర్జీలను పెండిం గ్ లో పెట్టకుండా ఎప్పటిక ప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడి సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం,ఆర్. డి. ఓ. రాంచందర్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో ఉద్రిక్త వాతావరణం

- విద్యార్థుల అరెస్ట్

ఓయూ, మార్చి 17 (జనం సాక్షి) : ఓయూలో నిరసనలు, ఆందోళనలు నిషేధిస్తూ ఉత్తర్వుల పై సర్కులర్ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని అన్ని విద్యార్థి సంఘాల డిమాండ్ ఓయూ విసీ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ఎత్తున ర్యాలీ ,ర్యాలీలో పాల్గొన్న ఐక్య విద్యార్థి సంఘాలు.ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద విద్యార్థుల సంఘాల నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల అరెస్టు. చేసిన స్థానిక పోలీస్ స్టేషన్లో లకు తరలించారు. ర్యాలీకి ఎలాంటి అనుమతి లేకపోవడం వల్లనే అడ్డుకున్నం అన్న పోలీసులు.

రైతులపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

- 448 రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ధ్వజం

వనపర్తి, మార్చి 17 (జనంసాక్షి) : కెసిఆర్‌ను నిత్యం నిందించడం తప్పా కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులను,ప్రజలను ఆదుకోవాలన్న ధ్యాస, స్పృహ,చిత్తశుద్ధి లేదని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం తండాలో కరెంట్ కోతలతో సరియైన నీళ్ళు లేక గిరిజన రైతు జూలనాయక్ వేసిన 3ఎకరాల్లో ఎండిపోయిన పంటను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించారు. పంట నష్టాన్ని చూసి చలించిపోయారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సాగునీళ్ళు లేక,కరెంట్ కోతలతో రైతాంగం తల్లడిల్లి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.పంట పెట్టుబడి రైతుబంధు కింద సాయం అందక రైతులు అరిగోస పడుతుంటే పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. 3 ఎకరాలకు రైతు బంధు ఇచ్చామని ప్రభుత్వం చెప్పడం బూటకమని, ఇందుకు జులనాయక్ నిదర్శనమని అన్నారు. 3ఎకరాల లోపు భూకమతాలు ఉన్న రైతులకు కె.సి.ఆర్ రైతు బంధు ఇస్తే 67లక్షల 30వేల ఎకరాల రైతులు లబ్ధి పొందారని గుర్తు చేశారు. ప్రభుత్వము 3ఎకరాలకు రైతు బంధు ఇచ్చామని అంటున్నదని , వాళ్ళ లెక్కల ప్రకారమే 58లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇస్తే మిగతా 9లక్షల 30వేల ఎకరాలకు వివిధ కారణాలతో రైతు బంధు ఎగ్గొట్టినారని అని అన్నారు.వరి పైరు ఎండిపోయి ఆర్థికంగా నష్టపోయిన గిరిజన రైతు జూలా నాయక్ కుమారుడు హైదరాబాద్ లో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుండగా , ప్రభుత్వం ఫ్రీ బస్సు పథకంతో అతని బ్రతుకు రోడ్డుమీద పడిందని , భార్యతో కలసి వరి సాగు చేస్తే కరెంట్ కోతలతో ఎండిపోయిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల దీనస్థితి ఈ విధంగానే ఉందని, ప్రభుత్వం ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆర్థికమంత్రి,కరెంట్ మంత్రి,వ్యవసాయ మంత్రి సమన్వయంతో పనిచేసి ఉంటే 448 మంది రైతుల ఆత్మహత్యలు జరిగేవా,లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయేవా అంటూ దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం,ధర్మా నాయక్,కృష్ణా నాయక్, చిట్యాల రాము, చంద్రశేఖర్,నారాయణ్ నాయక్, టీక్య నాయక్, రూప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన

- తాగునీరు, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి
- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్

తాండూరు, మార్చి 17 (జనం సాక్షి) : సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు సోమవారంప్రజలకు తాగునీరు డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలని నిరసన తెలిపారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే. శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో పెట్టుకుని ప్రజలకు త్రాగునీరు సమస్య పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా ఎండాకాలం కావాడంతో డ్రైనేజ్ లో పెరుకు పోయిన వ్యర్తాలతో దుర్గం దప్పు వాసన వెలుగుతుందని తెలిపారు. విద్యుత్ దీపాల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇందిరానగర్ 2వ వార్డ్‌లో త్రాగునీరు డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వార్డులో ప్రజలకు కోసం త్రాగునీరు కోసం కొత్తగా బోరింగ్ వేయించాలని మంచినీటి, డ్రైనేజ్ పరిష్కరించాలని ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాజు, సురేష్ , 2 వ వార్డు ప్రజలు నారాయణ, లక్ష్మి, గిరమ్మ, రేణుకు, ఇంతియాజ్ మహిళలు పాల్గొన్నారు.

ప్రణాళిక ప్రకారం చదవండి

వీపనగండ్ల, మార్చి 18 (జనం సాక్షి) : వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు రఘు మాట్లాడుతూ చదువు సంస్కారం నేర్పిస్తుందని చదువు అనే ఆయుధంతో జీవితాన్ని బంగారు భవిష్యత్తుగా మార్చుకోవాలని సలహా ఇచ్చారు. సమయాన్ని వృధా చేసుకోకుండా విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదువుతూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా నాయకులు నాగిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, సంపత్ రావు పల్లి, సంగినేనిపల్లి, తూముకుంట ఉపాధ్యాయులు, సి అర్ పి నాగరాజు పాల్గొన్నారు. ఈ పాఠశాలలో పనిచేస్తూ పదవి విరమణ పొందిన దూరెడ్డి కొండారెడ్డి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందించారు. విద్యార్థులు తమ ప్రతిభను కనబరుస్తూ సాంస్కృతి కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ నెలలో 10 వ తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

ప్రజల ఫిర్యాదులను చట్టపరంగా పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల నడిగడ్డ, మార్చి 17 (జనంసాక్షి) : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారము గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అధికారులను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశించారు. గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 10 ఫిర్యాదులు వచ్చావని, డిఎస్పి వై.మొగులయ్య, ఆయా సర్కిల్ అధికారులు సమక్షంలో స్వీకరించి అధికారులు తగు సూచనలు ఇవ్వడంతో పాటు ఆయా పోలీస్ స్టేషన్లో అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని పోలీస్ అధికారులు సిబ్బంది పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వినతులు, ఫిర్యాదులు స్వీకరించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్లైన్లో పొందపరుస్తూ ఏ మేరకు పరిష్కారమయ్యాయి. ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని జిల్లాఎస్పీ తెలియజేశారు.

ఇష్టారాజ్యంగా ఇటుక బట్టీలు

- వ్యవసాయ భూములను వ్యవసాయేతర పనులకు వినియోగం
- ఎలాంటి పన్ను కట్టని వ్యాపారులు
- కార్మికులకు దక్కని భరోసా
- సమస్యల్లో పలు గ్రామాల పరిస్థితులు

మేడ్చల్ జిల్లా కీసర మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టిల వ్యాపారం జోరుగా సాగుతోంది. ఎండాకాలం సమీపించడంతో ఇటుకల వ్యాపారం మొదలైంది ఇతర రాష్ట్రాల నుండి కూలీలను తీసుకువచ్చి కనీస నిబంధనలు పాటించకుండా యదేచ్ఛగా వ్యాపారం కొనసాగించడం పలు సమస్యలకు దారితీస్తోంది కనీసం అధికారులు అక్రమ ఇటుక బట్టీల వైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది.

కీసర, మార్చి 17 (జనం సాక్షి) : వేసవికాలంలో ఇళ్ళ నిర్మాణాలు ఎక్కువ జరగడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ళ నిర్మాణాలకు అధికంగా ఇటుకలను వాడుతున్నారు. దీంతో వీటికి మంచి గిరాకీ ఉంది ఈ నేపథ్యంలో మండలంలోని చీర్యాల, తిమ్మాయిపల్లి, యాదగిరి పల్లి, కీసర చుట్టూ పక్కల గ్రామాలు భారీ స్థాయిలో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పచ్చని పంట పొలాల మధ్య ఇటుకలు తయారు చేయడం వల్ల పక్కనే ఉన్న పంటలకు నష్టం వాటిల్లుతుందని పలువురు రైతులు వాపోతున్నారు. తిమ్మాయి పల్లిలో రోడ్డు పక్కనే బట్టీలకు నిప్పు పెట్టడంతో రోడ్డు మొత్తం పొగతో నిండుతుంది దీంతో ఆ దారిలో వెళ్లే ప్రాణికులకు పలు సమస్యలు తలెత్తుతున్నాయి.

వ్యవసాయేతర పనులకు వినియోగం చెయ్యడం విడ్డూరం

భూ పరిరక్షణ చట్టం ప్రకారం వ్యవసాయానికి పనికిరాని భూముల్లోనే ఇటుక బట్టీలు నిర్వహించాలి కానీ గ్రామీణ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా పచ్చని పంట పొలాల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేస్తున్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అధికారులకు మామూలు చెల్లించి అడ్డదారినా బట్టీలు నిర్వహిస్తున్నారని విమర్శలు లేకపోలేదు మండల కేంద్రానికి గ్రామాలకు కూతవేటు దూరంలో ఈ వ్యవహారం ఏదేచ్ఛగా కొనసాగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆరోపణలు ఉన్నాయి. శివారు ప్రాంతాల్లో పచ్చని పొలాల పక్కన ఇటుక బట్టీలు నిర్వహిస్తుండడంతో ఆ ప్రభావం పంట పొలాల పై పడి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అనుమతులు లేకుండా వ్యాపారం

వ్యాపారులు నిబంధనలను ఉల్లంగించినప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతూ ఇటుకలను చేయడానికి అవసరమైన మట్టిని ప్రభుత్వ భూముల నుండి రైతులు సేద్యం చేస్తున్నా భూముల నుండి వాగులు చెరువుల పక్కన నుండి సేకరిస్తున్నారు. ప్రభుత్వానికి ఎలాంటి రాయల్టీ చెల్లించడం లేదు ఇటుక బట్టీల దందా యదేచ్ఛగా కొనసాగుతుంది అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కీసర మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లో బట్టీలు పుట్టుక వస్తూనే ఉన్నాయి.

కార్మికులకు దక్కని భరోసా

ఇటుక బట్టీలలో కార్మికులకు ఇలాంటి భరోసా లేకుండా పోయింది ఒడిస్సా, మహారాష్ట్ర, బీహార్ వంటి రాష్ట్రాల నుండి తక్కువ డబ్బులకు తీసుకువచ్చి పని చేయించుకుంటున్నారు. కొంత డబ్బు వారికి అడ్వాన్స్ గా ఎరవేసి తక్కువ రూపాయలకు పనిచేయించుకుంటున్నారు. నిబంధనల ప్రకారం పనిచేసే ప్రతి కార్మికుడికి, కార్మికురాలికి బ్యాంకు ఖాతా తీయాలి ఏకమైతే పనిచేస్తారో అక్కడ రేకులతో వారికి తాత్కాలికంగా నివాసాలు ఏర్పాటు చేసి, అన్ని వసతులు కల్పించాలి. కార్మికుల పిల్లలకు చదువు దూరం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ మండలంలోని ఏ ఒక్క ఇటుక బట్టీలో నిబంధనలు అమలు కావడం లేదన్న విమర్శలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇటుక బట్టీల వ్యాపారంపై అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

వనపర్తి మున్సిపాలిటీపై న్యాయవిచరణ జరపాలి

- అవినీతికి అడ్డగా మున్సిపాలిటీ
- చెయ్యి తడుపుతే తప్ప పనులు కావు
- కుంటుపడిన అభివృద్ధి ఎక్కడ చూసినా పారిశుద్ధ్య లోపం
- బిజెపి రాష్ట్ర నాయకుడు మున్నూరు రవీందర్ ఆరోపణ

వనపర్తి క్రైమ్, మార్చి 17 (జనంసాక్షి) : ఉమ్మడి జిల్లాలో అతిపెద్ద మున్సిపాలిటీగా అవతరించిన వనపర్తి మున్సిపాలిటీలో 33 వార్డుల్లో పారిశుద్ధంతోపాటు ఇంజనీరింగ్ పనులు లోపించి అస్తవ్యస్తంగా ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ ఆరోపించారు.10 సంవత్సరాల నుంచి వనపర్తి మున్సిపాలిటీలో జరిగిన అవినీతి అక్రమాల పైన న్యాయ విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.వనపర్తి మున్సిపాలిటీలో స్వీపింగ్ మిషన్ కొనుగోలులో జరిగిన భారీ కుంభకోణం బయటపెట్టాలని డిమాండ్ చేశారు, రోడ్లు శుభ్రం చేయడానికి కొనుగోలు చేసిన స్వీపింగ్ మిషన్ తుప్పు పట్టిపోతుందని, ప్రతి వస్తువు కొనుగోలు మున్సిపాలిటీలో జరిగిన ప్రతి అక్రమ బిల్లుల పైన వెంటనే విచారణ చేపట్టాలని వీటితోపాటు వనపర్తి మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో సహా చేతివాటం చెయ్యి తడపకుంటే పనులు చేయడం లేదని బహిరంగంగా విద సమస్యలపై మున్సిపాలిటీకి వస్తున్న ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని జననం మరణ ధ్రువీకరణ పత్రలతో పాటు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రజలను బెదిరిస్తూ బ్లాక్మెయిల్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు, ముఖ్యంగా మున్సిపాలిటీలో ఎక్కడ చూసినా పారిశుద్ధ్య పనులు లోపించి ఈగలు దోమలు అంటువ్యాధులకు ప్రజలు రోగాల పాడిన పడిన మున్సిపల్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీ అధికారులు ఇంటి పన్ను వసూలు, నల్ల బిల్లుల మీద వున్న శ్రద్ధ ప్రజా సమస్యలపై ఎందుకు లేదని ఆయన ప్రశ్నించారు. పై అన్ని విషయాలపై స్పందించకుంటే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వీటితోపాటు అనేక సమస్యల పైన రాజీలేని పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.

ఖరీదైన ఐఫోన్స్ స్మగ్లింగ్

- పది లక్షల రూపాయల విలువచేసే ఐఫోన్లు స్వాధీనం
- స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడ్డ ఐదుగురు మహిళలు

శంషాబాద్, మార్చి 17 (జనంసాక్షి) : విదేశాల నుంచి ఖరీదైన ఐఫోన్ మొబైల్ ఫోన్లను స్మగ్లింగ్ చేస్తూ ఐదుగురు మహిళలు పట్టుబడిన ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమవారం జరిగింది. ఎయిర్పోర్ట్ అవుట్ పోస్ట్ ఎస్ హెచ్ ఓ జే. బాలరాజ్ ఆధ్వర్యంలో స్పెషల్ ఆపరేషన్ నిర్వహించారు. స్మగ్లింగ్ సంబంధించిన వివరాలను శంషాబాద్ ఎసిపి కె. ఎస్. రావు మీడియాకు వెల్లడించారు. యూఏఈ లోని రాస్ అల్ ఖైమా నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి ఉదయం ఐదు మంది మహిళలు చేరుకున్నారు. విశ్వసనీయ సమాచారంతో ఎయిర్పోర్టులోని ఎగ్జిట్ వద్ద పోలీసులు నిఘా ఉంచారు. ఐదు మంది మహిళలు రిజ్వానా బేగం (37) సబాఖన్నం(24), ఓమర్ బేగం (60) సురియా ఖన్నం (55), లహియా ఉన్నిసా (55)లను అదుపులోకి తీసుకున్నారు. వారి బ్యాగేజిలను క్షుణ్ణంగా తనిఖీ చేయగా అందులో ఐఫోన్ లో టాప్ మోడల్ అత్యంత ఖరీదైన అయిన 10 ఐఫోన్ 16 ప్రో మాక్స్ గోల్డ్ కలర్ మొబైలను స్వాధీనం చేసుకున్నారు. విచారించిన పోలీసులకు మొబైల్లకు సంబంధించిన ధ్రువపత్రాలు వారి వద్ద లేకపోవడంతో స్మగ్లింపు పాల్పడుతున్నట్లుగా పోలీసులు ధ్రువీకరించారు.ఒక్కో మొబైల్ 90 వేల రూపాయలు ధర ఉందని అంచనా వారి వద్ద నుంచి 10 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మీడియాకు వివరాలను వెల్లడిస్తున్న శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్, అడిషనల్ ఎ సి పి రామ్ కుమార్ పాల్గొన్నారు.

ఎల్లాపూర్‌లో అంబేద్కర్ విగ్రహం స్వల్ప ధ్వంసం

నర్సాపూర్, మార్చి 17 (జనం సాక్షి) : నర్సాపూర్ మండలంలోని ఎల్లాపూర్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు స్వల్పంగా ధ్వంసం చేశారు,సోమవారం ఉదయం గ్రామ అంబేద్కర్ సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహం ను పరిశీలించి చూపుడు వేలు, అద్దాలు, చేతి పై ఘాట్లు ఏర్పడ్డాయని పోలీసులకు సమాచారం ఇచ్చారు.దీంతో నర్సాపూర్ ఎస్సై లింగం పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకొని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు. ఎల్లాపూర్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆయా సంఘాల నేతలు, సభ్యులు సందర్శించి మునుముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా బాధ్యులను గుర్తించి చట్టపరమైనచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసులను కోరారు.

ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యలు సత్వర పరిష్కారం

- జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల నడిగడ్డ, మార్చి 17 (జనం సాక్షి) : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డిఓ శ్రీనివాసరావులతో కలిసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యల పరిష్కారంలో జాప్యం చేయరాదు

- జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు
- జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 165 అర్జీలు

హైదరాబాద్, మార్చి 17 (జనంసాక్షి) : ప్రజావాణి సందర్భంగా ప్రజల నుండి వచ్చిన విన్నపాల పరిష్కారంలో జాప్యం చేయరాదని జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు అధికారులకు సూచించారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, వేణుగోపాల్, రఘు ప్రసాద్, చంద్రకాంత్ రెడ్డి అడిషనల్ సి సి గంగాధర్ పాల్గొని నగరం నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి విన్నపాలు స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించి అక్కడిక్కడే పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శివ కుమార్ నాయుడు మాట్లాడుతూ... నగర ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు విశేష కృషి చేయాలన్నారు. వ్యక్తిగత, సామాజిక సమస్యల పై ఎన్ని రోజుల్లో పరిష్కారం చేస్తారో అర్జీదారునికి లిఖిత పూర్వకంగా సమాధానం పంపించాలని అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 85 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 36, ట్యాక్స్ సెక్షన్ 12, ఇంజనీరింగ్ విభాగం 8, అడ్మినిస్ట్రేషన్, శానిటేషన్ విభాగాలకు మూడు చొప్పున, యు.సి.డి, ఎలక్ట్రికల్, అడ్వర్టైజ్ మెంట్, స్పోర్ట్స్ విభాగాలకు రెండు చొప్పున, సి.టి.ఓ, హెల్త్, లేక్స్, ల్యాండ్ అక్విజిషన్, ఎస్టేట్స్, వెటర్నరీ, ఆర్.టి.ఐ సిపిఆర్ఓ, హౌసింగ్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 7 ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 80 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్‌లో 31, సికింద్రాబాద్ జోన్ లో 20, శేరిలింగంపల్లి జోన్‌లో 20, ఎల్బీనగర్ జోన్ లో 4, చార్మినార్ జోన్‌లో 3, ఖైరతాబాద్ జోన్‌లో 2 అర్జీలు అందాయి. ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ సిసీపీ, ప్రదీప్, వాటర్ వర్క్స్ జిఎం సాయి రమణ, డిప్యూటీ సి ఈ పనస రెడ్డిహౌసింగ్, ఈ ఈ రాజేశ్వర్ రావు, పి వి రమణ రావు ఎస్ యన్ డి పి, ఈ ఈ వెంకటేశ్వర రావు ఏ ఈ ఈ బాలాజీ చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్, వాల్యూయేషన్ అధికారి మహేష్ కులకర్ణి, యు బి డీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,ఓఎస్ డి అనురాధ, ఏ ఎం సీ లు ఇతర శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి



శామీర్‌పేట్, మార్చి 17 (జనంసాక్షి) : తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవర యాంజాల్ లో సెంట్ మేరీస్ స్కూల్ లో సోమ వారంరోజు స్కూల్ కరస్పాండెంట్,ప్రిన్సిపల్ నీరజా మైకల్ అధ్యక్షతన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సి పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహారెడ్డి హాజరై మాట్లాడుతూ.. పదోవ తరగతి విద్యార్థులు శ్రద్ధతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు తీసుకొచ్చి పాఠశాలకు, తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్య క్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.10 వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు,ఫోటో జ్ఞాపకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

ఒకే పని రెండు శంకుస్థాపనలు

హయత్‌నగర్, మార్చి 17 (జనం సాక్షి) : ఈ నెల 12 వ తేదీ బుధవారం రోజున మన్సూరాబాద్ డివిజన్ పరిధి లోని పలు కాలనీ లలో స్థానిక ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమా లకు శంకుస్థాపన చేశారు. ముందు రోజు జీ.హెచ్.ఏం.సీ.అధికారులు వారికి సమాచారం ఇవ్వడం జరిగింది. అట్టి కార్యక్రమంలో వారు పాల్గొనలేదు. అదే శంకుస్థాపన కార్యక్రమం సోమవారం మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ పరిధి లోని చేయడానికి రావడం జరిగింది. అట్టి కార్యక్రమంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమం తెలపడానికి డివిజన్ నాయకులు జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి, ఇతర నాయకులు రావడం జరిగింది. కానీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి పోలీసులకు సమాచారం ఇచ్చి వారిని అడ్డుకున్నారు. దానిలో భాగంగా వీరన్నగుట్ట వద్ద జరిగే శంకుస్థాపన వద్ద శాంతియుతంగా నిల్చున్న నేపథ్యంలో అక్కడ తోపులాట జరిగిన నేపథ్యంలో వారిని అరెస్టు చేసి వారి బృందాన్ని అబ్దుల్లాపూర్ మెట్ పోలీసు స్టేషన్ తరలించారు. అట్టి విషయం తెలుసుకున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, సామ తిరుమల రెడ్డి, సాగర్ రెడ్డి, పద్మ నాయక్, భవాని ప్రవీణ్ ఇతర నాయకులు అబ్దుల్లాపూర్ మెట్ పోలీసు స్టేషన్ వెళ్లి వారిని పరామర్శించారు.

అనుమతికి ఓ పేరు.. నిర్వాహణకు ఇంకో పేరు

- అనుమతి లేని టిఆర్ఆర్ ఆసుపత్రి
- కళ్ళుండి చూడలేని దుస్థితిలో వైద్య ఆరోగ్యశాఖ
- యదేచ్ఛగా ఖమ్మంలో వైద్య వ్యాపారం

అధికారిని దాటవేత ధోరణి..

ఖమ్మంలో నెలకొల్పిన టిఆర్ఆర్ ఆసుపత్రి అనుమతుల గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జనంసాక్షి ప్రతినిధి ఫోన్లో సంప్రదించగా.. గత మూడు రోజులుగా ఆమె దాటవేత ధోరణి అవలంబించారు. ఆసుపత్రి ఎక్కడుందో తనకు తెలియదని, ఫోటో ఉంటే పంపమని చెప్పగా, ఆమె వాట్సాప్ కు జనంసాక్షి ప్రతినిధి ఫోటో పంపాడు. అనుమతి ఉంటే ఉండవచ్చు, తనకు పూర్తిస్థాయిలో తెలియదు. ఇటీవల నేను కొత్తగా ఖమ్మం వచ్చాను అని చెప్పడం గమనార్హం. కనీసం ఆసుపత్రి అనుమతులపై ప్రశ్నించిన తర్వాత అయినా దానిపై దృష్టి సారించి తనిఖీకి వెళ్లకపోవడం ఆలోచించాల్సిన విషయం.

ఖమ్మం (జనంసాక్షి) : వైద్య విద్య అభ్యసించి.. కాసిన్ని డబ్బులు ఉంటే చాలు.. ఖమ్మంలో వైద్య వ్యాపారం యదేచ్ఛగా కొనసాగించవచ్చు అనే విషయాన్ని రుజువుచేస్తుంది ఖమ్మం నగరంలోని టీఆర్ఆర్ ఆసుపత్రి యాజమాన్యం. గత సంవత్సరం నవంబర్ నెలలో ప్రారంభమైన ఆసుపత్రి ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రారంభించారని ఆశ్చర్య పోవడం ఖమ్మం నగర ప్రజల వంతు అవుతుంది. రోడ్డు వెంట సామాన్యుడు చిన్న పాన్ షాప్ పెట్టుకోవాలంటే అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది అనేది అందరికీ తెలిసిందే. లేనిపక్షంలో మునిసిపల్ సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకొని ఆ దుకాణాన్ని మూసి ఇస్తారు. ఎంతోమంది ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వాల్సిన ఆసుపత్రి సరైన అనుమతులు లేకుండా ప్రారంభం అవ్వడం గమనించాల్సిన విషయం. ఆసుపత్రి యాజమాన్యం రాజకీయ పార్టీ నాయకుల అండదండలు ఉండడంతో డిఎం అండ్ హెచ్ ఓ ఆ ఆస్పత్రి వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు అనేది ప్రధాన ఆరోపణ. ఖమ్మం నగర నడిబొడ్డులో నెలకొల్పిన టి ఆర్ ఆర్ ఆసుపత్రి వైద్య ఆరోగ్యశాఖ అనుమతి లేకుండా ఐదు నెలలుగా నిర్వహిస్తున్నప్పటికీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పట్టించుకోకుండా ఉండటం వెనుక ఆంతర్యం ఏమిటనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ వ్యవహారంలో భారీ మొత్తంలోనే ఆ శాఖ అధికారులు కొందరు లంచం రూపంలో పుచ్చుకున్నారు అనడానికి ఇంతకంటే నిదర్శనం మరొకటి అవసరం లేదు. ఇక్కడ ఇంకా ఆశ్చర్యపోవాల్సిన విషయం ఏమిటంటే.. ఈ ఆసుపత్రి పేరు టి ఆర్ ఆర్ అని పెట్టినప్పటికీ.. అనుమతి మాత్రం మరో ఆసుపత్రి పేరు మీద ఉండటం గమనార్హం. ఎక్కడో సందులో చిన్న ఆసుపత్రి నెలకొల్పిన అనుమతి లేదు అని వాలిపోయే వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కార్పొరేట్ స్థాయిలో నెలకొల్పిన ఆసుపత్రి వైపు రాకపోవడం వారి పనితీరుకు, నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. ప్రతినెల క్రమం తప్పకుండా ప్రభుత్వము నుండి జీతాలు పొందే వీరు.. తాము పొందే జీతాలకు న్యాయం చేయకపోవడం దురదృష్టకరం. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై దృష్టి సారించి వైద్య ఆరోగ్య శాఖ అధికారులపై చర్యలు తీసుకోవడమే కాకుండా, సరియైన అనుమతి లేకుండా ఆసుపత్రిని నెలకొల్పిన యాజమాన్యంపై చర్యలు తీసుకొని ఆసుపత్రిని మూసివేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

షేర్ అలీ బాబా దర్గా అధ్యక్షుడిగా వాజిద్ అలి బాధ్యతల స్వీకరణ

తిమ్మాపూర్, మార్చి 17:- (జనంసాక్షి)

నగరంలోని తీగల వంతెన పక్కనగల హజ్రత్ షేర్ అలీ బాబా దర్గా కమిటీ నూతన అధ్యక్షుడిగా నగరంలోని షాసహాబ్ మొహల్లాకు చెందిన ఎండి. వాజిద్ అలీ బాధ్యతలు స్వీకరించారు. మాజీ అధ్యక్షుడు ఎండి మాజీద్ అలి, నూతన అధ్యక్షుడు వాజిద్ అలీ కి దర్గాకు సంబంధించిన తాళం చెవిని, మిగతా అంశాలను అప్పగించారు. వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ జమీర్ సమక్షంలో వాజిద్ అలీ, మాజిద్ అలీ నుంచి బాధ్యతలు స్వీకరించారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ సహకారంతో దర్గాను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. తమ కమిటీ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణకు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీకి రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ లకు, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కు, ఎంఐఎం జాయింట్ సెక్రెటరీ హఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి కి, జిల్లా కాంగ్రెస్ సమస్త మైనారిటీ సెల్ నాయకులకు, నూతన దర్గా కమిటీ పాలకవర్గం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి, మార్చి 17 (జనంసాక్షి) :

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతిదరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నాడు మంచిర్యాలజిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశమందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వమండల అధికారులు శ్రీనివాసరావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం గుత్తదార్ పల్లి గ్రామస్తులు తమ గ్రామంలోని ఇండ్లుశ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు క్రింద కోల్పోయామని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.కోటపల్లి మండలం సిర్స గ్రామానికి చెందిన పూజారి బక్కమ్మ తన భర్త పేరిట ఉన్న ఇంటినిఆయన మరణానంతరం తన పెద్ద కుమారుడు తమకు ఎలాంటి సమాచారం లేకుండా తన పేరిటమార్చు కున్నాడని, ఇట్టిపట్టా రద్దు చేసి తమకు న్యాయం చేయాలనికోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం చింతపూడి లింగాల గ్రామస్తులు తమగ్రామంలో గుడుంబా, బెల్ట్ షాపులు నిర్వహించడంతో గ్రామ యువత పెడదారి పడుతున్నారని,ఈ విషయంపై విచారించి గుడుంబా, మద్యం విక్రయాలను నియంత్రించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన భోజనపు సురేందర్ నిరుపేద అయినతనకు ఉపాధి కల్పించాలని కోరుతూ గతంలో దరఖాస్తు చేసుకు న్నారని, అవకాశం కల్పించాలని కోరు తూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మహమ్మద్ ఆసిఫ్ పాషా తానుపుట్టుకతో నిరుపేద దివ్యాంగుడిని అని, ఎస్.ఎస్.సి. పూర్తి చేశానని, ఉపాధికల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల జిల్లా మున్సిపల్ కాంట్రాక్ట్కార్మిక సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో హైదరాబాద్ జి.హెచ్.ఎం.సి. కార్మికులకు అందిస్తున్న వేతనాలను జి. ఓ. ప్రకారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులకు అందించాలని కోరారు. లక్షెట్టిపేట మండలం తలమల గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమవ్యవసాయ భూములలో బోరు బావి ఏర్పాటు చేయాలని, బోర్ డ్రిల్లింగ్ అయిన రైతుల సంబం ధితభూ ములలో మోటార్లు బిగించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలఅభివృద్ధి కమిటీ ప్రతినిధులు జన్నారం మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం 30 పడకలసామాజిక ఆసుపత్రి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికిచెందిన సురేష్ కుమార్ తాను కుటుంబ సర్వే దరఖాస్తుల డాటా ఎంట్రీ పని చేశానని,సంబంధిత డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలోపరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,అర్జీదారులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్ డ్ వేతనం రూ.18 వేలు చెల్లించాలి

లేకపోతే సమ్మెకు దిగుతాం

ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ నీలాదేవి.

ములుగు ప్రతినిధి, మార్చి 17(జనంసాక్షి) :

తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లోనే ఆశ వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం వెంటనే ప్రకటించాలని ములుగు మండల తహసిల్దార్ విజయభాస్కర్ కి సిఐటీయు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా హర్షవర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ నీలాదేవి మాట్లాడుతూ, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీని పిలుపుమేరకు ములుగు జిల్లాలో 9 మండలాల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి 9 మంది తహసీల్దారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం అనేది నిర్ణయించేసి ఇవ్వకుండా పారితోషికాల పేరుతో శ్రమ దోపిడీ చేస్తుందని అన్నారు. గతంలో హెల్త్ కమిషనర్ తో చర్చలు సందర్భంగా ప్రమాద బీమా కల్పిస్తామని ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆశా కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు జారీ చేయాలనీ, ఎల్పిడిసి, పోలియో ఎన్సిడి తదితర సర్వేల డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారిని ఏఎన్ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్నా 6 నెలల పిఆర్సీ వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలలో ఫిక్స్డ్ వేతనం ప్రకటించకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు చుంచు మంజుల, కవిత, గుండెబోయిన రమాదేవి, రేణుక, సభిత, పద్మ, అరుణ, జ్యోతి, సుజాత, యశోద, సునీత, ధనలక్ష్మి, ఈశ్వరి, స్వర్ణ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఫోక్సో కేసులో ఇద్దరికి సంవత్సరం జైలు శిక్ష, జరిమానా

గణపురం, మార్చి 17 (జనం సాక్షి):

మండల పరిధిలోని ఫోక్సో కేసులో ఇద్దరికి భూపాలపల్లి జిల్లా కోర్టు ఒక సంవత్సరం పాటుజైలు శిక్షతో జరిమాన విధించింది. గణపురం ఎస్ఐ రేఖ అశోకు సోమవారం తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని దుబ్బపెల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన మోతె రవిందర్ 2020 సంవత్సరంలో వెంట వడుతూ వేదిస్తుండగా సదరు మైనర్ బాలిక ఈ విషయం తన తల్లిదండ్రులకు చెప్పగా పెద్ద మనుష్యుల వద్దకు పిలిచినా నిందితుడు రాకుండా తన బార్య మోతె సునీత మైనర్ బాలికను ఆమె తల్లిదండ్రులను భూతులు తిట్టి చేతులతో కొట్టగా మైనర్ బాలిక తండ్రి ఘనపురం పోలీస్ స్టేషన్ లో ధరఖాస్తు ఇవ్వగా అప్పుటీ ఎస్ హెచ్ ఓగా ఉన్నా హెడ్ కానిస్టేబుల్ ప్రబాకర్ పోక్సోకేసు నమోదు చేయగా అప్పటి ఎస్సై సత్యనారాయణ రాజు నిందితులపై సరిమైన సాక్షాదారాలలో కోర్టులో చార్జ్షీట్ ఫైల్ చేసినారు. కేసులో ఫోక్స్ కోర్టు స్పెషల్ పి పి ఎన్ విష్ణువర్ధన్ రావు వాదనలు వినిపించినారు. ప్రస్తుత సిఐ డి మల్లేష్, ఎస్సై ఆర్ అశోక్ ఆధ్వర్యంలో కోర్టు లైజనింగ్ ఆఫీసర్ గాండ్ల వెంకన్న ఏఎస్ఐ కోర్టు కానిస్టేబుల్ స్వేత సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టినారు, నిందితులు ఇద్దరిపై నేరం రుజువు అయినందున భూపాలపల్లి ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణబాబుగారు ఇద్దరికి ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు ఏ1 మోతె రవీందర్ కు 4500/ రూపాయలు ఏ2 మోతె సునీతకు 1500 రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్సై ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

బెల్లంపల్లి, మార్చి 17, (జనంసాక్షి) :

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటి పతకాలు సాధించారు. మంచిర్యాల గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ క్రీడా మైదానం వేదికగా ఆదివారం మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఈగం మారయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్ట్రిక్ లెవెల్ అథ్లెటిక్స్ 100 మీటర్స్, 400 మీటర్స్, జావలిన్ త్రో, పోటీలలో బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ చాటి పతకాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ ఈ రవి ప్రసాద్, ప్రిన్సిపల్ యం రాజా రమేష్ తెలిపారు. అండర్ -14 బాలికల విభాగంలో నామని సహస్య జావలిన్ త్రో లో గోల్డ్ మెడల్ ను, అండర్ 14 బాలుర విభాగంలో పి జేస్పాల్ జావలిన్ త్రో లో సిల్వర్ మెడల్ ను, వి సిద్దేశ్వర్ 400 మీటర్స్ లో బ్రాంజ్ మెడల్ ను, అండర్ 16 బాలికల విభాగంలో యం సింధూజ 100 మీటర్స్, జావలిన్ త్రో లో గోల్డ్ మెడల్ ను, ఒడ్నల రుచిత 400 మీటర్స్ లో గోల్డ్ మెడల్ ను సాదించారన్నారు. అత్యుత్తమ ప్రతిభ చాటి పతకాలు సాధించిన క్రీడాకారులను పాఠశాల డైరెక్టర్ రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ రాజా రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సల్పాల సంతోష్ యాదవ్, ఒడ్నాల మల్లేష్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామప్ప దేవాలయాన్ని సందర్శించిన ఎంసిహెఆర్ డీఐటి అధికారులు..

ములుగు ప్రతినిధి, మార్చి 17(జనంసాక్షి) :

మండలంలోని పాలపేట గ్రామంలో రామప్ప దేవాలయం సోమవారం సాయంత్రం హైదరాబాదు లోని మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ కొరకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ అధికారులు సందర్శించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించగా ఆలయ శిల్ప కళా అద్భుతంగా ఉందని కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎంసిహెచ్ఆర్ డిఐటి అధికారులు శ్రీనివాస్, రవి, తదితరులు ఉన్నారు.

రబీ సీజన్లో ధాన్యం కొనుగోళ్లకు సిద్ధంగా ఉండాలి

జిల్లాలో 432 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

జిల్లాలో లక్షా 79 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం

మహబూబాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వాత్సల్ టోప్పో

మహబూబాబాద్ బ్యూరో, మార్చి 17(జనం సాక్షి):

2024-25 రబీ సీజన్లో ధాన్యం కొనుగోలకు సిద్ధంగా ఉండాలనీ, జిల్లాలో (432) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లాలో 1లక్ష 79 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వాత్సల్ టోప్పో అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, సంబంధిత అధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్ల సన్నాహక సమావేశం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ రానున్న మాసం నుండి ప్రారంభం కానున్న రబి ధాన్యం కొనుగోళ్ల కు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏజెన్సీలలో ఇప్పటికే కేటాయించిన కేంద్రాల నిర్వహణకు తగిన విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ఎలక్ట్రానిక్ పరికరాలు, త్రాగునీరు, మరుగుదొడ్లు, వేసవి నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేసే ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాల కొనుగోలు సమయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. సివిల్ సప్లై, రెవెన్యూ, సహకార శాఖ, ఐకెపి, పోలీస్, లీగల్ మెట్రాలజీ, మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ, రవాణా శాఖ, లు సమన్వయంతో కలిసి పనిచేసే జిల్లా లక్ష్యం ప్రకారం చేరాలన్నారు.రైతులకు ధాన్యంకు సంబంధించి డబ్బులు వెంటవెంటనే జమ అయ్యే విధంగా వారి

వివరాలు స్వీకరించాలన్నారు.జిల్లాలోని రైస్ మిల్లర్లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు కొనుగోలు కేంద్రాల వారికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుమోహన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, డిఎస్పి తిరుపతిరావు, డి ఎం కృష్ణవేణి, డి హెచ్ ఓ, మారియన్న, డి ఎం ఓ వెంకటేశ్వర్, మెప్మా పిడి విజయ, ఎల్ డి ఎం మూర్తి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్, సంబంధిత మార్కెట్ కమిటీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతిలో 100 శాతం ఫలితాలు సాధించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

పదవ తరగతి విద్యార్థులతో ఇష్టాగోష్టి

ములుగు ప్రతినిధి, మార్చి 17(జనంసాక్షి)

:పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించి విద్యార్థులను ప్రోత్సహించి, పదవ తరగతిలో 100% ఫలితాలు సాదించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం వీడి పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు, తమ ఊరికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చనీ తద్వారా లక్ష్యం మేరకు ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థుల స్టడీ అవర్స్ తీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులతో మాట్లాడుతూ భయం వీడాలని, పరీక్షల సమయంలో మానసిక ఆందోళన పడవద్దని పరీక్షలు ప్రశాంత వాతావరణం లో రాయాలని లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల కలల సహకారాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ ఇస్తా గోష్టిగా మాట్లాడారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఇతర వసతులను పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు.అనంతరం జెడ్ పి హెచ్ ఎస్, కె జి వి బి స్కూలు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసి కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కంటి లోపం లేకుండా ఉండాలంటే సమీకృత ఆహారమును తీసుకోవాలని ఎక్కువగా ఫ్రూట్స్ క్యారెట్స్ తీసుకొని ఆరోగ్యమును జాగ్రత్తగా ఉన్నట్లయితే ప్రతి కాంపిటీషన్లో సులభంగా విజయం సాధించవచ్చునని

తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిఈఓ పాణిని, డా శ్రీనివాస్, డా జయప్రద, ఎంఈఓ దివాకర్, ఎంపిడిఓ జవహర్ రెడ్డి, తహసిల్దార్ సృజన్, ఏఎంఓ మల్లారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య, చల్వాయి ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ముంజల విజయ, ఉన్నత పాఠశాల చైర్మన్ తెల్ల హరిత, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఏ ఆఫీసులో అవినీతి లీలలు

- అడ్డగోలుగా లంచాలకు ఎగబడ్డ అధికారులు
- కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు ఒకే రీతి
- రోజుకు రూ.లక్షల్లో దండుకుంటున్న వైనం
- ఏజెంట్ల సాయంతో రెచ్చిపోతున్న ఆఫీసర్లు

తుర్కయంజాల్, మార్చి 17 (జనం సాక్షి) : ఇబ్రహీంపట్నం ఆర్టీఏ ఆఫీసు అవినీతికి అడ్డాగా మారిపోయింది. కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు అధికారులంతా ఆమ్యామ్యాలకు అలవాటు పడిపోయారు. ఏజెంట్ల సాయంతో ఫైలుకు ఇంత అంటూ జేబులో వేసుకుంటున్నారు. వినియోగదారుల జేబుకు చిల్లుపెట్టడమే ధ్యేయమంటూ ఆఫీసర్లు వ్యవహరిస్తున్న తీరుపై ప్రత్యేక కథనం...అక్కడ ముందు దరఖాస్తును చూడరు... దరఖాస్తు వెనుకాల ఉన్న సంఖ్యనే చూస్తారు. కోడ్ భాషలోనే కార్యాలయంలో అంతా మాట్లాడుకుంటారు. ఫైళ్లపై పెన్సిల్‌తో కోడ్ వేస్తారు. కోడ్ సంఖ్యను బట్టి సదరు ఫైల్ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. వాళ్ల భాషలో పరైన కోడ్ అయితే పని చకచకా జరిగిపోతుంది. లేదంటే ఎన్ని రోజులు తిరిగినా ఫైలు జరగదు, ఫలితం ఉండదు. ఎవ్వరు చెప్పినా పని పూర్తి కాదు. అక్కడ ఆగిపోతుంది. ఇబ్రహీంపట్నం రవాణాశాఖ కార్యాలయంలో కోడ్‌కు ఉన్న విలువ అలాంటిది మరి. బ్రోకర్లతో అధికారులు కుమ్మక్కై వేసుకున్న కోడ్ అది. రవాణాశాఖ ఆఫీసులో అవినీతి ఇప్పటిది కాకపోయినా... ప్రస్తుత అధికారులు మరీ బరితెగించి వసూళ్లకు పాల్పడుతూ మూడు పువ్వులు, ఆరుకాయలుగా విలసిల్లుతున్నారన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి.

రోజుకు లక్షల్లోనే ఆదాయం...

సామాన్యుడి దగ్గర డబ్బులు గుంజి సంపాదించడమే పరమావధిగా ఇక్కడి అధికారులు పనిచేస్తున్నారు. ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించి పనిచేస్తున్నారు. అన్ని పత్రాలతో నేరుగా కార్యాలయానికి వెళ్లి పనిచేసుకుందామనుకున్న వ్యక్తులకు ఇక్కడ చుక్కలు చూపించడం ఖాయం. మీ బ్రోకర్ ఎవరు అంటూ అధికారులు ఎదురుగానే అడగడం విస్తుపోయే అంశం. బ్రోకర్ లేదు అంటే ఆ దరఖాస్తు ఏదో ఒక కారణంతో పక్కకు వెళ్లిపోవడం ఖాయం. లైసెన్సులు, వాహనా రిజిస్ట్రేషన్లు, పాత వాహనాలకు నెంబర్లు ఇలా ఏ పనులు చేయించుకోవాలన్నా ఫైల్ వెనుకాల కోడ్ ఉంటేనే పని జరుగుతుంది. డ్రైవింగ్ సరిగ్గా రాకపోయినా, వాహనాలు ఉండి లైసెన్సులు లేకపోయినా దళారుల వద్దకు పోయి వారు చెప్పిన ఫీజులు చెల్లిస్తే పనులు చకచకా అయిపోతాయి.

రవాణాశాఖ కార్యాలయంలో అవినీతికి అలవాటు వద్ద అధికారులు రోజుకు లక్షల రూపాయల్లో సంపాదిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. స్థాయిని బట్టి వాటాలు పంచుకున్నట్లు సమాచారం. అటెండర్ నుంచి అధికారి వరకు యథేచ్ఛగా సాగుతుందనేది ఇక్కడ బహిరంగ రహస్యం. ఇంతజరుగుతున్నా పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న చర్చ నడుస్తోంది.

ఏజెంట్లదే హవా

రవాణాశాఖ కార్యాలయంలో ఏజెంట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అయినా కూడా వారిని అధికారులు ఏమీ అనకపోవడం వారిచ్చే లంచాలే కారణమంటున్నారు స్థానికులు. వాహనదారులకు లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు, ఫిటినెస్ సర్టిఫికెట్ల జారీ, తదితర కార్యకలాపాల కోసం ఆన్లైన్ సేవలు అందుబాటులో ఉన్నాయి. కానీ ఏజెంట్ల ద్వారా వెళ్తేనే పని జరుగుతుంది. ఇందుకోసం వాహనదారులు ఆ ఏజెంట్ అడిగినంత ముట్టజెప్పాల్సిందే. వాహనాల ఫిట్‌నెస్, పేర్ల మార్పిడి, ఓవర్ లోడ్ వెహికిల్స్ పేరిట అదనంగా గుంజడం సాధారణమే.

ఉన్నతాధికారులు దృష్టి సారించాలి ఇబ్రహీంపట్నం ఆర్టీఏ ఆఫీసుపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. ఏజెంట్ల వ్యవస్థను తీసేస్తేనే లంచాలు తగ్గుతాయని సూచిస్తున్నారు. వాహనదారులు నేరుగా వెళ్లి పనిచేసుకునే సౌకర్యం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించండి

భువనగిరి కలెక్టరేట్, మార్చి 17 (జనం సాక్షి) : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలసి అర్జీలను స్వీకరించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 58 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 34, జిల్లా పంచాయతీ శాఖ 11, మున్సిపాలిటీ 3, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 2, సివిల్ సప్లైస్ 2,దేవాదాయ శాఖ 2, జిల్లా కో ఆపరేట్, ఆర్ అండ్ బి, జిల్లా సంక్షేమ, లేబర్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయి. ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు. వివిధ శాఖలలో పెండింగ్ ఉన్న సంక్షేమ అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇరువర్గాల మధ్య గొడవకు ఒకరు మృతి

- పాత కక్షలతో ఒకరి ప్రాణం బలి

జిల్లేడు చౌదరిగూడ, మార్చి 17 (జనం సాక్షి) : రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరి గూడ మండల కేంద్రంలో ఇరువురి మధ్య ఘర్షణ చోటుచేసుకుని ఒకరి ప్రాణం పోయింది. ఎస్సై విజయ్ తెలిపిన వివరణ ప్రకారం చౌదరిగుడా గ్రామంలో పల్లె సంగీత భర్త అనంతరాములు. వారి పాలివారు పల్లె రామంజమ్మ, వారి కొడుకు, వారి అత్త ఎల్లమ్మ, డబ్బుల కోసం పాత కక్షలు మనసులో పెట్టుకొని 12వ తేదీనాడు సాయంత్రం 6గంటల సమయంలో ఇరువర్గాలు గొడవకు పాల్పడ్డారు. పల్లె సంగీత భర్త రములు తలకు బలమైన దెబ్బ తగలడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చికిస్తూ నిమిత్తం ఉదయం రెండు గంటలకు షాద్నగర్ బుగ్గరెడ్డి హాస్పిటల్ లో మరణించారని ఎస్సై పేర్కొన్నారు. షాద్నగర్ రూరల్ సిఐ జి నర్సయ్య దర్యాప్తు జరుపుతున్నారని తెలిపారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం

- రాచకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ సర్వర్ అహ్మద్

చంపాపేట్, మార్చి 17 (జనం సాక్షి) : చలివేంద్రం ప్రారంభోత్సవాకు విచ్చేయుచున్న స్వాగతం- సుస్వాగతం ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ చౌరస్తా బస్ కాంప్లెక్స్ వద్ద రావుస్ గ్రూప్ ఆఫ్ కంపెనీ వారి సౌజన్యతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని రాచకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ సర్వర్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రావుస్ గ్రూప్ ఆఫ్ కంపెనీ సీఈవో డాక్టర్ కేవీ రావు, ఎల్బీనగర్ ట్రాఫిక్ సిఐ మల్లారెడ్డి, కురుంపల్లి యాదయ్యతో కలిసి ఆర్ టీ జీ సేవా సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సంధర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ సర్వర్ అహ్మద్ మాట్లాడుతూ.. చలివేంద్రాల ఏర్పాటుతో ప్రజల, బాటసారుల, వాహనదారుల దాహార్తిని తీర్చడానికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. రహదారుల పక్కన చలివేంద్రాల ఏర్పాటుకు మరింత మంది, మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి జి కంపెనీ సిబ్బంది అభిమానులు పోలీస్ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

- టీచర్ల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి

కరీంనగర్ బ్యూరో, మార్చి 17 (జనంసాక్షి) : కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర అధ్యక్షుడు హన్మంత రావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేశ్ తో కలిసి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశారు. ఎమ్మెల్సీగా విజయం సాధించిన తర్వాత తొలిసారిగా బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్ కు విద్యారంగ, టీచర్ల సమస్యలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తపస్ రాష్ట్ర బాధ్యులు గవర్నర్‌ను కలిశారు.

అవార్డులు రివార్డులు ఆయన సొంతం

- ప్రభుత్వ ఆదరణ లేకపోయినా స్వయంకృషితో పథకాల పంట
- పరమౌంట్ అచ్చివ్మెంట్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో అశోక్‌కు స్థానం

వికారాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 17 (జనం సాక్షి) : ఏ రంగంలోనైనా రాణించాలన్న ప్రభుత్వ ఆదరణ ప్రోత్సాహం ఎంతో అవసరం. ప్రభుత్వపరంగా సమాజపరంగా ఎలాంటి సహాయం లేకపోయినా స్వయంకృషితో తనకంటూ ఒక స్థానాన్ని దక్కించుకున్నారు. జాతీయ రాష్ట్రస్థాయిలో అవార్డుల రివార్డుల పంట పండించడం ముఖ్యట్టయితే మరో మైలురాయి దాటి ప్రపంచ స్థాయిలో మరో రికార్డు సొంతం చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో దౌల్తాబాద్ మండలంలోని యాంకి గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు డాక్టర్. సున్నపు అశోక్ పరమౌంట్ అచ్చివ్మెంట్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ లో చోటుదక్కించుకున్నారు. తను చిత్రకళ సూక్ష్మ చిత్రకళలో తనదయినా ప్రతిభ కనబరుస్తున్నారు. ఆయన చేసిన కళాఖండాలకు గతంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పలు అవార్డుల రికార్డులు కూడా దక్కాయి. తాజాగా మరో మారు పర మౌంట్ అచ్చివ్మెంట్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ సీఈఓ రామ్ మోహన్ బాజ్‌పాయ్ న్యూఢిల్లీ వారు అశోక్ కళా నైపుణ్యాన్ని పరిశీలించి వరల్డ్ రికార్డుగా ధ్రువీకరించి ఈ సర్టిఫికెట్‌ని ఆన్‌లైన్ వేదికలో పరమౌంట్ అచ్చివ్మెంట్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్ ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్ననాని, ఈ అవార్డులు రికార్డులు నా చిత్రకళాపట్ల మరింత బాధ్యతను పెంచుతున్నాయి. సంతోషం కాని ఆర్థికంగా ఆదుకుంటే భవిష్యత్తులో మరిన్ని రికార్డులను సృష్టించి తన చిత్రకళ పట్ల ఈ ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువస్తానని అశోక్ తెలిపారు. అశోక్ కళ నైపుణ్యాన్ని గుర్తించి అతడని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని పలువురు స్థానికులు పేర్కొంటున్నారు.

ఉద్యోగుల సేవలు అభినందనీయం

కరీంనగర్ బ్యూరో, మార్చి 17 (జనంసాక్షి) : జిల్లాలో పలు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు అమలు చేయడంలో అన్ని కేటగిరీలకు చెందిన ఉద్యోగుల సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలోని సూపరింటెండెంట్ ఇంజనీర్, నీటిపారుదల సర్కిల్ కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రవుల్ దేశాయ్, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్, ప్రధాన కార్యదర్శి అడ్ల రవీందర్ రెడ్డి, టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్యామ్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఒరగబెట్టిందేమీ లేదు

- జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జటోత్ హుస్సేన్ నాయక్
- వెంగళరావు సాగర్ ప్రాజెక్టు సందర్శనలో ఘాటు విమర్శలు

చంద్రుగొండ, మార్చి 17 (జనం సాక్షి) : జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ చంద్రుగొండ మండలం సీతాయగూడెం వెంగళరావు సాగర్ ప్రాజెక్టు సందర్శనలో ఘాటు విమర్శలు చేశారు. సోమవారం ఆయన ప్రాజెక్టు అలుగు పూర్తిగా ధ్వంసమై 2600 ఎకరాలు ఉన్న ఆయకట్టు రైతులు సాగు నీరు లేక ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని మాజీ మంత్రి జలగం ప్రసాదరావు సూచన మేర పరిశీలించి గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. ఖమ్మం కొత్తగూడెం వరంగల్ నల్గొండ జిల్లాలలో ఎస్టీ ఎస్సీ ఓటర్లు ఎక్కువగా ఉన్నారని వారు వేసిన ఓట్లతో గెలిచి కూడా ప్రజాప్రతినిధులు గిరిజనుల పట్ల అలసత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆయన విమర్శించారు. ఆయకట్టు రైతులు నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలుగు తెగిన విషయాన్ని అధికారులు రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయడంలో నిర్లక్ష్యం ప్రస్తుత పరిస్థితికి నిదర్శనం అన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులకు వినతుల వెల్లువ

ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు గిరిజన రైతులు తమ సమస్యల గోడును వెల్లబోసుకుని వినతి పత్రాలను సమర్పించారు. ప్రధానంగా పోడు భూముల్లో బోర్లు వేసుకోవడానికి అనుమతులు ఇవ్వాలని సాగునీటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జలగం ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, ఐ బి ఎస్ సి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ మధు, ఈ ఈ సురేష్, డిఇ కృష్ణ శంకర్ ,మండల అధికారులు, వివిధ పార్టీల నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వైష్ ఏక్తా దివాస్‌లో పాల్గొన్న ఉప్పల

హైదరాబాద్, మార్చి 17 (జనంసాక్షి) : ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ మాజీ ఎంపీ రామ్ దాస్ అగర్వాల్ జీ సేవలు మరువలేనివి అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. సోమవారం నారాయణగూడ లోని కుబేర టవర్స్ ఐవీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన పుట్టిన రోజు సందర్భంగా లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ నార్త్ ఇండియా, సౌత్ ఇండియాలో ఉన్న వైశ్యులను అగర్వాల్ ల్లను ఏకం చేయడానికి రామ్ దాస్ అగర్వాల్ జీ చేసిన సేవలు మరువలేనివి అని దేశ వ్యాప్తంగా వున్న వైశ్యులను ఒకే తాటి మీదకు తీసుకొని రావాలి అన్నని ఐవీఎఫ్ ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు. ఐవీఎఫ్ అడ్వైసరీ బోర్డు కేంద్ర కమిటీ న్యూఢిల్లీ చైర్మెన్ గంజి రాజమౌళి గుప్త మాట్లాడుతూ రామ్ దాస్ అగర్వాల్ జీ గారి పుట్టిన రోజు సందర్భంగా అనేక సేవ కార్యక్రమాలు చేపట్టడం నిజంగా అభినదనీయం అని ఆయన అన్నారు. ఆర్య వైశ్యులు అందరూ కలసి కట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు. అనంతరం కేకు కట్ చేసి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల సత్తయ్య, వుడత పుర్షోట్టం, కచం కృష్ణమూర్తి, ఐవీఎఫ్ ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్ర శేఖర్ గుప్త, ఐవీఎఫ్ యూత్ అధ్యక్షుడు కట్ట రవి కుమార్ గుప్త, ఐవీఎఫ్ కోశాధికారి నరేష్ గుప్త, ఐవీఎఫ్ జనరల్ సెక్రెటరీ కటకం శ్రీనివాస్ గుప్త, ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, మహిళ విభాగం అధ్యక్షురాలు చంద భాగ్య లక్ష్మి, ప్రధాన కార్యదర్శి మంజుల కోశాధికారి నళిని, సరిత, స్వాతి సిద్ధి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు పుల్లురు మధు, సికింద్రాబాద్ ఐవీఎఫ్ అధ్యక్షుడు రవి కుమార్, అయా జిల్లాల ప్రధాన కార్యదర్శిలు, కోశాధికారిలు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు హనుమంత్ రావు, నీల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు అధిక ప్రాధాన్యత, నిధులు ఇవ్వాలి

హైదరాబాద్, మార్చి 17 (జనంసాక్షి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు అధిక ప్రాధాన్యత,నిధులు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఏఐవైఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు ఈటీ. నర్సింహా డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతి ని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్లో చివరి రోజు ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ టోర్నమెంట్‌కు వారు అతిథిగా హాజరయ్యారు.ఐదవ రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ మాజీ జాయింట్ రిజిస్ట్రార్ ఎల్లేష్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్. బోస్, సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయా దేవి, సక్రిభాయి, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో ఖైరతాబాద్ కు చెందిన ఏవి కళాశాల జట్టు విజేత కాగా, ఈసీఐఎల్ కు చెందిన వసుంధర జట్టు రన్నరప్ గా ఉన్నారు. విజేతలకు ట్రోఫీలు అందజేశారు.

దళితుల భూములు అక్రమంగా రిజిస్ట్రేషన్

- విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
- ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన బాధితులు
- నమోదైన పేరు విషయమై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయండి
- దళితులకు మద్దతుగా తాజా మాజీ సర్పంచ్, వార్డ్ మెంబర్లు నాయకులు



భువనగిరి కలెక్టరేట్, మార్చి 17 (జనం సాక్షి) : దళితుల భూముల రికార్డులలో అక్రమంగా శివరాత్రి నెహ్రూ పేరు నమోదు చేసుకున్న విషయమై ఆందోళనతో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. యాదగిరిగుట్ట మండలం జంగంపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 18, 27, 371, 393, 395, 391లు గ్రామానికి చెందిన పది మంది దళితులకు 12 ఎకరాల భూమి గతంలో ప్రభుత్వం దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూమి, ఇటీవల కాలంలో రికార్డులలో వడ్డెర బీసీ కి చెందిన శివరాత్రి నెహ్రూ పేరు రికార్డులలో రావడంతో దళితులు ఒక్కసారిగా అయోమయం నెలకొని మాకు సంబంధించిన భూములలో అక్రమంగా పేరు నమోదు కావడం పై పారు నంద ముకుందా, మారమ్మ, పెంటమ్మ సత్తయ్య దళితుల కుటుంబాలలో ఆందోళన చెందుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. దళితుల భూములకు సంబంధించిన రికార్డులలో అక్రమంగా పేరు నమోదుకు గల కారణం పై విచారణ చేసి కారకుల పై చర్య తీసుకుని తమకు న్యాయం చేయాలని మొరపెట్టుకున్నారు. కలెక్టర్ కు దరఖాస్తు పెట్టుకున్న దళితులు లక్ష్మయ్య, ఏ నరసింహ, ఎం బాలయ్య, ఎం శేఖర్, పి ముకుంద, ఎస్ మల్లేష్, టి రామ్మూర్తి, జి నాగరాజు, జె సత్తయ్య, పి రాజయ్య, బి రామచంద్రయ్య, ఏ రాజు, జి ప్రవీణ్, మారెమ్మ, జె వెంకటేష్, బాధిత దళితులకు మద్దతుగా మాజీ సర్పంచ్ లు జి మల్లారెడ్డి, ఫర్జానా, మాజీ ఉపసర్పంచ్ శ్రీశైలం, ఉపేందర్ రెడ్డి, జి వీరేష్, సోమ బుచ్చిరెడ్డి, జి బాలరాజు, పి సోమయ్య పి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మారుతీ సుజుకీ ధరల మోత..

న్యూఢిల్లీ: దేశీయ కార్ల తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ మరోసారి వాహన ప్రియులకు షాకిచ్చింది. ఏప్రిల్ 1 నుంచి తమ వాహనాల ధరలను పెంచుతున్నట్లు ప్రకటిం చింది. ఈ మేరకు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడిం చింది. అత్యధికంగా 4 శాతం వరకు ఈ పెంపు ఉంటుందని తెలిపింది. తయారీ ఖర్చులు, నిర్వహణ వ్యయాలు పెరగడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఉత్పత్తి వ్యయం పెరిగిన నేపథ్యంలో వాహన ధరల పెంపు నిర్ణయం తప్పలేదని, దీంతో కొంతభాగం వినియోగదారులకు బదిలీ చేయడం మినహా వేరే మార్గం లేదని మారుతీ సుజుకీ తెలిపింది. మోడల్‌ని బట్టి ధరల పెంపు ఉంటుందని పేర్కొంది. దేశీయ విపణిలో మారుతీ ఎంట్రీ లెవల్ ఆల్టో కే-10 నుంచి మల్టీపర్పస్ వెహికల్ ఇన్విక్టో వరకు పలు రకాల మోడళ్లను విక్రయిస్తోంది. వీటి ధరలు దాదాపు రూ.4 లక్షల నుంచి రూ.29 లక్షల వరకు ఉన్నాయి. కాగా.. కంపెనీ తమ వాహనాల ధరలను పెంచడం గత రెండు నెలల్లో ఇది రెండోసారి కావడం గమనార్హం. ఇటీవల మోడళ్లను బట్టి గరిష్ఠంగా రూ.32,500 వరకు ధరలను పెంచింది.

ఎట్టకేలకు లాభాల్లోకి..

సూచీలను ముందుకు నడిపించిన ఫైనాన్షియల్, హెల్త్‌కేర్, ఆటోమొబైల్ షేర్లలో కొనుగోళ్లు..

22,500 ఎగువన ముగిసిన నిఫ్టీ

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. గతవారం నష్టాల్లో ట్రేడయిన సూచీలు.. ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు దేశీయంగా ఫైనాన్షియల్, హెల్త్‌కేర్, ఆటోమొబైల్ షేర్లలో కొనుగోళ్లు.. సూచీలను ముందుకు నడిపించాయి. దీంతో సెన్సెక్స్ ఇంట్రాడేలో 500 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ మళ్లీ 22,500 ఎగువన ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్ ఉదయం 73,830.03 (క్రితం ముగింపు 73,828.91) పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 74,376.35 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 341.04 పాయింట్ల లాభంతో 74,169.95 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 111.55 పాయింట్ల లాభపడి 22,508.75 వద్ద స్థిరపడింది. మార్కెట్ ముగిసే సమయానికి డాలరుతో రూపాయి మారకం విలువ 23 పైసలు బలపడి 86.82గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లు, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఐటీసీ, నెస్లే ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిలయన్స్, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.26 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3004 డాలర్ల ఎగువన ట్రేడవుతోంది.



ఐపీఎల్‌కు ముందు 90 రోజుల పాటు

ఉచితంగా..

జియో యూజర్లకు గుడ్‌న్యూస్..

క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియం లీగ్ 2025 మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ ఐపీఎల్ మ్యాచ్‌లను డిజిటల్ వేదికగా జియో ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఇప్పటివరకు ఉచితంగా వీక్షించిన అభిమానులకు.. జియోహాట్‌స్టార్ విలీనం రూపంలో షాక్ తగిలింది. మ్యాచ్‌ల కోసం కనీస సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే లీగ్ టోర్నీ ప్రారంభానికి ముందు జియో యూజర్లకు కంపెనీ గుడ్ న్యూస్ చెప్పింది. ఎంపిక చేసిన ప్లాన్లపై జియో యూజర్లు 90 రోజుల పాటు ఉచితంగా జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌ను పొందొచ్చని ప్రకటించింది. రూ.299, అంతకంటే ఎక్కువ ధర కలిగిన ప్లాన్‌లపై ఈ ఆఫర్ అందిస్తున్నారు. పాత, కొత్త యూజర్లు ఈ ప్లాన్లతో రీఛార్జ్ చేసుకుంటే.. 90 రోజుల పాటు జియోహాట్‌స్టార్ ప్రసారాలను ఉచితంగా వీక్షించొచ్చు. మొబైల్, టీవీల్లో 4కే స్ట్రీమింగ్ సేవలు పొందొచ్చు. దీంతో పాటు 50 రోజుల జియో ఫైబర్ సేవలను కూడా ఉచితంగా అందుకోవచ్చని రిలయన్స్ జియో వెల్లడించింది. ఇందులో అపరిమిత వైఫై, 800ప్లస్ ఓటీటీ ఛానల్స్, 11 ఓటీటీ యాప్స్‌ను వీక్షించొచ్చు. మార్చి 17 నుంచి ఈనెల 31 వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని కంపెనీ వెల్లడించింది. అయితే, కాంప్లిమెంటరీ జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ మాత్రం ఐపీఎల్ సీజన్ ప్రారంభమయ్యే మార్చి 22న యాక్టివేట్ అయ్యి.. 90 రోజుల పాటు సేవలు లభిస్తాయి.

10 ఏళ్లలో మొండి బకాయిలు

రూ.16.35 లక్షల కోట్లు

అన్నింటినీ రైటాఫ్ చేసిన బ్యాంకులు
ఈ మేరకు పార్లమెంటుకు వెల్లడించిన కేంద్రం

న్యూఢిల్లీ(జనంసాక్షి): గడిచిన పదేళ్లలో రూ.16.35 లక్షల కోట్ల మొండి బాకీలను బ్యాంకులు రైటాఫ్ చేసినట్లు కేంద్రం పార్లమెంట్‌కు వెల్లడించింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.2,36,265 కోట్లు సాంకేతికంగా రద్దు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 2014-15 ఆర్థిక సంవత్సరంలో కనిష్ఠంగా రూ.58,786 కోట్ల మొండి బాకీలను రైటాఫ్ చేసినట్లు పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1,70,270 కోట్లు, అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో రూ.2,16,324 కోట్లు చొప్పున బ్యాంకులు రద్దు చేసినట్లు తెలిపారు. భారత రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలు, బ్యాంకు బోర్డులు ఆమోదించిన విధానం ప్రకారం నాలుగు సంవత్సరాలు పూర్తయిన నిరర్థక ఆస్తులను బ్యాంకులు రైటాఫ్ చేస్తాయంటూ ఓ ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. రైటాఫ్ చేసినంత మాత్రాన రుణ గ్రహీతలకు ఊరట కల్పించినట్లు కాదని చెప్పారు. రుణాల తిరిగి వసూలుకు బ్యాంకులు వివిధ మార్గాలను అనుసరిస్తాయని తెలిపారు. సివిల్ కోర్టుల్లో దావా వేయడం, రుణ రికవరీ ట్రైబ్యునళ్లను ఆశ్రయించడం, ఎన్‌సీఎల్‌టీ ఆశ్రయించడం వంటి పద్ధతులను అనుసరిస్తాయని తెలిపారు. ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం.. 2024 డిసెంబర్ 31 నాటికి షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు 29 కంపెనీలను ఎన్‌పీఏలుగా గుర్తించినట్లు మంత్రి తెలిపారు. వాటిలో ప్రతి ఒక్కటి రూ. 1,000 కోట్లకు పైగా బకాయిలు కలిగి ఉన్నాయని చెప్పారు. వీటి విలువ రూ.61,027 కోట్ల పైమాటేనని తెలిపారు.

కనిష్ఠానికి ఓలా ఎలక్ట్రిక్ షేర్లు..

దిల్లీ: ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ షేర్లు సోమవారం 7 శాతం మేర పతనమయ్యాయి. కంపెనీ రిజిస్ట్రేషన్ సర్వీస్ ప్రొవైడర్ రోస్మెర్టా డిజిటల్ సంస్థ.. ఓలా ఎలక్ట్రిక్ అనుబంధ ఓలా ఎలక్ట్రిక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌పై దివాలా పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో కంపెనీ షేర్లు కుంగాయి. ఈ రోజు ఉదయం బీఎస్ఈలో స్టాక్ 7.12 శాతం పతనమై రూ.46.94 వద్దకు చేరగా.. ఎన్ఎస్ఈలోనూ 7.04 శాతం క్షీణించి రూ.46.95కు చేరాయి. ఇది 52 వారాల కనిష్ఠానికి సమానం. ఓలా ఎలక్ట్రిక్ షేర్లు కొన్నాళ్లుగా పతమవుతున్నాయి. ఇప్పటివరకు 41.39 శాతం క్షీణించగా.. గత ఆరు నెలల్లో దాదాపు 56.71 శాతం మేర పతనమైంది. ఒక్క నెలలో 21.34 శాతం పడిపోయింది. గురువారం 1.12 శాతం నష్టంతో బీఎస్ఈలో రూ.50.54 వద్ద ముగిసింది. తన మార్కెట్ వాటాను నిలుపుకుంటూ లాభాల్లోకి వచ్చేందుకు కంపెనీ వివిధ ప్రయత్నాలు చేస్తోంది. పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా ఇటీవల వెయ్యి మంది ఉద్యోగులను తొలగించింది. ఈక్రమంలో దివాలా పిటిషన్ దాఖలవ్వడం, షేర్లు పతనం కావడం గమనార్హం. ఎలక్ట్రిక్ మొబిలిటీకి అనుబంధ సంస్థగా కొనసాగుతున్న ఓలా ఎలక్ట్రిక్ టెక్నాలజీస్‌పై వాహన రిజిస్ట్రేషన్ సేవలందిస్తున్న రొస్మెర్టా డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ బెంగళూరులోని జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ ముందు ఇటీవల దివాలా పిటిషన్ దాఖలు చేసింది. తమకు చెల్లింపులు చేయడంలో కంపెనీ విఫలమైందని పేర్కొంది. ఈ విషయాన్ని ఓలా ఎలక్ట్రిక్ సంస్థ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. తమపై వచ్చిన ఆరోపణలను కంపెనీ ఖండించింది. దీనిపై న్యాయసలహాలు తీసుకుంటున్నామని, వాటాదారుల ప్రయోజనాల కోసం తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు పతనమయ్యాయి.

పెళ్లి చేసుకున్న నెలకే విడిపోయాం

కోర్టులో నటి రన్యారావు భర్త వెల్లడి

దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తీసుకొస్తూ దొరికిపోయిన కన్నడ నటి రన్యా రావు కేసులో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. రన్యతో తనకు గత నవంబరులో వివాహమైందని, అయితే డిసెంబర్ నుంచే తాము విడిగా ఉంటున్నామని ఆమె భర్త జతిన్ హుక్కేరి కోర్టులో వెల్లడించారు. తాము అధికారికంగా విడిపోలేదని, అయితే కొన్ని కారణాల వల్ల వేరుగా జీవిస్తున్నామని చెప్పారు. స్మగ్లింగ్ కేసులో అరెస్టు నుంచి మినహాయించాలని కోరుతూ వేసిన పిటిషన్‌లో భాగంగా ఈ విషయాన్ని వెల్లడించారు. తదుపరి విచారణ వరకు హుక్కేరిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని గతవారం కర్ణాటక హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. మార్చి 24వరకు అవి అమల్లో ఉండనున్నాయి. ఆ తర్వాతే హుక్కేరి ప్రస్తుతం చేసిన అభ్యర్థనకు వ్యతిరేకంగా తాము పిటిషన్ వేస్తామని డెరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు వెల్లడించారు. కర్ణాటక డీజీపీ ర్యాంకు అధికారి కె.రామచంద్రరావు.. రన్యకు సవతి తండ్రి. ఆయన గతంలో మీడియాతో మాట్లాడుతూ.. ఆమె కార్యకలాపాలతో ఎటువంటి సంబంధం లేదని చెప్పా రు. నాలుగు నెలల క్రితమే ఆమెకు వివాహం అయ్యిందని, అప్పటి నుంచి తమ ఇంటికి రాలేదన్నారు. భర్తతో పాటు ఆమె ఎటువంటి వ్యాపార లావా దేవీలు చేస్తున్నారనే విషయం తమకు తెలియదన్నారు. తాజా పరిణామంతో షాక్‌కు గురయ్యామని, చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఈ క్రమంలోనే జతిన్ పేరు వెలుగులోకి వచ్చింది. నాలుగు నెలల కిందటే బెంగ ళూరులోని పంచతార హోటల్ తాజ్ వెస్ట్ ఎండ్‌లో రన్య- జతిన్ వివాహం జరిగింది. వివాహం అనంతరం ల్యావెల్లీ రోడ్డులోని విలాసవం తమైన అపా ర్ట్‌మెంట్లో వీరు ఉంటున్నారు. ఆర్‌వీ ఇంజినీరింగ్ కళాశాల నుంచి ఆర్కిటె క్చర్, ఇంటీరియర్ డిజైనింగ్ కోర్సును జతిన్ పూర్తి చేశారు. ఇంటీరియర్ డిజైనర్‌గా, నగరంలో ఒక రెస్టారెంటు యజమానిగా ఉన్న జతిన్ ముంబయి, దిల్లీలకు తన వ్యాపారాన్ని విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ కలిసి పలుమార్లు దుబాయ్ వెళ్లివచ్చారని విచారణలో వెల్లడైంది.

స్కామర్‌లకే మస్కా కొట్టి..

వారి నుంచే డబ్బులు కొల్లగొట్టిన యువకుడు

లక్నో(జనంసాక్షి): మీ పేరుతో డ్రగ్స్ పార్శిల్ వచ్చింది.. మీరు డిజిటల్ అరెస్టు అయ్యారంటూ కొత్త తరహాలో నకిలీ కాల్స్ చేస్తూ అమాయకులను భయపెట్టి స్కామర్లు డబ్బులు దండుకుంటున్నారు. అదేతరహాలో ఓ యువకుడికి కాల్ రాగా.. అతడు ఏమాత్రం వణికిపోలేదు. పైగా స్కామర్‌నే బురిడీ కొట్టించిన స్టోరీ వైరల్‌గా మారింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పుర్‌కు చెందిన భూపేంద్రసింగ్‌కు సీబీఐ అధికారి పేరిట ఆన్‌లైన్ మోసగాడు ఒకరు కాల్ చేశారు. అభ్యంతరకర వీడియోలు ఉన్నాయని, కేసు మూసివేయడానికి రూ.16 వేలు ఇవ్వాలంటూ స్కామర్ బెదిరించే ప్రయత్నం చేశాడు. ఈ కాల్ ఏదో తేడా కొడుతోందని అనుమానించిన సింగ్.. ఆ స్కామర్‌తో ఒక ఆట ఆడుకోవాలని డిసైడ్ అయ్యారు. "ప్లీజ్ ఈ వీడియోల గురించి మా అమ్మకు చెప్పొద్దు. మీరు చెప్తే నేను పెద్ద సమస్యలో పడిపోతాను" అంటూ భయపడినట్లు నటించారు. చెప్పను కానీ డబ్బు ఇచ్చేయ్ అని ఆ నకిలీ అధికారి అడగ్గా.. భూపేంద్ర స్టోరీలు చెప్పడం మొదలుపెట్టారు. ఇదివరకే తాను ఒక బంగారం గొలుసు తాకట్టు పెట్టానని దానిని విడిపించడానికి రూ.మూడు వేలు కావాలని తిరిగి ఆ స్కామర్‌నే అడిగాడు. మా మాటలు నమ్మిన సైబర్ నేరగాడు తొలుత రూ.3వేలు పంపాడు. ఈ వ్యవహారం ఇక్కడితో ఆగలేదు. తాను మైనర్ కావడంతో నగల వ్యాపారి ఆ గొలుసు తాకట్టు నుంచి ఇవ్వడం లేదని నమ్మబలికాడు. మీరే నా తండ్రిలా నగల వ్యాపారితో మాట్లాడాలంటూ కేటుగాడిని అడిగాడు. మరోవైపు సింగ్ స్నేహితుడు నగల వ్యాపారి అవతారమెత్తాడు. ఇక్కడ మరోసారి నకిలీ కాలర్ బురిడీ కొట్టాడు. మిత్రుడైన నగల వ్యాపారి మాటలు నమ్మి మరోసారి రూ.4,480 పంపాడు. అనంతరం ప్రాసెస్ ఫీజ్ కింద రూ.3 వేలు ఇస్తే.. ఆ గొలుసుపై రూ.1.10 లక్షలు రుణం ఇస్తానని మళ్లీ ఆ నగల వ్యాపారి చెప్పిన మాటలు నమ్మిన స్కామర్ ఆ డబ్బు కూడా పంపాడు. ఇలా మొత్తంగా రూ.10వేల వరకు బదిలీ చేశాడు. అయితే తానే భూపేంద్రసింగ్ ట్రాప్‌లో పడ్డానని ఆలస్యంగా గుర్తించిన కేటగాడు తన డబ్బు తిరిగి ఇచ్చేయమని బతిమాలుకోవడం గమనార్హం. కానీ సింగ్ వెంటనే పోలీసులను ఆశ్రయించి, జరిగిందంతా వెల్లడించారు. తాను తీసుకున్న రూ.10వేలను విరాళంగా ఇస్తానని చెప్పారు. స్కామర్ల బెదిరింపులకు భయపడకుండా, వారి నుంచి తనను తాను రక్షించుకోవడమే గాకుండా.. చాకచక్యంగా వారినే దెబ్బతీసిన వైనం నెటిజన్లను ఆశ్చర్యపరుస్తోంది.

మోదీ వ్యాఖ్యలు స్వాగతిస్తున్నాం

పరస్పర సహకారం ఇరుదేశాల విజయానికి దోహదపడుతుంది:చైనా

అమెరికాకు చెందిన లెక్స్ ఫ్రిడ్‌మన్ పాడ్‌కాస్ట్‌లో భారత్-చైనా సంబంధాలపై మోదీ సానుకూలంగా మాట్లాడిన నేపథ్యంలో చైనా ఈ విధంగా స్పందించింది. "గతేడాది అక్టోబర్‌లో రష్యాలోని కజాన్‌లో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల భేటీ.. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడటంతో పాటు వ్యూహాత్మక మార్గదర్శకత్వానికి దోహదం చేసింది. శతాబ్దాల చర్చల చరిత్రలో రెండు దేశాలు స్నేహపూర్వక సంప్రదింపులు కొనసాగించాయి. ఒకదాని నుంచి మరొకటి నేర్చుకుంటూ మానవ నాగరికత, పురోగతికి కృషి చేశాయి. అభివృద్ధి చెందుతున్న రెండు అతిపెద్ద దేశాలుగా ఉన్న చైనా, భారత్‌లు.. పరస్పరం సహకారంతో అభివృద్ధిపథంలో దూసుకెళ్తున్నాయి" అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాధినేతల ఉమ్మడి లక్ష్యాలకు అనుగుణంగా భారత్‌తో కలిసి పనిచేసేందుకు చైనా సిద్ధంగా ఉందన్న విషయాన్ని ఆమె మరోసారి గుర్తుచేశారు. ఫ్రిడ్‌మన్ పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్-చైనాల మధ్య వైరుధ్యాల పరిష్కారానికి చర్చలకే మొగ్గు చూపుతానని పేర్కొన్న సంగతి తెలిసిందే. వాస్తవాధీన రేఖ వెంట 2020 ముందునాటి పరిస్థితులను నెలకొల్పేందుకు రెండు దేశాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. ఇరు దేశాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని కోరుకుంటున్నామని, అది ఘర్షణకు దారి తీయరాదని వ్యాఖ్యానించారు.

సీఎం ఫడణవీస్‌ది క్రూరస్వభావం

ఆయన ఔరంగజేబు వంటి వాడు: కాంగ్రెస్

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ మతాన్ని సాధనంగా వినియోగించుకుంటున్నారని, ఆయన ఔరంగజేబు వంటి క్రూరుడని ఆ రాష్ట్ర కాం గ్రెస్ చీఫ్ హర్షవర్ధన్ సప్కల్ విమర్శించారు.' 'ఔరంగజేబు క్రూరమైన పరిపాలకుడు. అతడు తన సొంత తండ్రిని జైల్లో పెట్టాడు. ప్రస్తుత ముఖ్య మంత్రి ఫడణవీస్ కూడా అటువంటి క్రూర స్వభావం గలవారే. మతాన్ని ఆధారంగా తీసుకొని ప్రజల్లోకి వెళ్లడానికి ప్రయత్నిస్తాడు. కాబట్టి వీరిరువురి పరిపాలన ఒకేవిధంగా ఉంది" అని హర్షవర్ధన్ తీవ్ర విమర్శలు చేశారు. ఫడణవీస్‌ను ఔరంగజేబుతో పోల్చడాన్ని భాజపా తీవ్రంగా వ్యతిరేకించింది. రాష్ట్ర రాజకీయ సంస్కృతికి ఉన్న గుర్తింపును అవమానిస్తూ.. కాంగ్రెస్ మరింత దిగజారిపోయిందని మహారాష్ట్ర భాజపా చీఫ్ చంద్రశేఖర్ బవాంకులే దుయ్యబట్టారు. ఔరంగజేబుతో ఫడణవీస్‌ను పోల్చడం ఆ పార్టీకి ఉన్న బాధ్యతారాహిత్యాన్ని, పిల్ల చేష్టలను తెలియజేస్తున్నాయని అన్నారు. దీనివల్ల ప్రజల్లో పార్టీకి ఉన్న కాస్త మద్దతు కూడా పోతుందని పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ జీవిత కథతో రూపొందిన 'ఛావా' చిత్రం విడుదలైన అనంతరం.. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబును కీర్తిస్తూ మహారాష్ట్రకు చెందిన సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే అబు అసీమ్ నజ్మీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా శంభాజీ మహారాజ్‌ను వేధించిన ఔరంగజేబును ప్రశంసించడంపై అధికార కూటమి తీవ్రస్థాయిలో మండిపడింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఆయనపై చర్యలకు పట్టుబట్టింది. ఈ క్రమంలో బడ్జెట్ సమావేశాలు ముగిసే (మార్చి 26) వరకు ఆయనపై సస్పెన్షన్ విధిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయంపై ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ స్పందిస్తూ.. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు గాను అతడిని పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

రూ.55 లక్షలు కాజేసిన సైబర్ కేటుగాళ్లు

పోలీసులకు ఫిర్యాదు చేసిన యాజమాన్యం

జనంసాక్షి: సైబర్ కేటుగాళ్లు ఏకంగా భారత్‌లో విమానాలు తయారుచేసే హిందుస్థాన్ ఏరోనాటిక్స్‌నే మోసం చేసి రూ.55 లక్షలు కొల్లగొట్టారు. తాజాగా హాల్ జనరల్ మేనేజర్ అశోక్ కుమార్ సింగ్ పోలీస్ కంప్లైంట్ చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో పోలీసులు ఐటీ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు. 2024 మే నెలలో హాల్ సంస్థ మూడు ఫైటర్ విమానాలకు సంబంధించిన కొన్ని పార్టుల కోసం అమెరికాలోని కంపెనీని సంప్రదించింది. ఆ సంస్థ కూడా దీనికి ఈ-మెయిల్‌లో స్పందించింది. ఇదే సమయంలో ఎక్కడో ఒక ఫేక్ ఈ-మెయిల్ దీనిలో వచ్చి చేరింది. మోసగాళ్లు దాని ఆధారంగా డబ్బులు వసూలు చేశారు. "విమానాల విడిభాగాల కోసం హాల్, అమెరికాకు చెందిన పీఎస్ ఇంజినీరింగ్ ఇన్‌కార్పొరేటెడ్ అనే సంస్థను సంప్రదించింది. అధికారిక ఈమెయిల్ నుంచే సంప్రదింపులు మొదలయ్యాయి. మధ్యలో ఎక్కడో ఈమెయిల్ అక్షరం తొలగించిన ఈ మెయిల్ నుంచి సందేశాలు రావడం మొదలైంది. దీనిని అధికారులు గుర్తించలేదు. ఆ మెయిల్ సూచించిన ఖాతాకు 63,000 (రూ.55 లక్షలు) డాలర్లు చెల్లించారు. కానీ, పీఎస్ ఇంజినీరింగ్ మాత్రం తమకు డబ్బు ముట్టలేదని చెప్పడంతో అధికారులు కంగారుపడి ఖాతాలను సరిచూశారు. చివరికి తప్పుడు ఈమెయిల్ సూచించిన ఖాతాకు డబ్బు వెళ్లినట్లు గుర్తించారు" అని సీనియర్ పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. అమెరికా కంపెనీనే మోసం చేసిందా.. లేక భారత కంపెనీలు ఏమైనా చేశాయో స్పష్టత లేదని అధికారి అన్నారు.

హిందుస్థాన్ ఏరోనాటిక్స్‌కే టోకరా

కేంద్ర ప్రభుత్వంపై జీఎంఆర్ దావా

జనంసాక్షి: కేంద్ర ప్రభుత్వంపై దిల్లీ విమానాశ్రయం దావా వేసింది. రక్షణశాఖకు చెందిన విమానాశ్రయంలోకి వాణిజ్య విమానాలను అనుమతించడాన్ని సవాల్ చేస్తూ జీఎంఆర్ సంస్థ దావా వేసినట్లు తెలిపింది. గాజియాబాద్ విమానాశ్రయంలోకి వాణిజ్య విమానాలను అనుమతిస్తే దిల్లీ విమానాశ్రయం ఆర్థికంగా నష్టపోతుందని ఆరోపిస్తూ.. మార్చి 10న న్యాయస్థానంలో దావా దాఖలు చేసినట్లు పేర్కొంది. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా లేకపోతే ఒక విమానాశ్ర యానికి, మరో విమానాశ్రయానికి మధ్య 150 కి.మీ దూరం ఉండాలనే నిబంధనలను ప్రభుత్వం ఉల్లంఘించిందని అధికారులు దావాలో పేర్కొన్నారు. దిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు దాదాపు 30 కి.మీ దూరంలో ఉన్న హిండన్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి కొనసాగుతున్న ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమాన సర్వీసులకు ఇచ్చిన అనుమతిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోర్టును కోరారు. కాగా ఈ విషయంపై భారత విమానయాన మంత్రిత్వ శాఖ స్పందించాల్సి ఉంది. ప్రపంచంలోని అత్యంత రద్దీ గల విమానాశ్రయాల్లో దిల్లీ విమానాశ్రయం ఒకటి. గతేడాది దాదాపు 73.6 మిలియన్ల మంది ప్రయాణికులు దీనిని ఉపయోగించారు. అయితే ప్రభుత్వ రుసుములు పెరగడం వల్ల దాదాపు 21 మిలియన్ డాలర్లు నష్టపోయింది. దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయాల యాజమాన్యంలో జీఎంఆర్‌కు మెజారిటీ వాటా ఉంది.

పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి..

3449 మంది స్టూడెంట్స్ కోసం 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు.. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి)

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఈ నెల 21నుండి వచ్చే నెల 4వరకు జరుగనున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, విద్యుత్, పంచాయతి రాజ్, మున్సిపల్, ట్రెజరి, సమాచార, ఆర్టీసీ, రవాణా, పోస్టల్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 121 పాఠశాలలకు చెందిన 1725 మంది బాలురు,1724 మంది బాలికలు మొత్తం 3449 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు.
ఉదయం.9:30 నుండి మద్యాహ్నం12:30 వరకు జరుగుతాయని, విద్యార్థులను ఒక గంట ముందు నుండే పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారని, విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లును తహశీల్దార్లు పరిశీలించి ధ్రువీకరణ నివేదికలు అందచేయాలని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, సిట్టింగ్ స్క్వాడ్లు, ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారని, సెంటర్ కస్టోడియన్లు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సజావుగా పరీక్షలు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలపై కాకుండా క్లోజ్డ్ వాహనాలలో పోలీస్ భద్రత నడుమ తరలించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని, ప్రతి కేంద్రంలో అత్యవసర వైద్య చికిత్స కేంద్రాల ఏర్పాటుతో పాటు మొబైల్ సేవల వాహనం ఏర్పాటు చేయాలని, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర ముందులు అందుబాటులో ఉంచాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల విధులు నిర్వహించు సిబ్బందికి సైతం కేంద్రాలలోకి సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యూలేటర్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదని, నిశిత పరిశీలన తదుపరి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు అనుమతించాలని తెలిపారు. తనిఖీకి వచ్చే అధికారులను సైతం సెల్ ఫోన్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల లోపలికి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించడం వల్ల ఫోటోలు తీసి ప్రశ్నపత్రాలను లీక్ చేసే అవకాశం ఉంటుందని తద్వారా ఎందరో విద్యార్థులు ఇబ్బందులు పడతారని ఆయన పేర్కొన్నారు. బెంచీలు, ఫ్యాన్లు, లైటింగ్ సౌకర్యం ఉండాలని, ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.
ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా రూట్లు వారిగా అదనపు బస్సులు ఏర్పాటుచేయాలని సూచించారు.
పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 సెక్షన్ అమలు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా పకడ్బంధిగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఈఓ రాజేందర్, క్రైమ్ డిఎస్పీ నారాయణ, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా ద్వారా ఎంపికైన అమీనాబాద్ మోడల్ స్కూల్

నర్సంపేట మార్చి 17 (జనం సాక్షి)

కేంద్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టితో విద్య ద్వారా వ్యక్తి నిర్మాణం తద్వారా జాతి నిర్మాణం జరిగి సౌశీల్య వంతమైన భారత్ కోసం జాతి జీవనంలో నీతి నిజాయితీ అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే నాణ్యమైన విద్య అందించడానికి భవిష్యత్ తరాలు నైపుణ్య వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి . సోమవారం అన్నారు ఆయన మాట్లాడుతూ ఎంపికైన పాఠశాలకు ఐదు సంవత్సరాల కాలంలో ఒక కోటి రూపాయల మౌలిక వసతుల కోసం విద్యార్థుల మేధోసంపతి పెంపుకు కృషి పెంపొందించడం కోసం ఈ కోటి రూపాయలను ఐదు సంవత్సరాలలో ఖర్చు చేస్తుంది ప్రతి సంవత్సరానికి 20 లక్షలు, వీటిలో ప్రతి విద్యార్థిని విజ్ఞాన విహార యాత్రకు తీసుకెళ్తుంది ఏకరూప దుస్తులను పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందిస్తుంది. సైన్స్ మ్యాథ్స్ లాబరేటరీలను ఏర్పాటు చేస్తుంది విద్యార్థుల క్రమశిక్షణ కోసం ఎన్ ఎస్ స్ ని ఏర్పాటు చేస్తుంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తుంది రుచికరమైన పౌష్టికమైన భోజనం అందిస్తుంది డిజిటల్ క్లాసుల రూమ్ లు లాబరేటరీలు ఏర్పాటు చేస్తుంది విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భావి భారతంలో ఉత్తమ పౌరులుగా పారిశ్రామికవేత్తలుగా వాణిద్యవేత్తలుగా యువతను%స్త్ర% ప్రేరేపించే విధంగా నిలవాలని అన్నారు మీ ప్రాంతంలో పాఠశాలను ఎంపికకు కృషిచేసిన పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుల బృందానికి బిజెపి కృతజ్ఞతలు తెలియజేస్తుంది ఈ పథకానికి మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నర్సంపేట భారతీయ జనతా పార్టీ ధన్యవాదాలు తెలియజేస్తుంది డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా అటల్ దిక్కరింగ్ ల్యాబ్ ల కోసం పది లక్షల రూపాయల నిధులను కూడా అనేక పాఠశాలకు మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం పీఎం శ్రీ ఎంపికైన పాఠశాలకు కూడా నిర్వహణ నిధులు ప్రతి ఏటా ఇచ్చినట్టుగానే ఈ విద్యా సంవత్సరం కూడా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు దామరుప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దుంక దువ్వ రంజిత్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య నాయకులు జూలూరి మనీష్ గౌడ్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, సీనియర్ నాయకులు మురహరి విజయ్ మండల బీజేవైఎం అధ్యక్షులు కొంకటి నవీన్ రెడ్డి, భానోత్ రాజేందర్, మండల నాయకులు కీసరి సాంబ రాజు, లక్ష్మీనారాయణ , కాటి హరీష్ మామి డాల రమేష్, హరికృష్ణ,గణేష్, శ్రీనాథ్, నరేష్, సంతోష్, నరేష్,భవాని శంకర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజావాణి ఫిర్యాదులను త్వరితంగా పరిష్కరించాలి..

వరంగల్ ప్రతినిధి, మార్చి 17(జనంసాక్షి)

ప్రజావాణి లో స్వీకరించిన దరకాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి లతో కలసి జిల్లావ్యాప్తంగా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఫిర్యాదుదారులు పలు సమస్యలపై మొత్తం 94 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా వాణిలో రెవెన్యూ శాఖ కు సంబంధించి 20, పోలీసు శాఖ 11, వైద్య ఆరోగ్య శాఖ 7, పౌర సరఫరాల శాఖ 7, కలెక్టరేట్ 6, జిడబ్ల్యూఎంసి –6, విద్య శాఖ – 4 ధరఖాస్తులు, వివిధ శాఖలకు సంబంధించిన పలు సమస్యల పై దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించలేనిదరఖాస్తులను ఆయా దరకాస్తుదారునికి స్పష్టంగా తెలియపరచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.సీఎం ప్రజావాణిలో స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మండల ప్రత్యేక అధికారులతో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేపడుతున్న చర్యలు, విద్యుత్ సరఫరా, రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందుల ఏర్పాటులి తదితర అంశాలపై మండలాల వారీగా కులంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్య దేవి, ఆర్డీఓ లు , జిల్లా అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో ఘనంగా "ఆరంబ్"

కరీంనగర్ బ్యూరో, మార్చి 17 (జనంసాక్షి)

స్థానిక మంకమ్మ తోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో "ఆరంబ్" అనే పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలను పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో విధ్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ప్రకృతికి మానవాళికి మధ్య ఉన్న బంధాన్ని తెలపే నృత్య ప్రదర్శన, జంతువుల గొప్పతనం తెలిపే నృత్య ప్రదర్శన, ప్రకృతి గొప్పతనాన్ని తెలపే ప్రదర్శన, అందమైన ప్రకృతిని మనం ఏవిధంగా చిన్నాభిన్నం చేస్తూ, ఎలాంటి కష్టాలు కొని తెచ్చుకుంటున్నామో కళ్ళకు కట్టినట్లు చిన్నారులు తమ నృత్య ప్రదర్శన ద్వారా చూపించి, వాటికి తరుణోపాయాలను తమ నృత్య ప్రదర్శనల ద్వారా వివరించి అందరి మనసులను ఆకట్టుకున్నారు. చిన్నారులు సృజనాత్మకత నైపుణ్యంతో చేసిన ప్రదర్శనలు, ధారాళంగా మాట్లాడిన వైనం, చిన్నారుల ఆత్మ స్థైర్యం అందరినీ మంత్ర ముగ్ధులను చేశాయి.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు మాట్లాడుతూ... విద్యార్థులు కాలంతో పోటీ పడుతూ, సాంస్కృతిక, నైతిక విలువలను పెంపొందించుకుంటూ, ప్రస్తుత సమాజాన్ని అర్థం చేసుకొంటూ, అందమైన ప్రకృతిని మనం ఎలా కాపాడుకోవాలి, భవిష్యత్తులో ఎలాంటి కష్టాలు రాకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చిన్నారులకు కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. మారుతున్న టెక్నాలజిని విద్యా విషయాలకు అనుసంధానించుకుంటూ, ఎలాంటి సందేహాలకు తావు ఇవ్వకుండా ముమ్ముందుకు వెళ్లాలని, నేటి సమాజానికి విలవలతో కూడిన విద్యను అందిస్తూ ఆ క్రమంలో పిల్లలకు తల్లిదండ్రులు ఇవ్వవలసిన మానసిక ప్రోత్సాహం గురించి తగిన సలహాలు సూచనలు ఇస్తూ, విద్యార్థుల కృషిని అభినందించి అన్ని రంగాలలో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఇట్టి వార్షికోత్సవ వేడుకలు విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను, సృజనాత్మకతను, సాంస్కృతిక నైపుణ్యాలను పెంపొందించేలా చేస్తుంది అంటూ చిన్నారులను ఆశీర్వదించారు. ఇట్టి వార్షికోత్సవ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక క్రతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, టి.యస్వి.రమణ, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్, శ్రీకర్, శర్మిష్ట, గోపీకృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దర్జాగా తరలిస్తున్న రేషన్ బియ్యం

గంభీరావుపేట మార్చి 17 (జనం సాక్షి)

పేదలకందాల్సిన రేషన్ బియ్యం అక్రమ వ్యాపారులకు కాసులు కురిపిస్తున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా దర్జాగ నడుస్తోంది. అక్రమ రవాణా అడ్డుకట్ట వేసేందుకు పోలీసు అధికారులు అనేక చర్యలు తీసుకున్న రేషన్ మాఫియా అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఎన్ని సంస్కరణలు తెచ్చిన.. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించినా ఫలితం లేకుండాపోతోంది. సరైన నిఘా లేకపోవడం, సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వల్లే ఈ అక్రమ దందా దర్జాగా సాగుతోందనేది ఆరోపణలు. మండలం తో పాటు, గ్రామాల్లో రేషన్ బియ్యం సేకరించడానికి ఏజెంట్లను నియమించుకొని రూ.15 కి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. లబ్ధిదారుల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని కామారెడ్డి జిల్లాకు తరలించి అక్కడ రూ.23 నుంచి రూ.28 వరకు విక్రయించి కాసులు చేసుకుంటున్నారు.
సేకరించిన రేషన్ బియ్యాన్ని రాత్రి వేళ్లలో అక్రమ రవాణా ఇబ్బందిగా ఉండటం తో తెల్లవారుజామున పోలీసులు నిద్రకు ఉపక్రమించే సమయంలో దర్జాగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారు. తెల్లవారు జామున 3 గంటల నుంచి ఉదయం వరకు అక్రమ రవాణా కొనసాగుతుందని ఆయా గ్రామాల ప్రజలు బహిరంగానే చర్చించుకోవడం విశేషం. తెల్లవారుజామున పూర్తిగా చెక్కింగ్ లేకపోవడంతో వీరి అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకపోవడంతో అక్రమార్కుల వ్యాపారం మూడు పూలు ఆరుకా యలుగా విరాజిల్లు తోంది. జిల్లాలో పోలీసులు దాడులు చేస్తూ అక్రమ రేషన్ బియ్యాన్ని అడ్డుకొంటున్నప్పటికీ అక్రమ దందా ఆగడం లేదు. అధికారులు రేషన్ బియ్యం అక్రమ సరఫరాపై నిఘా పెడుతూ క్వింటాళ్ల కొద్ది స్వాధీనం చేసుకుంటున్నారు. జిల్లా కేంద్రంతో పాటు జిల్లా సరిహద్దు ప్రాంతాలైన పెద్దమ్మ స్టేజి మండలాల్లో అక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా అధికారులు పట్టుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ

ములుగు ప్రతినిధి, మార్చి 17(జనంసాక్షి)

ఆకు కూరలు, గుడ్లు, చేపలు, పాలు, పండ్లను ఎక్కువగా తీసుకోవాలి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం లోని భాగంగా కంటి చూపు లోపాలను గుర్తించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు, కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రారంభించారు.
రాష్ట్రీయ బాల సస్థ్య కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కంటి అద్దాలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, కంటి లోపాలను కంటి అద్దాలతో పాటు, పోషకాహారమైన ఆకు కూరలు, గుడ్లు, చేపలు, పాలు, పండ్లను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, జిల్లాలో మొదటి రెండు ఐస్క్రీనింగ్ కార్యక్రమాలను జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల నిర్వహించి 1427 మంది పిల్లలను గుర్తించి కంటి అద్దాలకు మూడవ స్క్రీనింగ్ నిర్వహించి 1219 మంది జాబితాను ప్రభుత్వానికి అందజేశాము. ఆర్బిఎస్కే ప్రోగ్రాం లోని వైద్యాధికారులు మరియు సిబ్బందితో అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ జరుపుతామని డిఎంహెచ్ఓ గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్కే జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్, ములుగు ప్రధాన ఆస్పత్రి కంటి నిపుణులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, డెమో సంపత్, డాక్టర్.శ్రీలత, డాక్టర్ మల్లికార్జున్, పాఠశాలల అధ్యాపకులు, హాస్టల్ వార్డెన్, ఆర్బిఎస్కే సిబ్బంది పాల్గొన్నారు.

పోచారం రిజర్వాయర్, నాగన్న మెట్ల బావిని అభివృద్ధి చేస్తాం

మంత్రి జూపల్లి కృష్ణారావు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 17 (జనం సాక్షి)

: నాగిరెడ్డి పేట మండలంలోని పోచారం రిజర్వాయర్ ను ఎకో టూరిజం, వాటర్ బేస్డ్ రిక్రియేషన్ గమ్యస్థానంగా అభివృద్ధి చేసి, ప్రోత్సహించడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? లింగంపేట గ్రామంలోని ప్రాచీన దిగుడు మెట్ల నాగన్న బావిని పునరుద్ధరించి పరిరక్షించడానికి ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అసెంబ్లీ లో అడిగిన ప్రశ్నకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బదులిచ్చారు. పోచారం రిజర్వాయర్ ను ఎకో టూరిజం, వాటర్ బేస్డ్ రిక్రియేషన్ గమ్యస్థానంగా అభివృద్ధి చేసే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలిపారు. ప్రాచీన దిగుడు మెట్ల నాగన్న బావి అభివృద్ధి ప్రతిపాదిన ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు. పోచారం రిజర్వాయర్, నాగన్న బావి అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, పోచారంలో రవాణ , బోటింగ్, పార్కింగ్, ట్రెక్కింగ్, చిన్న పిల్లల కోసం ఆటలు, నాగన్న బావి వద్ద ఫుడ్ కోర్టు, లైటింగ్, సీలింగ్ ఏర్పాటు, తదితర అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని వివరించారు.

లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి మార్కెట్ ఇవ్వాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 17 (జనం సాక్షి)

అర్హత కలిగిన నిరుపేద లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి సిద్ధంగా ఉంటే వెంటనే మార్కవుట్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ నుండి పలు శాఖల అధికారులతో కలిసి ఆర్డీఓ లు, సబ్ కలెక్టర్ లతో, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, ఎపిఓ లు, పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్లు, ఎల్.ఆర్.ఎస్., పన్నుల వసూళ్లు, త్రాగునీరు, ఉపాధి హామీ పథకం, నర్సరీ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిరుపేద లబ్ధిదారులు సిద్ధంగా ఉంటే మార్క్ అవుట్ వెంటనే ఇవ్వాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో మాడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికే ప్రారంభం చేయడం జరిగిందని, వాటి నిర్మాణాలు వెంటనే పూర్తిచేయాలన్నారు. లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు ఈ నెల 31 నాటికి 25 శాతం రెబేటు ఉన్నందున దరఖాస్తుదారులు నెలాఖరు లోగా చెల్లించుటకు దరఖాస్తుదారులు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. ఆర్డీఓ లు, సబ్ కలెక్టర్ లు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసి పోతున్నందున ప్రాపర్టీ టాక్స్ వంద శాతం వసూలు చేయాలనీ తెలిపారు. జిల్లాలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరం మేరకు అద్దె బోర్లు నుండి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని తెలిపారు. ప్రతీ రోజూ త్రాగునీటి సమస్యలపై వ్యతిరేక వార్తలు రావడం జరుగుతున్నదని, అట్టి వార్తలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, హౌసింగ్ పి.డి. విజయాపాల్ రెడ్డి, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి

చిల్డ్రన్ పార్క్ ప్రారంభంలో ఎస్పీ రాజేష్ చంద్ర

బిచ్కుంద మార్చి 17 (జనంసాక్షి)

పిల్లలు క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరక, మానసిక, సామాజికంగా అనేక ప్రయోజనాలు కలుగుతాయి. క్రీడలు ఆత్మవిశ్వాసం, సమన్వయం, సహనం, మరియు సమూహంలో కలిసి పనిచేసే నైపుణ్యాలను పెంపొందిస్తాయని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద సర్కిల్ పోలీస్ ఠాణాల్లో సోమవారం నాడు సందర్శించారు. బిచ్కుంద మండలకేంద్రంలో గల ఠాణాలో చిల్డ్రన్ పార్క్ ప్రారంభించారు. మొక్కలు నాటారు. అనంతరం పోలీస్ కార్యాలయాల సిబ్బందితో సమీక్షించారు. ఆయా మండలాల్లో కేసుల స్థితిగతులు, శాంతి భద్రతల పరిరక్షణ, సీసీ కెమెరాలు తదితర దొంగతనం కేసుల కేసుల వివరాలపై అరా తీశారు. కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డీఎస్పీ సత్యనారాయణ, బిచ్కుంద వలయాధికారి నరేష్, ఎస్సైలు మోహన్ రెడ్డి, భువనేశ్వర్, విజయ్ కొండా మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్బిన్ బోష్‌కు పీసీబీ లీగల్ నోటీసులు

ముంబయి ఇండియన్స్‌కు దూరమయ్యే అవకాశం

ముంబయి ఇండియన్స్ ఆల్ రౌండర్ కార్బిన్ బోష్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) లీగల్ నోటీసులు జారీ చేసింది. ముందుగా పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఆడేందుకు అంగీకరించి, హఠాత్తుగా ముంబయి ఇండియన్స్‌తో ఒప్పందం చేసుకోవడమే అందుకు కారణంగా తెలిపింది. సౌతాఫ్రికాకు చెందిన బోష్ ఈ ఏడాది పాకిస్థాన్ మీదే తన అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఆ సిరీస్‌లో సత్తా చాటడం వల్ల అతడ్ని పీఎస్ఎల్ ఫ్రాంఛైజీ పెషావర్ జల్మి తమ జట్టులోకి తీసుకుంది. అయితే గతేడాది జరిగిన ఐపీఎల్ మెగావేలంలో తాము కొన్న దక్షిణాఫ్రికా పేసర్ లిజాడ్ విలియమ్స్ గాయపడడం వల్ల ముంబయి ఇండియన్స్ అతడి స్థానాన్ని బోష్‌తో భర్తీ చేసుకుంది. ముందు పీఎస్ఎల్ ఫ్రాంఛైజీతో ఒప్పందం చేసుకుని, ముంబయి జట్టుకు మారడంపై పీసీబీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో బోష్‌కు పీసీబీ లీగల్ నోటీసులు పంపించింది. 2016లో పీఎస్ఎల్ ప్రారంభమైంది. ఇప్పటవరకు ఐపీఎల్, పీఎస్ఎల్ ఒకేసారి జరగలేదు. ఈ సారి మాత్రం రెండు లీగ్‌లు కొద్ది రోజుల వ్యవధిలోనే జరుగుతున్నాయి. మామూలుగా ఐపీఎల్ కంటే పీఎస్ఎల్ ముందు జరుగుతుంది. కానీ ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహించాల్సి రావడం వల్ల ఐపీఎల్ మొదలైన రెండు వారాలకు పీఎస్ఎల్ ప్రారంభం కానుంది. దీంతో బోష్ పీఎస్ఎల్‌కు దూరమై, ఐపీఎల్‌లోనే కొనసాగనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే అతడికి పీసీబీ నోటీసులిచ్చింది. లీగ్ నుంచి నిష్క్రమించడం వల్ల ఎదురయ్యే పరిణామాలను బోష్‌కు వివరించింది. ఈ విషయంపై వివరణ ఇవ్వాలని కోరింది. కాగా, ఐపీఎల్ 18వ ఎడిషన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరగనుంది. ఇప్పటికే అన్ని ఐపీఎల్ ఫ్రాంచైజీలు ప్రాక్టీస్?ను ముమ్మరంగా చేశాయి. ఐపీఎల్‌లో రాణించాలని విదేశీ ప్లేయర్లు సైతం తీవ్రంగా శ్రమిస్తున్నారు.

పీకల్లోతు కష్టాల్లో పాక్ బోర్డు

- ఛాంపియన్స్ ట్రోఫీతో పాక్‌కు తీవ్ర నష్టం
- దాదాపు రూ. 740 కోట్లు నష్టపోయిన బోర్డు

2025 ఛాంపియన్స్ ట్రోఫీ వల్ల పాకిస్థాన్‌కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఈ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చిన పాక్ ఆర్థికంగా భారీగా నష్టపోయినట్లు తెలుస్తోంది. టోర్నమెంట్ నిర్వాహణతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దాదాపు రూ. 740 కోట్లు నష్టపోయినట్లు కథనాలు వస్తున్నాయి. దీంతో నష్టాన్ని పూడ్చుకోవడానికి బోర్డు సతమతమవుతోంది. ఆటగాళ్ల ఫీజులు తగ్గించే ఆలోచన చేస్తున్నట్లు అక్కడి మీడియా పేర్కొంది. దాదాపు 29 ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నమెంట్ ఆతిథ్య హక్కులు దక్కించుకున్న పాకిస్థాన్ స్టేడియాల రెనొవేషన్ పనులపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే 58 మిలియన్ డాలర్లను రావల్పిండి, లాహోర్, కరాచీ స్టేడియాల ఆధునీకరణ పనుల కోసం వెచ్చించింది. ఇక ఈవెంట్ సన్నాహాల కోసం మరో 40 మిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. అంటే దాదాపు 98 మిలియన్ డాలర్ల ఖర్చు అయ్యింది. అయితే హోస్టింగ్ ఫీజు కింద పీసీబీకి 6 మిలియన్ డాలర్లే అందినట్లు తెలుస్తోంది. మరోవైపు టికెట్ విక్రయాలు, స్పాన్సర్‌షిప్‌లు కూడా అంతంత మాత్రంగానే వచ్చాయి. దీంతో పీసీబీకి దాదాపు 85 మిలియన్ డాలర్లు నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఇది పీసీబీకి కోలుకోలేని దెబ్బ అనే చెప్పుకోవాలి. పీసీబీ ఇంతటి భారీ నష్టాన్ని పూడ్చుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే ఆటగాళ్ల ఫీజుల్లో కోత విధించాలని డిసైడ్ అయ్యిందట. ఆటగాళ్ల మ్యాచ్ ఫీజును రూ.40 వేల నుంచి రూ.10 వేలకు పీసీబీ ఎలాంటి అధికారిక సమాచారం లేకుండా తగ్గించినట్లు అక్కడి మీడియా పేర్కొంది. అలాగే ఆటగాళ్లకు 5 స్టార్ హోటల్ వసతులను కూడా తగ్గించి, ఎకానమీ హోటళ్లతో సర్దుకోవాలని బోర్డు సూచించినట్లు సమాచారం.దాదాపు 29ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నమెంట్‌కు ఆతిథ్య హక్కులు దక్కించుకుంటే స్వదేశంలో పాక్ ఆడింది ఒక్క మ్యాచ్ మాత్రమే. అందులోనూ పాకిస్థాన్ ఓడింది. హైబ్రిడ్ మోడల్ వల్ల భారత్‌తో మ్యాచ్ దుబాయ్‌లో ఆడగా, బంగ్లాదేశ్‌తో జరగాల్సిన మూడో మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. దీంతో ఒక్క విజయం సాధించకుండానే పాక్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

6 టైటిల్ వేటలో చెన్నై

- పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌తో జట్టు
- బౌలింగ్ విభాగంలోనూ బలంగా చెన్నై

ఐపీఎల్ 2025 సీజన్ 18 మార్చ్ 22 నుంచి ప్రారంభం కానుంది. ఈసారి అన్ని జట్లు సమూల మార్పులతో బరిలో దిగుతున్నాయి. చాలా జట్లకు సారథులు కూడా మారిపోయారు. గత సీజన్‌లో గ్రూప్ దశకే పరిమితమైన చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి అదరగొట్టేందుకు ప్లేయింగ్ 11 సిద్ధం చేస్తోంది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ఐదు సార్లు టైటిల్ సాధించిన సీఎస్కే ఆరవ టైటిల్ కోసం అన్ని అస్త్రాల్ని సిద్ధం చేస్తోంది. ఈసారి సీఎస్కే జట్టులో సామ్ కుర్రాన్, డెవాన్ కాన్వే, రవిచంద్రన్ అశ్విన్, మహీంద్ర సింగ్ ధోని, రచిన్ రవీంద్ర, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే టీమ్ పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌తో ఉంది. ఇక బౌలింగ్ విభాగంలో పతిరానా, నాథన్ ఎల్లిస్, నూర్ అహ్మద్ వంటి ఆటగాళ్లతో బలంగా ఉంది. ఈసారి చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్‌ను రుతురాజ్ గైక్వాడ్ –డెవాన్ కాన్వే ప్రారంభించవచ్చని తెలుస్తోంది. లేదా డెవాన్ కాన్వే–రచిన్ రవీంద్ర ఓపెనర్లుగా దిగే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇక దీపక్ హుడా, రాహుల్ త్రిపాఠి, విజయ్ శంకర్ మిడిల్ ఆర్డర్ పటిష్టంగా ఉంటుంది. ఆల్ రౌండర్ కోటాలో శివమ్ దూబే, సామ్ కుర్రాన్, రవీంద్ర జడేజాలకు తిరుగులేదని చెప్పవచ్చు.

ఇక పేసర్లుగా మతీషా పతిరానా, అన్షుల్ కాంబోజ్ ఉంటే స్పిన్నర్‌గా అశ్విన్ కీలకం కానున్నాడు. మహీంద్ర సింగ్ ధోనీ కెప్టెన్ కాకపోయినా అంతా అతని కన్నుసన్నల్లోనే నడవనుంది. రుతురాజ్ గైక్వాడ్, డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, దీపక్ హుడా లేదా రాహుల్ త్రిపాఠి లేదా విజయ్ శంకర్, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోని, రవిచంద్రన్ అశ్విన్, సామ్ కుర్రాన్, మతీషా పతిరానా, అన్షుల్ కాంబోజ్ బెంచ్‌కు పరిమితమయ్యే ఆటగాళ్లలో ఖలీల్ అహ్మద్, నూర్ అహ్మద్, షేక్ రషీద్, ముకేష్ చౌదరి, గుర్నూర్ సింగ్, నాథన్ ఎల్లిస్, కమలేష్ నాగర్కోటి, రామకృష్ణ ఘోష్, శ్రేయస్ గోపాల్, వంశ్ బేడి, ఆండ్రీ సిద్ధార్థ్, జామీ ఓవర్టన్ ఉండవచ్చు.

భారీ అంచనాలతో బరిలోకి ఎస్ఆర్‌హెచ్

- షమి, జంపాతో మరింత పటిష్టంగా జట్టు
- బ్యాటింగ్ లైనప్ పై భారీ అంచనాలు

ఐపీఎల్ 2025 సీజన్ 18 మార్చ్ 22 నుంచి ప్రారంభం కానుంది. దాదాపు రెండు నెలలు సాగే ఈ మెగా టోర్నీలో సమూల మార్పులతో 10 ఫ్రాంచైజీలు పాల్గొంటున్నాయి. మెగా వేలం జరగడంతో ఈసారి అన్ని జట్లలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఆల్ టైమ్ హయ్యెస్ట్ ధరకు క్రీడాకారులు అమ్ముడుపోయారు. ఐపీఎల్ 2024 సీజన్ 17లో అదరగొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ అలియాస్ ఆరెంజ్ ఆర్మీ..కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో చేతులెత్తేసింది. టైటిల్ అవకాశాన్ని కోల్పోయింది. రన్నరప్‌గా నిలిచినా అందరి దృష్టినీ ఆకర్షించింది. ఎందుకంటే ఐపీఎల్‌లో అత్యధిక స్కోర్లను నమోదు చేసింది. ఈసారి ఎలాగైనా టైటిల్ దక్కించుకునేందుకు భారీ మార్పులు చేర్పులతో బరిలో దిగుతోంది. కెప్టెన్ పాట్ కమిన్స్, నితీష్ కుమార్ రెడ్డిలు కూడా జట్టులో చేరడంతో ఎస్ఆర్‌హెచ్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు మరింత బలం చేకూరింది. ఎందుకంటే ఈ ఇద్దరూ గాయాల కారణంగా ఎప్పుడు జట్టులో చేరతారో అనే అనుమానం ఉండింది. ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో గాయపడిన నితీష్ కుమార్ రెడ్డి మధ్యలోనే తప్పుకున్నాడు. ఐపీఎల్ 2025లో కొన్ని మ్యాచ్‌లకు దూరం అవుతాడని జట్టు యాజమాన్యం తొలుత ప్రకటించింది. అయితే అతడు పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్టు, బీసీసీఐ మెడికల్ టీమ్ క్లియరెన్స్ ఇచ్చినట్టు తెలుస్తోంది. దాంతో ఐపీఎల్ 2025 ప్రారంభం నుంచే నితీష్ కుమార్ రెడ్డి అందుబాటులో ఉంటాడు. గత సీజన్‌లో నితీష్ కుమార్ రెడ్డి 13 మ్యాచ్‌లు ఆడి 303 పరుగులు చేశాడు. 3 వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్‌లో నితీష్ రెడ్డి కోసం కావ్య పాప ఆరు కోట్లు ఖర్చు పెట్టి రిటైన్ చేసుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ మొదటి మ్యాచ్ మార్చ్ 23న రాజస్థాన్ రాయల్స్ జట్టుతో ఉంది. ఈసారి కూడా అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్‌లపై భారీ అంచనాలున్నాయి. అటు బౌలింగ్‌లో మొహమ్మద్ షమి, ఆడమ్ జంపా రావడంతో మరింత పటిష్టమైంది.

సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేయింగ్ 11 అంచనా ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్, అనికేత్ వర్మ, అభినవ్ మనోహర్, పాట్ కమిన్స్, హర్షల్ పటేల్, రాహుల్ చాహర్, మొహమ్మద్ షమి, ఆడం జంపా

ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ ధోనీ

పంజాబ్ కింగ్స్ హిట్టర్ శశాంక్ సింగ్

టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై పంజాబ్ కింగ్స్ హిట్టర్ శశాంక్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ మహేంద్ర సింగ్ ధోనీ అని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశాంక్ సింగ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ధోనీని తొలిసారి కలిసినప్పుడు తనను గుర్తుపట్టాడని తెలిపాడు. 'ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ ధోనీ. ఆయనో దిగ్గజం. ధోనీని నేను తొలిసారి కలిసినప్పుడు ఆయన నన్ను గుర్తుపట్టారు. అది నాకు చాలా పెద్ద విషయం. ఎందుకంటే ధోనీలాంటి దిగ్గజ ఆటగాడికి మన పేరు తెలియడం కంటే మించిన గొప్ప విషయం ఏం ఉంటుంది. ఆయన నాకు కొన్ని సలహాలు ఇచ్చారు. అవి నాకు బాగా ఉపయోగపడ్డాయి.' అని శశాంక్ సింగ్ తెలిపాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తనకు ఇష్టమని, అతని సారథ్యంలో ఆడటం తన కలని చెప్పాడు. 'ప్రతీ ఒక్కరు రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి సానుకూలంగా చెప్తారు. అతను ఆటగాళ్లకు అండగా ఉంటాడు. వారికి చాలా అవకాశాలు ఇస్తాడు. అతను చాలా తెలివైన కెప్టెన్. అతని ఫీల్డ్ సెటప్ చాలా ఫన్నీగా ఉంటుంది. నేను ఎవరి కెప్టెన్సీలోనైనా ఆడాలనుకుంటే అది రోహిత్ శర్మనే. అతను బోంబేకు చెందినవాడు. ఇప్పటికే అతనితో కలిసి ఒకసారి బ్యాటింగ్ చేసే అవకాశం దక్కింది. అప్పుడు ఆయన కెప్టెన్ కాదు. అతని సారథ్యంలో ఆడాలని ఉంది. అదే నా కోరిక'అని శశాంక్ సింగ్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో శశాంక్ సింగ్ పంజాబ్ కింగ్స్ తరఫున బరిలోకి దిగనున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్లలో శశాంక్ సింగ్ సంచలన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. దాంతో అతన్ని పంజాబ్ కింగ్స్ రూ. 5 కోట్లకు తీసుకుంది.

దండం పెడుతున్నాం.. దయ చూపండి

- టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు రేషన్ కార్డుల డ్రైవ్
- జర్నలిస్టులకు రేషన్ కార్డులు ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డికు వినతి

ఖమ్మం, మార్చి 17 (జనంసాక్షి) :
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో రేషన్ కార్డులు లేని జర్నలిస్టులకు రేషన్ కార్డులు అందించేందుకు టిడబ్ల్యూజేఎఫ్ సోమవారం శ్రీకారం. చుట్టింది.. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఐడిఓసీ భవనంలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. వార్తల సేకరణ అంశంలో విధులలో బిజీగా ఉంటూ తమ కుటుంబాన్ని కుటుంబ సభ్యులను కూడా పట్టించుకోకుండా వార్త సేకరణ లక్ష్యంగా పనిచేస్తున్న జర్నలిస్టులు జర్నలిస్టులకు రేషన్ కార్డులు లేకపోవడంతో టీ డబ్ల్యూజేఎఫ్ ద్రుష్టి సారించి స్పెషల్ డ్రైవ్ చేపట్టింది.. మరి కొంతమంది జర్నలిస్టులకు వాళ్ళ కుటుంబ సభ్యుల పేర్లు చిన్న పిల్లల పేర్లు నమోదులో అంశంలో కూడా రేషన్ కార్డులో నమోదు కాకపోవడంతో ఈ అంశాలను పరిగణలోకి తీసుకున్న టి డబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో రేషన్ కార్డ్ స్పెషల్ డ్రైవ్ చేపట్టింది.. ఈసందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ నేతలు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కు చేతులు చేతులు జోడించి సంస్కారంతో నమస్కరించి వేడుకున్నారు. రేషన్ కార్డు లేని జర్నలిస్టులకు తొలి ప్రాధాన్యతగా కొత్త రేషన్ కార్డులు తక్షణమే ఇచ్చేలా చూడగలరని మనవి చేసింది టిడబ్ల్యూజేఎఫ్.. అనేకమంది జర్నలిస్టులు పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు కావడంతో వారి ఆర్థిక స్థితిగతులు ఏమాత్రం ఆశాజనకంగా లేవని, ఏ పథకానికైనా రేషన్ కార్డును ప్రాతిపదికగా తీసుకుంటున్నారని, జర్నలిస్టుల దీనావస్థలను దృష్టిలో పెట్టుకొని వారికి వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాల్సిందిగా దండం పెట్టి విజ్ఞప్తి చేశారు.. అర్హత కలిగిన జర్నలిస్టుల సంక్షేమం కోసం టీ డబ్ల్యూ జేఎఫ్ అహర్నిశలు కృషి చేస్తుందని నేతలు అన్నారు.. స్పందించిన ఆధనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి డి.ఎస్.ఓ అధికారిని పిలిచి జర్నలిస్టులకు రేషన్ కార్డుల అంశంపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నేతలు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, కూరకుల గోపి, యోగినాటి మాధవ్, మానుకొండ రవికిరణ్, అయ్యప్ప, యాకేష్, కేవి, ఎస్,కే జానిపాషా, సాగర్, సుభాన్, మూర్తి, ఉపేందర్, శ్రీనివాస్, దేవేందర్, బిక్షం, ప్రభాకర్, కంభంపాటి శ్రీనివాసరావు, మధుసూదన్, కెమెరమెన్లు యాకుబ్ పాష, ఫయాజ్, అర్షద్, గణేష్, మహిళ రిపోర్టర్లు మధు శ్రీ, మౌనిక, టౌన్ రిపోర్టర్ రవి, కిరణ్, పాల్గొన్నారు.

కళ్యాణం కమనీయం

- అంగరంగ వైభవంగా ఆది దేవుని కల్యాణం
- కన్యాదాతలుగా ఈశ్వరగారి సురేష్ నాగలక్ష్మి దంపతులు
- కల్యాణానికి వేలాదిగా తరలివచ్చిన శివ పార్వతులు
- మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాల సమర్పణ

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 17 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజారాజేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం అంగరంగ వైభవంగా శివ పార్వతుల కల్యాణమును ఆలయ అర్చకుల వేద మంత్రాల మధ్య నిర్వహించారు.రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిగ వున్న శివ పార్వతులు, భక్తులు తరలివచ్చారు. పురవీధులన్ని భక్తులతో కిక్కిరిసిన పోయాయి. ఆలయం ముందు, ఆలయ ఆవరణలో భక్తులు శివకల్యా ణం తిలకించేందుకు ఆలయ అధికారులు ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు.స్వామి వారి ఎదుర్కోళ్ళు కార్యక్రమని ఆలయము ముందు బాగాన నిర్వహించగా శివయ్యకు పెద్దలుగా ఆలయ అర్చకులు ఉండగా పార్వతి దేవికి ఆలయ ఈవో,భాజపా జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ వ్యవహరించారు. స్వామివారికి కట్న కానుకల కింద రూ 550 కోట్లు యిస్తామని ఒప్పుకున్నారు. చైర్మన్ చాంబర్ వద్ద కళ్యాణ వేడుకలను ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు.ఎదుర్కోళ్ళు కార్యక్రమంలో మేళా తలాలతో ఉత్సవ మూర్తులను కల్యాణ వేదిక పైకి చేర్చారు.మున్సిపల్ కమిషనర్ అన్వేష్ ఆధ్వర్యంలో కార్యాల యం నుండి మేళా తాళాలతో పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు, పండ్లను ఆలయ ఈవోకు అందచేశారు. స్వామివారి కళ్యాణం అభిజిత్ లగ్న సుముహూర్తము ఉదయం 10.55 నుండి 12.50 వరకు స్వామి వారి కల్యాణంను ఆలయ అర్చకులు వేద మంత్రాల మధ్య కళ్యాణ తంతు నిర్వహించారు.

కన్యాదాతలుగా ఈశ్వరగారి సురేష్ – నాగలక్ష్మి వ్యవహరించారు. మారో వైపు శ్రీ స్వామి వారి కళ్యాణం జరుగుతుండగా శివ పార్వతులు ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకోని శివుడితో పెళ్లి జరిగినట్లు భావించారు. శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య కళ్యాణం తిలకించ డానికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిగా శివపార్వుతులు, ట్రాజెండర్లు, భక్తులు తరలివచ్చారు. రాజన్న ఆలయంతో పాటు ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపో యింది. దాదాపు 2 గంటల పాటు జరిగిన కళ్యాణంను భక్తులు అసక్తిగా తిలకించారు. ప్రధానంగా కళ్యాణం జరిగేటప్పుడు శివ పార్వతులు చేతిలో త్రిశూలను కదలిస్తూ, ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకుని తమ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు.కల్యాణనికి సుమారు 50 వేలకు పైగా భక్తులు పాల్గొన్నారు. కల్యాణ వేడుకలలో భాగంగా ఆదివారం సాయంత్రం ప్రభుత్వ విప్,ఎంఎల్ఏ అది శ్రీనివాస్ ప్రభుత్వం ద్వారా పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పించారు.ఏఎస్పి శేషాద్రిని రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ సిఐ. వరప్రసాద్,రూరల్ సీఐ శ్రీనివాస్, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సీఎఫ్ ఏఎస్ఐ మహేందర్,కరణ్ సింగ్ ఆధ్వర్యంలో బారి బందోబస్తును ఏర్పాటు చేశారు.శివకళ్యాణ వేడుకలలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి,ప్రతాప రామకృష్ణ,మున్సిపల్ కమీషనర్ అన్వేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్,మాజీ కౌన్సిలర్లు, పలు పార్టీల నాయకులు, ఆలయ ఏఈవోలు, సిబ్బంది, శివపార్వతులు, భక్తులు, ట్రాంజందర్లు పాల్గొన్నారు.

భుజం మీద భూమి కవితా సంపుటి ఆవిష్కరణ

ఖమ్మం మార్చి 17 (జనంసాక్షి) :
ప్రముఖకవి, వాగ్గేయకారుడు, కన్నెగంటి వెంకటయ్య కవితా సంపుటి "భుజం మీద భూమి" పుస్తకాన్ని ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ సోమవారం న్యూవిజన్ కాలేజ్ లో ఆవిష్కరించారు సభ అధ్యక్షులు జాషువా సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు ముప్వ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ప్రముఖ సాహిత్యం విమర్శకులుగా గుంటూరు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ.. కన్నెగంటి "భుజం మీద భూమి" పుస్తకం లోని అంశాలు, హృదయంలో దాగి ఉన్న భావాన్ని సాహిత్యాన్ని చాలా చక్కగా అర్థవంతంగా సభికులకు అర్థమయ్యే విధంగా, కవిలో దాగి ఉన్న దళిత సాహిత్యాన్ని, వామపక్ష భావజాలాన్ని సాహిత్య స్వరూపాన్ని కళ్లకు కట్టే విధంగా ఆద్యాంతం సభికులకు ఆనందింపజేసే విధంగా పాటల ద్వారా మాటల ద్వారా రంజింఎజేశాని కొనియాడారు.? కవి ఐనాల సైదులు మాట్లాడుతూ "భుజం మీద భూమి" పుస్తకాన్ని సూక్ష్మంగా కవిలో దాగి ఉన్న సాహిత్యాన్ని నేటితరం యువతీ యువకులకు సాహిత్య ప్రేమికులకు అర్థం పట్టే విధంగా చాలా చక్కగా వివరించడం జరిగిందన్నారు.

ఈ పుస్తకాన్ని కన్నెగంటి వెంకటయ్య జన్మస్థలం అయినా లాలాపురం ప్రముఖ సిపిఎం జిల్లా నాయకులు సంక్రాతి మధుసూదన్ రావుకి అంకితం ఇవ్వడం జరిగింది. ఈ పుస్తకాన్ని వారి కుమారుడు సంక్రాంతి రవికుమార్ అందజేయడం జరిగింది. సభాధ్యక్షులు ముప్వ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు గాయకుడిగా గేయ రచయితగా కవిగా ఉన్న కన్నెగంటి నేటి నుండి బుక్కు రూపంలో బుక్ అయిపోయాడు అని చమత్కరించారు.

భవన నిర్మాణ కార్మికుడి ప్రమాదవశాత్తు మృతి

అల్వాల్, మార్చి 17(జనంసాక్షి):
అల్వాల్ వెంకటాపురంలో నిర్మాణంలో ఉన్న భవనంపై పని చేస్తున్న భవన నిర్మాణ కార్మికుడు నరసింహ (42) ప్రమాదవశాత్తూ కిందపడి మృతి చెందాడు. మహబూబ్‌నగర్ జిల్లా కొల్లం పల్లి గ్రామానికి చెందిన నరసింహ నిర్మాణ పనుల్లో భాగంగా భవనంపై పనిచేస్తుండగా ఒక్కసారిగా జారి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతడు తీవ్రంగా గాయపడి అక్కడ కక్కడే మృతిచెందినట్లు తెలుస్తోంది. స్థానికుల సమాచారం ప్రకారం, భవన నిర్మాణ స్థలంలో రక్షణ ఏర్పాట్లు తగినంతగా లేకపోవడం ప్రమాదానికి కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న అల్వాల్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు.

ఉపరాష్ట్రపతికి ధన్‌ఖడ్‌కు ఎంపీ రవిచంద్ర పరామర్శ

ఖమ్మం మార్చి, 17 జనంసాక్షి : ఇటీవలే అనారోగ్యానికి గురై విశ్రాంతి తర్వాత కోలుకుని పార్లమెంట్ కు హాజరైన ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ ను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉప నేత, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సహచర ఎంపీలతో కలిసి సోమవారం పరామర్శించారు. పార్లమెంట్ ఆవరణలోని రాజ్యసభ చైర్మన్ ఛాంబర్లో ఈ మేరకు ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు. ప్రజలు, దేవుని ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకో వడం పట్ల ఎంపీ రవిచంద్ర ఆనందం వ్యక్తం చేశారు. మరింత కాలం ప్రజా సేవకు అంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఉపరాష్ట్రపతిని కలిసి పరామర్శించిన వారిలో తెలంగాణకు చెందిన భాజపా ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ కూడా ఉన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
18 మార్చి 2025

అడుగు జాగానూ వదలని ఆక్రమణలు

- హైడ్రా ప్రజావాణికి 59 ఫిర్యాదులు

హైదరాబాద్, మార్చి 17 (జనంసాక్షి) : ప్రభుత్వ స్థలాలే కాదు.. నాలా, రహదారి అనేది తేడా లేకుండా ఆక్రమణలకు పాల్పడుతున్నారని హైడ్రాకు ఫిర్యాదులు వస్తున్నాయి. నాలా, రహదారి వద్ద ఏమాత్రం అవకాశం ఉన్న అడుగు జాగాను కూడా కబ్జాచేసి నిర్మాణాలు చేపడుతున్నారని పలువురు పిర్యాదులు అందజేశారు. సంపన్నుల కాలనీలు, సామాన్యులుండే బస్తీలు ఏవీ ఆక్రమణలకు అతీతం కాదని హైడ్రాకు వచ్చిన ఫిర్యాదులు చెబుతున్నాయి. సోమవారం హైడ్రా నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 59 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులను నేరుగా స్వీకరించడమే కాకుండా.. అక్కడికక్కడే విచారణ చేపట్టి.. సంబంధిత అధికారులకు వాటి పరిష్కార బాధ్యతలను హైడ్ఆ కమిషనర్ ఏవీ రంగనాథ్ అప్పగించారు. ప్రభుత్వ భూమితో పాటు ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల పరిరక్షణకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని.. ఎక్కడా కబ్జా కాకుండా చూడాలని హైడ్రా కమిషనర్ అధికారులకు సూచించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12లోని శ్రీ వేంకటేశ్వర కోపరేటివ్ హౌసింగ్ సొసైటీలో ఓపెన్ ప్లేస్ (ప్రజావసరాలకు ఉద్దేశించిన) 600 గజాల స్థలంతో పాటు.. తన ఇంటి స్థలాన్ని కూడా కొంతమేర వెనుక వైపు ఉన్న ప్లాట్ యజమాని కబ్జా చేశారని అన్నపూర్ణ అనే మహిళ హైడ్రాకు ఫిర్యాదు అందజేశారు. నాగిరెడ్డి గొలుసు కట్టు చెరువు ఎఫ్‌టీఎల్ పరిధితోపాటు.. నాలాను, బఫర్ జోన్‌లో అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయని యాప్రాల్ జాయింట్ యాక్షన్ కమిటీ ఫిర్యాదు చేసింది. ఈ చెరువుకు రూ. 1.20 కోట్లు పెట్టి ప్రభుత్వం వేసిన ఫెన్సింగ్‌ను తొలగించి బఫర్ జోన్‌లో ప్రహరీ నిర్మిస్తున్నారని.. వెంటనే వాటిని తొలగించాలని కమిటీ హైడ్రాను కోరింది. హయత్‌నగర్ మున్సిపాలిటీ సర్కిల్ 3 లోని వివేకానందనగర్ కాలనీలో 25 అడుగుల రహదారిని ఆక్రమించి ఏకంగా ఇల్లు నిర్మించేశారని.. గతంలో మున్సిపాలిటీ అధికారులు కూల్చేసినా.. మళ్లీ ఇంటిని నిర్మించేశారని ఫిర్యాదు చేశారు. కేపీహెచ్‌బీలో ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న సర్వీసు రోడ్డును మొత్తం ఆక్రమించి చిరు వ్యాపారాల పేరిట దందాలు చేస్తున్నారని.. అక్కడ తోపుడు బళ్లపై వ్యాపారాలే కాదు.. శాశ్వతంగా డబ్బాలు పెట్టి మొత్తం రోడ్డును ఆక్రమించేశారని.. దీంతో ఆ మార్గంలో వెళ్లలేని పరిస్థితి ఉందని కేపీహెచ్‌బీ ఫేస్ 1, 2 రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. సర్వీసు రోడ్డులోని దుకాణాలను తొలగిస్తే కాలనీవాళ్లు ఈ దారులను వినియోగించే అవకాశం ఉంటుందని.. చాలా వరకు ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌జామ్‌లు తొలుగుతాయని పేర్కొన్నారు. నార్త్ లాలాగూడలోని స్లమ్‌లో 940 గజాలు ప్రజావసరాలైన పాఠశాల, కమ్యూనిటీ హాల్‌కోసం కేటాయించగా.. అందులో 160 గజాల స్థలం తనదంటూ ఓ వ్యక్తి ఇంటిని నిర్మిస్తున్నారని ఫిర్యాదును స్థానికులు అందజేశారు.

డీకే అరుణ ఇంట్లో చోరీపై దర్యాప్తు

- సీసీ కెమెరాల ఫుటేజీ సాయంతో గుర్తించే ప్రయత్నాలు
- డీసీపీ విజయ్ కుమార్

హైదరాబాద్, మార్చి17 (జనంసాక్షి) : బీజేపీ ఎంపీ డీకే అరుణ ఇంట్లో చోరీ కేసు వ్యవహారానికి సంబంధించి వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ కీలక వివరాలు వెల్లడించారు. ఆదివారం తెల్లవారుజామున ఎంపీ డీకే అరుణ ఇంట్లోకి అగంతకుడు ప్రవేశించాడని.. ఈ కేసులో సైంటిఫిక్ ఎవిడెన్స్ ఉపయోగించి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. సీపీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అయితే, ఇంట్లోకి చొరబడ్డ దొంగ.. ఎలాంటి వస్తువులు దొంగిలించలేదని డీసీపీ తెలిపారు. అసలు అగంతకుడు ఎందుకు వచ్చాడు అనే విషయంపై విచారణ చేస్తున్నామన్నారు. డీకే అరుణ ఇంటి వద్ద, పరిసర ప్రాంతాల్లో పోలీస్ గస్తీ పెంచుతామన్నారు. విచారణకు అవసరమైన వివరాలను డీకే అరుణ ఇచ్చారని డీసీపీ తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోందని.. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని డీసీపీ విజయ్ కుమార్ చెప్పారు. అగంతకుడు ఇంట్లోకి చొరబడటంపై డీకే అరుణ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం నాడు డీకే అరుణ నివాసానికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారు. ఆమె ఇంటిని పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అదేవిధంగా ఇంట్లో పని చేసే వర్కర్స్ స్టేట్‌మెంట్ నమోదు చేశారు. ఇక చోరీ వ్యవహారంపై డీకే అరుణ స్పందించారు. జరిగిన మ్యాటర్ అంతా చెప్పేశారు. తమ ఇంట్లోకి ఓ అగంతకుడు ప్రవేశించి అలజడి సృష్టించాడని డీకే అరుణ చెప్పారు. వచ్చిన వ్యక్తి ఇంట్లో ఒక్క వస్తువు కూడా తీసుకుపోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు కాల్ చేసి మాట్లాడారని ఎంపీ చెప్పారు. తాను 30 ఏళ్లుగా జూబ్లీహిల్స్‌లోనే నివాసం ఉంటున్నానని.. కానీ, ఎప్పుడూ ఇలా జరుగలేదన్నారు. తమకు భద్రత కల్పించాలని సీఎంను కోరినట్లు డీకే అరుణ తెలిపారు. అగంతకుడు రోడ్ నెంబర్ 45లో నుండి తమ ఇంటి వెనుక వైపు నుండి ఎంటర్ అయినట్లు ఎంపీ తెలిపారు. ఉదయం 3.28 గంటలకు ఇంట్లోకి ప్రవేశించి ఇల్లు మొత్తం తిరినినట్లు ఆమె చెప్పారు. కొన్ని కెమెరాలు ఆఫ్ చేసి, గంటన్నర పైగా ఇల్లు మొత్తం తిరిగాడని తెలిపారు. సీసీఫుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని.. ఇంట్లోకి అగంతకుడు వచ్చిన సమయంలో తమ మనమరాలు ఇంట్లోనే ఉందన్నారు. అగంతుకుడుని చూసి గట్టిగా అరిచి ఉంటే, అమ్మాయిపైన ఏదైనా దారుణానికి ఒడిగట్టి ఉంటే ఏంటి పరిస్థితి అనే భయంలో తామున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటన తరువాత ఇంట్లో పిల్లలు భయపడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి, సీపీ కాల్ చేసి అడిగారని.. జరిగిన విషయం మొత్తం చెప్పానన్నారు డీకే అరుణ. అయితే, ఇంట్లో నుంచి వెళ్లిపోయే ముందు రోడ్ నెంబర్ 45 నుంచి అగంతకుడు నాంపల్లి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారన్నారు. నాంపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఎటు వెళ్లాడనేది ఇంకా క్లారిటీ లేదన్నారు. తనకు ఎవరిపై అనుమానం లేదని.. తమకు ఎవరితోనూ గొడవలు కూడా లేవన్నారు. అగంతకుడు ఎందుకు వచ్చాడనేది పోలీసుల విచారణలో తేలాల్సి ఉందన్నారు ఎంపీ. డీకే అరుణ ఇంట్లో అగంతకుడు చొరబడిన ఘటనపై పోలీసుల దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, జూబ్లీహిల్స్ ఏసీపీలు ఎంపీ డీకే అరుణ ఇంటికి చేరుకున్నారు. సీసీ కెమెరాలను పరిశీలించారు. ఎంపీ ఇంట్లో అగంతకుడు గంటన్నరకు పైగా సంచరించినట్లు పోలీసులు గుర్తించారు. రోడ్ నెంబర్ 45లో ఆటో తీసుకొని నాంపల్లి రైల్వే స్టేషన్ వెళ్లినట్లు గుర్తించారు. ఇంట్లోకి వచ్చిన అగంతకుడు.. కొన్ని సీసీ కెమెరాలను ఆఫ్ చేశాడు. ఇంటి మొత్తాన్ని రెక్కీ నిర్వహించిన తరువాతే ఇంట్లోకి ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు. అగంతకుడికి, ఇంట్లో పని చేసే పని మనుషులకు ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చేసిన జిహెచ్ఎంసి

హైదరాబాద్, మార్చి17 (జనంసాక్షి) : హైదరాబాద్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ అధికారులు దృష్టి పెట్టారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినా వెంటనే యాక్షన్ తీసుకుంటు-న్నారు. తాజాగా జూబ్లీహిల్స్, రహమత్ నగర్‌లో జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేతలు ప్రారంభించారు. రోడ్డును ఆక్రమించి నిర్మించిన వైన్ షాప్‌తో పాటు- షెడ్లను నేలమట్టం చేశారు. కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, స్థానికుల ఫిర్యాదుతో అక్రమాలను కూల్చివేశారు. గతంలో పలుమార్లు నోటీ-సులు ఇచ్చిన వైన్ షాపుల నిర్వాహకులు పట్టించుకోకపోవడంతో జీహెచ్ఎంసీ టౌన్ ఎ÷-లానింగ్ అధికారులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగుతున్నాయి. జీహెచ్ఎంసీ అధికారుల కూల్చివేతలపై ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.

బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌ను కొట్టివేత

- ఓబులాపురం మైనింగ్ కేసు

హైదరాబాద్, మార్చి17 (జనంసాక్షి) : ఓబులాపురం మైనింగ్ కేసులో బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ప్రస్తుతం ఈ కేసు సీబీఐ కోర్టులో విచారణ దశలో ఉన్నందున పిటిషన్‌పై విచారణ చేపట్టలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై 2009లో సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసులో గాలి జనార్దన్‌రెడ్డి, బీవీ శ్రీనివాస్‌రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేయగా.. ప్రస్తుతం వారు బెయిల్‌పై ఉన్నారు. ఈ కేసులో భాగంగా ఓబులాపురం గనులను పరిశీలించిన సర్వే విభాగం అధికారి అక్రమాలు చోటు-చేసుకున్నట్లు- నివేదిక ఇచ్చారు. గతేడాది జనవరిలో సీబీఐ కోర్టులో సర్వే విభాగం అధికారిని క్రాస్ ఎగ్జామినేషన్ కూడా చేశారు. అయితే, ఆ అధికారి తప్పుడు సమాచారం ఇచ్చారని ఆర్నెళ్ల తర్వాత సీబీఐ కోర్టులో బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆయన్ను మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌ను సీబీఐ కోర్టు కొట్టివేసింది. సీబీఐ కోర్టు ఉత్తర్వులను ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ కోర్టు ఓఎంసీ కేసును వేగంగా విచారిస్తోందని తెలిపింది. ఈ దశలో సాక్షిని మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు అవకాశం ఇవ్వలేమని స్పష్టం చేసింది. బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌లో సరైన కారణాలు కూడా పేర్కొనలేదని తెలిపింది.

బిఆర్ఎస్ నేతల తీరు దారుణం

- సిఎం రేవంత్‌పై అదేపనిగా ఆరోపణలు
- మండిపడ్డ కాంగ్రెస్ ఎంపి బలరామ్ నాయక్

న్యూఢిల్లీ, మార్చి17 (జనంసాక్షి) : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మీద బీఆర్ఎస్ నేతలు లేని పోని నిందలు వేస్తున్నారని మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ బలరామ్ నాయక్ ఆరోపణలు చేశారు. సోమవారంఢిల్లీ వేదికగా బలరామ్ నాయక్ మీడియాతో మాట్లాడారు. మీడియా సోదరులు ప్రజా సేవకులని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి జర్నలిస్టులను ఒక్క మాట కూడా అనలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు బోనస్ ఇచ్చామని గుర్తుచేశారు. మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు. రైతులకు బేడీలు వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.అప్పుల పాలైన తెలంగాణను అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ బలరామ్ నాయక్ చెప్పారు. ఇచ్చిన అన్ని హామీలను, గ్యారెంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు అందరితో సీఎం రేవంత్‌రెడ్డిని తిట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఇబ్బంది పెట్టే విధంగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని మడిపడ్డారు. తెలంగాణలో అప్పులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. కాస్మోటిక్స్, మెస్ చార్జీలను కూడా రేవంత్ ప్రభుత్వం పెంచిందని కాంగ్రెస్ ఎంపీ బలరామ్ నాయక్ తెలిపారు.రైతులకు బోనసులు కూడా ఇచ్చామని అన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాలా పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై ఇలాంటి నిందలు వేయడం బీఆర్ఎస్ నేతలకు సరికాదన్నారు. తాము బీఆర్ఎస్ నేతలపై ఎలాంటి అక్రమ కేసులు పెట్టలేదని చెప్పారు. తెలంగాణ కోసం కష్టపడి పనిచేసిన తమపైనే కేసీఆర్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిందని విమర్శలు చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారని ఎంపీ బలరామ్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టడం హర్షణీయం

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి

హైదరాబాద్, మార్చి 17 (జనంసాక్షి) : తెలుగు యూనివర్సిటీకి గొప్ప సాహితీవేత్త, వనపర్తి నియోజకవర్గం తొలి ఎమ్మెల్యే సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టడం హర్షణీయం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి రచించిన 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' అనే గొప్ప గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం ప్రధానం చేసిందని చిన్నారెడ్డి గుర్తు చేశారు. గోల్కొండ పత్రిక ద్వారా ప్రజలను జాగృత పర్చిన గొప్ప సంపాదకులు సురవరం ప్రతాప్ రెడ్డి అని చిన్నారెడ్డి కొనియాడారు. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలన్న వనపర్తి నియోజకవర్గం ప్రజల చిరకాల కోరిక అసెంబ్లీ తీర్మాణంతో నెరవేరిందని చిన్నారెడ్డి అన్నారు. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి, రాష్ట్ర కేబినెట్ కు, అసెంబ్లీ సభ్యులకు చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

అధ్వానంగా ఎస్సారెస్పీ కాలువలు

- చివరి భూములకు అందని నీరు

కరీంనగర్, మార్చి17 (జనంసాక్షి) : కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఉన్న ఎస్సారెస్పీ కాలువలు అధ్వానంగా మారాయి. కాలువల మరమ్మతులు చేయకపోవడంతో పిచ్చి మొక్కలు నిండి ఉన్నాయి. కొత్త జిల్లాలు ఏర్పాటైన తరువాత టేలాండ్ ప్రాంతాలకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో సంబంధిత ఎస్సారెస్పీ అధికారుల పర్యవేక్షణలో ఉపాధిహామీ పథకం ద్వారా కాలువలన్నింటిని మరమ్మతులు చేయించారు. దీంతో మండలంలో ఉన్న ఎస్సారెస్పీ కాలువల్లో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించడంతో ఎస్సారెస్పీ నీరు చివరి ప్రాంతాలకు చేరింది. తరువాత ఈ కాలువల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీంతో మళ్లీ ఈ కాలువలు పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో నిండి పోయింది. అక్కడక్కడ కాలువల్లో సీసీ కూడా పోయింది. దీంతో కాలువ నీరు చివరి ప్రాంతాలకు అందకపోవడంతో రైతులు బావులను ఆశ్రయిస్తున్నారు. గతంలో ఎన్నోసార్లు సంబంధిత కాంట్రాక్టర్లు నామమాత్రపు పనులు చేసి చేతులు దులుపుకున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు సీఎం చంద్రబాబు కాలువల చుట్టు సీసీ చేశారని అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎవరూ వీటిని పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ కాలువల్లో పెరిగిన చెత్తను తొలగించి మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఓయూ కోర్సుల వన్‌టైమ్ ఛాన్స్ పరీక్షలు ఖరారు

హైదరాబాద్, మార్చి17 (జనంసాక్షి) : ఉస్మానియా యూనివర్సిటీ- పరిధిలోని పీజీ కోర్సుల వన్ టైం ఛాన్స్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ తదితర కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ వన్ -టైం ఛాన్స్ బ్యాక్ లాగ్ పరీక్షలను ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు- ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ లో చూసుకోవాలని సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ-పరిధిలోని ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు- ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ఆగస్టులో జరిగిన ఐదేళ్ల ఇంటిగ్రే-టె-డ్ ఎంబీఏ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్ లాక్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు- చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ లో చూసుకోవాలని సూచించారు.

పదిలంగా అల్లుకున్న పొదరిల్లు మాది

ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) : గూడంటే గూడూ కాదు. మేడంటే మేడా కాదు. పదిలంగా అల్లూకున్న పొదరిల్లు మాది. అని ఓ సినిమాల్లో ఉన్న పాట లాగే ఇక్కడ హిమాలయ పర్వత ప్రాంతాలలో ఉండే ఇండియన్ ప్యార డైస్ ఫ్లై క్యా చర్ అనే ఆడ పక్షి చెట్టు చిటారు కొమ్మన చిన్ని గూడును నిర్మించుకుని పదిలంగా అల్లుకున్న పొదరిల్లు మాది అని దానిపై కూర్చుండి కెమెరాకు దర్జాగా ఫోజిచ్చింది. ఈ చిత్రం ఆదివారం ఆదిలాబాద్ జిల్లా అడవుల్లో ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ తన కెమెరాలో బంధించాడు.

సొరంగం వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

- మృతదేహాలను గుర్తించే పనిలో కేరళ డాగ్స్

నాగర్‌కర్నూలు, మార్చి 17 (జనంసాక్షి) : ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోని డీ1, డీ2 ప్రదేశాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. టన్నెల్లో చిక్కుకున్న మిగిలిన ఏడుగురిని గుర్తించడానికి రెస్క్యూ ఆపరేషన్ 24వ రోజుకు చేరుకున్నది. డీ1 ప్రదేశంలో నీటి ఊట భారీగా రావడంతో రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బందిగా మారింది. ఏడుగురి మృతదేహాలను గుర్తించడానికి సోమవారం ఉదయం రెస్క్యూ బృందాలతో పాటు- కేరళకు చెందిన క్యాడర్ డాగ్స్ లోపలికి వెళ్లాయి. సోమవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ , సహాయక బృందాల ఉన్నతాధికారులతో సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు సహాయక బృందాలు నిర్విరామంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు- జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రమాదంలో చిక్కుకున్నవారు ఉన్న ప్రదేశంగా డీ1, డీ2 ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో సహాయక చర్యలను మరింత వేగవంతం చేశామన్నారు. సహాయక చర్యల్లో అడ్డంకి గా మారుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ భాగాలను తొలగించే పనులు కొనసాగిస్తూ, ఎస్కావేటర్, రెట్టింపు సహాయక బృందాలతో మట్టిని తొలగించే పనులు వేగవంతం చేసినట్లు- వివరించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలు, డీ 1, డీ2 ప్రదేశాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు- తెలియజేశారు . ప్రమాద ప్రదేశంలో నీటిని తొలగించేందుకు డి-వాటరింగ్ పక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీ-మ్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ర్యాట్ హోల్ మైనర్స్, క్యాడర్ డాగ్స్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే, జీఎస్ఐ, బృందాల అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370